ఉదాహరణ 4 : ΔABC లో $\angle A$ యొక్క కోణసమద్విఖండన రేఖ AD భుజం BC కి లంబంగా ఉంది (పటం 7.27 చూడండి). అయిన $AB = AC$ మరియు ΔABC సమద్విబాహు త్రిభుజమని చూపండి.

సాధన : ΔABD మరియు ΔACD లలో,

$\angle BAD = \angle CAD$ (దత్తాంశం)

$AD = AD$ (ఉమ్మడి భుజం)

$\angle ADB = \angle ADC = 90°$ (దత్తాంశం)

కావున, $\Delta ABD \cong \Delta ACD$ (కో.భు.కో. నియమం)

కావున, $AB = AC$ (సర్వసమాన త్రిభుజాల సదృశ భుజాలు సమానం)

లేదా, ΔABC సమద్విబాహు త్రిభుజం.



పటం. 7.27

Example 5 : E and F are respectively the mid-points of equal sides AB and AC of Δ ABC (see Fig. 7.28). Show that BF = CE.



Fig. 7.28

Solution : In Δ ABF and Δ ACE,

AB = AC (Given)

$\angle$ A = $\angle$ A (Common)

AF = AE (Halves of equal sides)

So, Δ ABF $\cong$ Δ ACE (SAS rule)

Therefore, BF = CE (CPCT)

Example 6 : In an isosceles triangle ABC with AB = AC, D and E are points on BC such that BE = CD (see Fig. 7.29). Show that AD = AE.



Fig. 7.29

Solution : In Δ ABD and Δ ACE,

AB = AC (Given) (1)

$\angle$ B = $\angle$ C

(Angles opposite to equal sides) (2)

Also, BE = CD

So, BE – DE = CD – DE

That is, BD = CE (3)

So, Δ ABD $\cong$ Δ ACE

(Using (1), (2), (3) and SAS rule).

This gives AD = AE (CPCT)

EXERCISE 7.2

1. In an isosceles triangle ABC, with AB = AC, the bisectors of $\angle$ B and $\angle$ C intersect each other at O. Join A to O. Show that :

   (i) OB = OC (ii) AO bisects $\angle$ A

2. In Δ ABC, AD is the perpendicular bisector of BC (see Fig. 7.30). Show that Δ ABC is an isosceles triangle in which AB = AC.



Fig. 7.30

ఉదాహరణ 5 : Δ ABC లో సమాన భుజాలు AB, AC ల మధ్య బిందువులు వరుసగా E మరియు F (పటం 7.28 చూడండి). అయితే BF = CE అని చూపండి.



పటం. 7.28

సాధన : Δ ABF మరియు Δ ACE లలో,

AB = AC (దత్తాంశం)

$\angle$A = $\angle$A (ఉమ్మడి కోణం)

AF = AE (సమాన భుజాలలో సగాలు)

కావున, $\Delta ABF \cong \Delta ACE$ (భు.కో.భు నియమం)

అదే విధంగా, BF = CE (సర్వసమాన త్రిభుజాలలోని సదృశ భుజాలు సమానం)

ఉదాహరణ 6 : ఒక సమద్విబాహు త్రిభుజం ABC లో AB = AC, D మరియు E లు BE = CD అయ్యేటట్లు BC పై బిందువులు (పటం 7.29 చూడండి) అయినచో AD = AE అని చూపండి.



పటం. 7.29

సాధన : Δ ABD మరియు Δ ACE లలో,

AB = AC (దత్తాంశం) (1)

$\angle$B = $\angle$C

(సమాన భుజాలకు ఎదురుగా ఉన్న కోణాలు) (2)

ఇంకా, BE = CD

కావున, BE – DE = CD – DE

అనగా, BD = CE (3)

కావున, $\Delta ABD \cong \Delta ACE$

((1), (2), (3) మరియు భు.కో.భు. నియమం).

దీని నుండి AD = AE (సర్వసమాన త్రిభుజాల సదృశ భుజాలు)

అభ్యాసం 7.2

1. సమద్విబాహు త్రిభుజం ABC లో AB = AC, $\angle$B మరియు $\angle$C ల కోణ సమద్విఖండన రేఖలు O బిందువు వద్ద ఖండించుకొంటున్నాయి. బిందువు A మరియు O లను కలపండి.

   (i) OB = OC (ii) $\angle$A కు కోణ సమద్విఖండనరేఖ AO అని చూపండి.

2. Δ ABC లో AD అనేది భుజం BC కి సమద్విఖండన రేఖ (పటం 7.30 చూడండి). AB = AC అయ్యేటట్లు Δ ABC సమద్విబాహు త్రిభుజమని చూపండి.



పటం. 7.30

3. ABC is an isosceles triangle in which altitudes BE and CF are drawn to equal sides AC and AB respectively (see Fig. 7.31). Show that these altitudes are equal.



Fig. 7.31

4. ABC is a triangle in which altitudes BE and CF to sides AC and AB are equal (see Fig. 7.32). Show that

(i) $\Delta ABE \cong \Delta ACF$

(ii) $AB = AC$, i.e., ABC is an isosceles triangle.



Fig. 7.32

5. ABC and DBC are two isosceles triangles on the same base BC (see Fig. 7.33). Show that $\angle ABD = \angle ACD$.



Fig. 7.33

6. ΔABC is an isosceles triangle in which $AB = AC$. Side BA is produced to D such that $AD = AB$ (see Fig. 7.34). Show that $\angle BCD$ is a right angle.

7. ABC is a right angled triangle in which $\angle A = 90°$ and $AB = AC$. Find $\angle B$ and $\angle C$.

8. Show that the angles of an equilateral triangle are 60° each.



Fig. 7.34

3. Δ ABC ఒక సమద్విబాహు త్రిభుజం AC, AB లకు గీసిన లంబాలు వరుసగా BE, CF (పటం 7.31 చూడండి). ఈ లంబాలు సమానమని చూపండి.



పటం. 7.31

4. Δ ABC లో AC, AB భుజాలకు గీసిన లంబాలు BE, CF లు సమానం (పటం 7.32 చూడండి).

(i) $\Delta ABE \cong \Delta ACF$

(ii) AB = AC, అంటే ABC సమద్విబాహు త్రిభుజం అని చూపండి.



పటం. 7.32

5. ABC, DBC లు ఒకే భుజం BC పై నున్న రెండు సమద్విబాహు త్రిభుజాలు (పటం7.33 చూడండి). $\angle ABD = \angle ACD$ అని చూపండి.



పటం. 7.33

6. ΔABC ఒక సమద్విబాహు త్రిభుజం. AB = AC అయిన AD = AB అయ్యేటట్లు BA ని D వరకు పొడిగించినచో (పటం 7.34 చూడండి) $\angle$ BCD ఒక లంబకోణం అని చూపండి.

7. ABC ఒక లంబకోణ త్రిభుజం $\angle A = 90°$ మరియు AB = AC అయిన $\angle B$, $\angle C$ లను కనుగొనండి.



పటం. 7.34

8. ఒక సమబాహు త్రిభుజం యొక్క ప్రతి కోణం 60° ఉంటుందని చూపండి.

7.5 Some More Criteria for Congruence of Triangles

You have seen earlier in this chapter that equality of three angles of one triangle to three angles of the other is not sufficient for the congruence of the two triangles. You may wonder whether equality of three sides of one triangle to three sides of another triangle is enough for congruence of the two triangles. You have already verified in earlier classes that this is indeed true.

To be sure, construct two triangles with sides 4 cm, 3.5 cm and 4.5 cm (see Fig. 7.35). Cut them out and place them on each other. What do you observe? They cover each other completely, if the equal sides are placed on each other. So, the triangles are congruent.



Fig. 7.35

Repeat this activity with some more triangles. We arrive at another rule for congruence.

Theorem 7.4 (SSS congruence rule) : *If three sides of one triangle are equal to the three sides of another triangle, then the two triangles are congruent.*

This theorem can be proved using a suitable construction.

You have already seen that in the SAS congruence rule, the pair of equal angles has to be the included angle between the pairs of corresponding pair of equal sides and if this is not so, the two triangles may not be congruent.

Perform this activity:

Construct two right angled triangles with hypotenuse equal to 5 cm and one side equal to 4 cm each (see Fig. 7.36).

7.5 త్రిభుజాల సర్వసమానత్వానికి మరికొన్ని నియమాలు

రెండు త్రిభుజాల సర్వసమానత్వానికి ఒక త్రిభుజం యొక్క మూడు కోణాలు మరొక త్రిభుజం యొక్క మూడు కోణాలు సమానమైతే సరిపోదనే విషయం ఈ అధ్యాయంలోని ముందు భాగాలలో మీరు తెలుసుకున్నారు. రెండు త్రిభుజాల సర్వసమానత్వానికి ఒక త్రిభుజంలోని మూడు భుజాలు, మరొక త్రిభుజం యొక్క మూడు భుజాలకు సమానం అయితే చాలు అనే విషయం మీకు ఆశ్చర్యం కలిగించి వుండవచ్చు. ఇది సత్యమని, ఇప్పటికే క్రింది తరగతులలో మీరు నిరూపించివున్నారు.

దీనిని నిరూపించడానికి, భుజాల కొలతలు 4 సెం.మీ, 3.5 సెం.మీ మరియు 4.5 సెం.మీ. (పటం 7.35 చూడండి) ఉండునట్లు రెండు త్రిభుజాలను గీయండి. వాటిని కత్తిరించి, సమాన భుజాలు ఒకదానిపై ఒకటి ఏకీభవించునట్లు అమర్చండి. ఆ త్రిభుజాలు సర్వసమానాలు.



పటం. 7.35

మరికొన్ని త్రిభుజాలు తీసుకొని ఈ కృత్యాన్ని మరల నిర్వహించండి. దీనితో త్రిభుజాల సర్వసమానత్వానికి మరొక నియమం లభిస్తుంది.

సిద్ధాంతం 7.4 (భు.భు.భు. సర్వసమానత్వ నియమం) : రెండు త్రిభుజాలలో మొదటి త్రిభుజంలోని మూడు భుజాలు వరుసగా రెండవ త్రిభుజంలోని సదృశ భుజాలకు సమానం అయితే ఆ రెండు త్రిభుజాలు సర్వసమానం.

సరైన నిర్మాణాన్ని ఉపయోగించి ఈ సిద్ధాంతాన్ని నిరూపించవచ్చు.

భు.కో.భు. సర్వసమానత్వ నియమంలో సమాన కోణాలు సదృశ సమాన భుజాల జతల మధ్య ఉంటే మాత్రమే ఆ త్రిభుజాలు సర్వసమానత్వం కలిగి వుంటాయి లేకపోతే ఉండవని మీరు ఇంతకు ముందే తెలుసుకున్నారు.

ఈ కృత్యాన్ని చేయండి:

కర్ణం 5 సెం.మీ, మిగిలిన రెండు భుజాలలో ఒక భుజం పొడవు 4 సెం.మీ. ఉండునట్లు రెండు లంబకోణ త్రిభుజాలను గీయండి (పటం 7.36 చూడండి).



Fig. 7.36

Cut them out and place one triangle over the other with equal side placed on each other. Turn the triangles, if necessary. What do you observe?

The two triangles cover each other completely and so they are congruent. Repeat this activity with other pairs of right triangles. What do you observe?

You will find that two right triangles are congruent if one pair of sides and the hypotenuse are equal. You have verified this in earlier classes.

Note that, the right angle is ***not*** the included angle in this case.

So, you arrive at the following congruence rule:

Theorem 7.5 **(RHS congruence rule) :** *If in two right triangles the hypotenuse and one side of one triangle are equal to the hypotenuse and one side of the other triangle, then the two triangles are congruent.*

Note that RHS stands for **Right angle - Hypotenuse - Side.**

Let us now take some examples.

Example 7 : AB is a line-segment. P and Q are points on opposite sides of AB such that each of them is equidistant from the points A and B (see Fig. 7.37). Show that the line PQ is the perpendicular bisector of AB.



Fig. 7.37

Solution : You are given that PA = PB and QA = QB and you are to show that PQ $\perp$ AB and PQ bisects AB. Let PQ intersect AB at C.

Can you think of two congruent triangles in this figure?

Let us take Δ PAQ and Δ PBQ.

In these triangles,



పటం. 7.36

త్రిభుజాలను కత్తిరించి సమాన భుజాలు ఏకీభవించునట్లు ఒకదానిపై మరొకటి ఉంచండి. అవసరమైతే త్రిభుజాలను తిప్పండి. మీరు ఏం గమనించారు?

రెండు త్రిభుజాలు పరస్పరం ఏకీభవిస్తాయి కనుక, ఆ త్రిభుజాలు సర్వసమానాలు. వేరొక జతల లంబకోణ త్రిభుజాలను తీసుకొని ఈ కృత్యాన్ని మరల నిర్వహించండి. మీరు ఏం గమనించారు?

రెండు లంబకోణ త్రిభుజాలు సర్వసమానం కావాలంటే ఒక జత భుజాలు మరియు కర్ణం సమానంగా ఉండాలని మీరు కనుక్కోగలరు. క్రింది తరగతులలో మీరు దీనిని పరీక్షించారు.

ఈ విషయంలో లంబకోణం సమాన భుజాల మధ్య కోణం ***కాదని*** గమనించండి.

అందువలన, ఈ క్రింది సర్వసమానత్వ నియమాన్ని చూడండి.

సిద్ధాంతం 7.5 లంబకోణము – కర్ణము – భుజం సర్వసమానత్వ నియమం (లం. క. భు.) : *రెండు లంబకోణ త్రిభుజాలలో ఒక త్రిభుజంలోని కర్ణం వరుసగా రెండవ త్రిభుజంలోని కర్ణం, సదృశ భుజానికి సమానం అయితే ఆ రెండు లంబకోణ త్రిభుజాలు సర్వసమానాలు.*

లం. క. భు. అనగా **లంబకోణం – కర్ణం – భుజం**

కొన్ని ఉదాహరణలు చూద్దాం.

ఉదాహరణ 7 : AB ఒక రేఖాఖండం. P, Q అనే బిందువులు AB కి రెండు వైపుల A, B బిందువులకు సమాన దూరంలో ఉన్నాయి (పటం 7.37 చూడండి). PQ రేఖ AB కి లంబసమద్విఖండన రేఖ అని చూపండి.



పటం. 7.37

సాధన : $PA = PB$ మరియు $QA = QB$ అని ఇవ్వబడింది. PQ, AB కి లంబమని $PQ \perp AB$ మరియు దానిని సమద్విఖండన చేస్తుందని చూపాలి. PQ, AB ని C వద్ద ఖండిస్తుందని అనుకోండి.

ఈ పటంలోని రెండు సర్వసమాన త్రిభుజాల గురించి ఆలోచించగలరా?

Δ PAQ మరియు Δ PBQ లను తీసుకోండి.

ఈ త్రిభుజాలలో,

$$AP = BP \quad \text{(Given)}$$
$$AQ = BQ \quad \text{(Given)}$$
$$PQ = PQ \quad \text{(Common)}$$
So, $\Delta PAQ \cong \Delta PBQ$ (SSS rule)

Therefore, $\angle APQ = \angle BPQ$ (CPCT).

Now let us consider ΔPAC and ΔPBC.

You have : $AP = BP$ (Given)

$\angle APC = \angle BPC$ ($\angle APQ = \angle BPQ$ proved above)

$PC = PC$ (Common)

So, $\Delta PAC \cong \Delta PBC$ (SAS rule)

Therefore, $AC = BC$ (CPCT) (1)

and $\angle ACP = \angle BCP$ (CPCT)

Also, $\angle ACP + \angle BCP = 180°$ (Linear pair)

So, $2\angle ACP = 180°$

or, $\angle ACP = 90°$ (2)

From (1) and (2), you can easily conclude that PQ is the perpendicular bisector of AB.

[Note that, without showing the congruence of ΔPAQ and ΔPBQ, you cannot show that $\Delta PAC \cong \Delta PBC$ even though $AP = BP$ (Given)

$PC = PC$ (Common)

and $\angle PAC = \angle PBC$ (Angles opposite to equal sides in ΔAPB)

It is because these results give us SSA rule which is not always valid or true for congruence of triangles. Also the angle is not included between the equal pairs of sides.]

Let us take some more examples.

Example 8 : P is a point equidistant from two lines l and m intersecting at point A (see Fig. 7.38). Show that the line AP bisects the angle between them.

Solution : You are given that lines l and m intersect each other at A. Let $PB \perp l$, $PC \perp m$. It is given that $PB = PC$.

You are to show that $\angle PAB = \angle PAC$.

$AP = BP$ (దత్తాంశం)

$AQ = BQ$ (దత్తాంశం)

$PQ = PQ$ (ఉమ్మడి భుజం)

కావున, $\Delta PAQ \cong \Delta PBQ$ (భు. భు. భు. సర్వసమానత్వ నియమం)

అదేవిధంగా, $\angle APQ = \angle BPQ$ (సర్వసమాన త్రిభుజాల సదృశ కోణాలు సమానం)

ఇప్పుడు Δ PAC మరియు Δ PBC లను తీసుకోండి.

$AP = BP$ (దత్తాంశం)

$\angle APC = \angle BPC$ ($\angle APQ = \angle BPQ$ పైన నిరూపించబడింది)

$PC = PC$ (ఉమ్మడి భుజం)

కావున, $\Delta PAC \cong \Delta PBC$ (భు.భు.భు. సర్వసమానత్వ నియమం)

అదేవిధంగా, $AC = BC$ (సర్వసమాన త్రిభుజాల సదృశ కోణాలు సమానం) (1)

మరియు $\angle ACP = \angle BCP$ (సర్వసమాన త్రిభుజాల సదృశ కోణాలు సమానం)

ఇంకా, $\angle ACP + \angle BCP = 180°$ (సరళయుగ్మాలు)

కావున, $2\angle ACP = 180°$

లేదా, $\angle ACP = 90°$ (2)

(1) మరియు (2) ల నుండి PQ, AB కి లంబ సమద్విఖండన రేఖ అని చెప్పవచ్చు.

[గమనించాల్సిన విషయం ఏమిటంటే Δ PAQ, Δ PBQ ల సర్వసమానత్వం ఋజువు చేయకుండా $\Delta PAC \cong \Delta PBC$ అని నిరూపించలేం

$AP = BP$ (దత్తాంశం)

$PC = PC$ (ఉమన్మడి భుజం)

మరియు $\angle PAC = \angle PBC$ (ΔAPB లో సమాన భుజాలకు ఎదురుగా ఉన్న సమాన కోణాలు)

ఈ ఫలితం మనకు భు.భు.కో. నియమాన్ని ఇచ్చినప్పటికీ, త్రిభుజాల సర్వసమానత్వానికి ఇది ఎల్లప్పుడూ నిజం కాదు. ఇంకా కోణం, సమాన భుజాల జతల మధ్య కోణం కాదు.

మరికొన్ని ఉదాహరణలు చూద్దాం.

ఉదాహరణ 8 : l, m అనే రెండు రేఖలు A బిందువు వద్ద ఖండించుకొంటున్నాయి. ఈ రేఖలకు సమాన దూరంలో P బిందువు ఉంది (పటం 7.38 చూడండి). AP రేఖ l, m రేఖల మధ్య ఏర్పడిన కోణాన్ని సమద్విఖండన చేస్తుందని చూపండి.

సాధన : l, m అనే రెండు రేఖలు A బిందువు వద్ద ఖండించుకొంటున్నాయి. $PB \perp l$, $PC \perp m$ అనుకోండి. $PB = PC$ అని ఇవ్వబడింది.

$\angle PAB = \angle PAC$ అని చూపాలి.

Let us consider Δ PAB and Δ PAC. In these two triangles,

	PB = PC	(Given)
	$\angle$ PBA = $\angle$ PCA = 90°	(Given)
	PA = PA	(Common)
So,	Δ PAB $\cong$ Δ PAC	(RHS rule)
So,	$\angle$ PAB = $\angle$ PAC	(CPCT)



Fig. 7.38

Note that this result is the converse of the result proved in Q.5 of Exercise 7.1.

EXERCISE 7.3

1. Δ ABC and Δ DBC are two isosceles triangles on the same base BC and vertices A and D are on the same side of BC (see Fig. 7.39). If AD is extended to intersect BC at P, show that

(i) Δ ABD $\cong$ Δ ACD

(ii) Δ ABP $\cong$ Δ ACP

(iii) AP bisects $\angle$ A as well as $\angle$ D.

(iv) AP is the perpendicular bisector of BC.



Fig. 7.39

2. AD is an altitude of an isosceles triangle ABC in which AB = AC. Show that

(i) AD bisects BC (ii) AD bisects $\angle$ A.

3. Two sides AB and BC and median AM of one triangle ABC are respectively equal to sides PQ and QR and median PN of Δ PQR (see Fig. 7.40). Show that:

(i) Δ ABM $\cong$ Δ PQN

(ii) Δ ABC $\cong$ Δ PQR



Fig. 7.40

4. BE and CF are two equal altitudes of a triangle ABC. Using RHS congruence rule, prove that the triangle ABC is isosceles.

5. ABC is an isosceles triangle with AB = AC. Draw AP $\perp$ BC to show that $\angle$ B = $\angle$ C.

Δ PAB, Δ PAC లను తీసుకోండి. ఈ రెండు త్రిభుజాలలో,

PB = PC (దత్తాంశం)

$\angle$ PBA = $\angle$ PCA = 90° (దత్తాంశం)

PA = PA (ఉమ్మడి భుజం)

So, Δ PAB $\cong$ Δ PAC (లం.క.భు. నియమం)

So, $\angle$ PAB = $\angle$ PAC (సర్వసమాన త్రిభుజాల సదృశ కోణాలు సమానం)



పటం. 7.38

ఈ ఫలితం అభ్యాసం 7.1లోని 5వ ప్రశ్న యొక్క ఫలితానికి విపర్యయమని గమనించండి.

అభ్యాసం 7.3

1. ఒకే భుజం BC పై Δ ABC, Δ DBC లు రెండు సమద్విబాహు త్రిభుజాలు. A, D శీర్షాలు BC కి ఒకేవైపున ఉన్నాయి (పటం 7.39 చూడండి). AD ని పొడిగించినచో, BC ని P వద్ద ఖండిస్తుంటే,

(i) Δ ABD $\cong$ Δ ACD

(ii) Δ ABP $\cong$ Δ ACP

(iii) $\angle$ A మరియు $\angle$ D ని AP సమద్విఖండన చేస్తుంది.

(iv) BC కి లంబసమద్విఖండన రేఖ AP అని చూపండి.



పటం. 7.39

2. AB = AC అగునట్లు, ఒక సమదద్విబాహు త్రిభుజం ABC లో AD లంబం అయిన

(i) BC భుజాన్ని AD సమద్విఖండన చేయునని (ii) $\angle$ A ని AD కోణ సమద్విఖండన చేయునని చూపండి.

3. Δ ABC లో రెండు భుజాలు AB, BC మరియు మధ్యగతం AM వరుసగా, Δ PQR లో రెండు భుజాలు PQ, QR మరియు PN మధ్యగతంకు సమానం (పటం 7.40 చూడండి). అయిన

(i) Δ ABM $\cong$ Δ PQN

(ii) Δ ABC $\cong$ Δ PQR అని చూపండి.



పటం. 7.40

4. Δ ABC లో BE, CF లు రెండు సమాన లంబాలు. లం.క.భు. సర్వసమానత్వ నియమాన్ని ఉపయోగించి Δ ABC ఒక సమద్విబాహు త్రిభుజమని చూపండి.

5. ఒక సమద్విబాహు త్రిభుజం ABC లో AB = AC, $\angle$ B = $\angle$ C అని చూపటానికి AP $\perp$ BC గీయండి.

7.6 Summary

In this chapter, you have studied the following points :

1. Two figures are congruent, if they are of the same shape and of the same size.
2. Two circles of the same radii are congruent.
3. Two squares of the same sides are congruent.
4. If two triangles ABC and PQR are congruent under the correspondence $A \leftrightarrow P$, $B \leftrightarrow Q$ and $C \leftrightarrow R$, then symbolically, it is expressed as $\Delta ABC \cong \Delta PQR$.
5. If two sides and the included angle of one triangle are equal to two sides and the included angle of the other triangle, then the two triangles are congruent (SAS Congruence Rule).
6. If two angles and the included side of one triangle are equal to two angles and the included side of the other triangle, then the two triangles are congruent (ASA Congruence Rule).
7. If two angles and one side of one triangle are equal to two angles and the corresponding side of the other triangle, then the two triangles are congruent (AAS Congruence Rule).
8. Angles opposite to equal sides of a triangle are equal.
9. Sides opposite to equal angles of a triangle are equal.
10. Each angle of an equilateral triangle is of $60°$.
11. If three sides of one triangle are equal to three sides of the other triangle, then the two triangles are congruent (SSS Congruence Rule).
12. If in two right triangles, hypotenuse and one side of a triangle are equal to the hypotenuse and one side of other triangle, then the two triangles are congruent (RHS Congruence Rule).

7.6 సారాంశం

ఈ అధ్యాయంలో, ఈ కింది అంశాలు నేర్చుకున్నారు:

1. ఒకే ఆకారం, ఒకే పరిమాణం గల రెండు పటాలు సర్వసమానాలు.

2. ఒకే వ్యాసార్థం కలిగిన రెండు వృత్తాలు సర్వసమానం.

3. ఒకే భుజం కొలత ఉన్న రెండు చతురస్రాలు సర్వసమానాలు.

4. $A \leftrightarrow P, B \leftrightarrow Q, C \leftrightarrow R$ అయితే ABC మరియు PQR త్రిభుజాలు సర్వసమానాలు. చిహ్నాల రూపంలో $\Delta ABC \cong \Delta PQR$.

5. రెండు త్రిభుజాలలో, ఒక త్రిభుజం యొక్క రెండు భుజాలు మరియు వాటి మధ్య ఏర్పడిన కోణం, వరుసగా రెండో త్రిభుజంలోని సదృశ భుజాలు మరియు వాటి మధ్య కోణానికి సమానం అయితే, ఆ రెండు త్రిభుజాలు సర్వసమానాలు (భు.కో.భు. సర్వసమానత్వ నియమం).

6. రెండు త్రిభుజాలలో, ఒక త్రిభుజం యొక్క రెండు కోణాలు, వాటి ఉమ్మడి భుజం వరుసగా రెండవ త్రిభుజంలోని సదృశ కోణాలు మరియు సదృశ భుజానికి సమానం అయితే ఆ రెండు త్రిభుజాలు సర్వసమానాలు (కో. భు.కో. సర్వసమానత్వ నియమం).

7. రెండు త్రిభుజాలలో, ఒక త్రిభుజం యొక్క ఒక భుజం, రెండు కోణాలు వేరొక త్రిభుజంలోని సదృశ భుజానికి రెండు కోణాలకు సమానం అయితే ఆ రెండు త్రిభుజాలు సర్వసమానాలు (కో.కో.కో. సర్వసమానత్వ నియమం).

8. ఒక త్రిభుజంలో సమాన భుజాలకు ఎదురుగా ఉన్న కోణాలు సమానం.

9. ఒక త్రిభుజంలో సమాన కోణాలకు ఎదురుగా ఉన్న భుజాలు సమానం.

10. సమబాహు త్రిభుజంలోని ప్రతి కోణం $60°$.

11. రెండు త్రిభుజాలలో ఒక త్రిభుజంలోని మూడు భుజాలు వరుసగా వేరొక త్రిభుజంలోని సదృశ భుజాలకు సమానం అయితే ఆ రెండు త్రిభుజాలు సర్వసమానాలు (భు.భు.భు సర్వసమానత్వ నియమం).

12. రెండు లంబకోణ త్రిభుజాలలో ఒక త్రిభుజంలోని కర్ణం, భుజం వరుసగా వేరొక త్రిభుజంలోని కర్ణం, సదృశ భుజానికి సమానం అయితే, ఆ రెండు లంబకోణ త్రిభుజాలు సర్వసమానాలు (లం.క.భు. సర్వసమానత్వ నియమం).

0962CH08

CHAPTER 8

QUADRILATERALS

8.1 Properties of a Parallelogram

You have already studied quadrilaterals and their types in Class VIII. A quadrilateral has four sides, four angles and four vertices. A parallelogram is a quadrilateral in which both pairs of opposite sides are parallel.

Let us perform an activity.

Cut out a parallelogram from a sheet of paper and cut it along a diagonal (see Fig. 8.1). You obtain two triangles. What can you say about these triangles?

Place one triangle over the other. Turn one around, if necessary. What do you observe?



Fig. 8.1

Observe that the two triangles are congruent to each other.

Repeat this activity with some more parallelograms. Each time you will observe that each diagonal divides the parallelogram into two congruent triangles.

Let us now prove this result.

Theorem 8.1 : *A diagonal of a parallelogram divides it into two congruent triangles.*

Proof : Let ABCD be a parallelogram and AC be a diagonal (see Fig. 8.2). Observe that the diagonal AC divides parallelogram ABCD into two triangles, namely, Δ ABC and Δ CDA. We need to prove that these triangles are congruent.

B2T5V3

అధ్యాయం 8

చతుర్భుజాలు

8.1 సమాంతర చతుర్భుజ ధర్మాలు

చతుర్భుజాలు, వాటి రకాల గురించి మీరు 8వ తరగతిలో ఇదివరకే చదువుకొన్నారు. ఒక చతుర్భుజంలో, నాలుగు భుజాలు, నాలుగు కోణాలు మరియు నాలుగు శీర్షాలు ఉంటాయి. రెండు జతల ఎదుటి భుజాలు సమాంతరాలైన చతుర్భుజమే ఒక సమాంతర చతుర్భుజం.

ఇప్పుడు మనం ఒక కృత్యాన్ని చేద్దాం.

ఒక కాగితం నుండి ఒక సమాంతర చతుర్భుజ ఆకారాన్ని కత్తిరించండి మరియు దాని కర్ణం వెంబడి మరలా కత్తిరించండి. (పటం. 8.1 పరిశీలించండి). మనకు రెండు త్రిభుజాలు ఏర్పడతాయి. ఈ త్రిభుజాల గురించి మీరు ఏమి చెబుతారు?

ఒక త్రిభుజంపై మరొక త్రిభుజాన్ని ఉంచండి. అవసరమైతే భుజాల వెంబడి కదిపి చూడండి. మీరు ఏమి గమనించారు?



పటం. 8.1

ఈ రెండు త్రిభుజాలు ఒకదానికొకటి సర్వసమానమని గమనించండి.

ఈ కృత్యాన్ని మరికొన్ని సమాంతర చతుర్భుజాలను తీసుకొని పునరావృతం చేయండి. ప్రతిసారి ఈ ఫలితాన్ని పరిశీలించండి. ప్రతిసారి మనం, సమాంతర చతుర్భుజంలోని ప్రతి కర్ణం ఆ సమాంతర చతుర్భుజాన్ని రెండు సర్వసమాన త్రిభుజాలుగా విభజిస్తుంది అని గమనిస్తాం.

ఇప్పుడు ఈ ఫలితాన్ని నిరూపిద్దాం.

సిద్ధాంతం 8.1 : *సమాంతర చతుర్భుజంలో కర్ణం ఆ రెండు సమాంతర చతుర్భుజాలను రెండు సర్వసమాన త్రిభుజాలుగా విభజిస్తుంది.*

నిరూపణ : ABCD సమాంతర చతుర్భుజంను తీసుకోండి. ఇచ్చట AC ఒక కర్ణం (పటం. 8.2 ని గమనించండి). AC కర్ణం సమాంతర చతుర్భుజం ABCD ని రెండు త్రిభుజాలుగా విభజిస్తుంది. అవి Δ ABC మరియు Δ CDA. ఈ రెండు త్రిభుజాలు సర్వసమానమని చూపాలి.

In Δ ABC and Δ CDA, note that BC || AD and AC is a transversal.



Fig. 8.2

So, $\angle$ BCA = $\angle$ DAC (Pair of alternate angles)

Also, AB || DC and AC is a transversal.

So, $\angle$ BAC = $\angle$ DCA (Pair of alternate angles)

and AC = CA (Common)

So, Δ ABC $\cong$ Δ CDA (ASA rule)

or, diagonal AC divides parallelogram ABCD into two congruent triangles ABC and CDA.

Now, measure the opposite sides of parallelogram ABCD. What do you observe?

You will find that AB = DC and AD = BC.

This is another property of a parallelogram stated below:

Theorem 8.2 : *In a parallelogram, opposite sides are equal.*

You have already proved that a diagonal divides the parallelogram into two congruent triangles; so what can you say about the corresponding parts say, the corresponding sides? They are equal.

So, AB = DC and AD = BC

Now what is the converse of this result? You already know that whatever is given in a theorem, the same is to be proved in the converse and whatever is proved in the theorem it is given in the converse. Thus, Theorem 8.2 can be stated as given below :

If a quadrilateral is a parallelogram, then each pair of its opposite sides is equal. So its converse is :

Theorem 8.3 : *If each pair of opposite sides of a quadrilateral is equal, then it is a parallelogram.*

Can you reason out why?



Fig. 8.3

Let sides AB and CD of the quadrilateral ABCD be equal and also AD = BC (see Fig. 8.3). Draw diagonal AC.

Clearly, Δ ABC $\cong$ Δ CDA (Why?)

So, $\angle$ BAC = $\angle$ DCA

and $\angle$ BCA = $\angle$ DAC (Why?)

Can you now say that ABCD is a parallelogram? Why?

Δ ABC, Δ CDA లలో BC || AD మరియు AC తిర్యగ్రేఖ.



పటం. 8.2

కాబట్టి, $\angle BCA = \angle DAC$ (ఏకాంతర కోణాల జతలు సమానం)

అదేవిధంగా, AB || DC మరియు AC ఒక తిర్యగ్రేఖ.

కావున, $\angle BAC = \angle DCA$ (ఏకాంతర కోణాలు)

మరియు AC = CA (ఉమ్మడి భుజం)

కావున, $\Delta ABC \cong \Delta CDA$ (కో.భు.కో.నియమం)

లేదా, ABCD సమాంతర చతుర్భుజంను కర్ణం AC ΔABC మరియు ΔCDA అనే రెండు సర్వసమాన త్రిభుజాలుగా విభజిస్తుంది.

ఇప్పుడు ABCD సమాంతర చతుర్భుజంలోని ఎదుటి భుజాలను కొలవండి. మీరు ఏమి గమనించారు?

AB = DC మరియు AD = BC అని గమనించారు.

కింద తెలిపిన విధంగా, ఇది సమాంతర చతుర్భుజం యొక్క మరొక ధర్మం.

సిద్ధాంతం 8.2 : *సమాంతర చతుర్భుజంలో ఎదురెదురు భుజాలు సమానం.*

ఉపపత్తి : సమాంతర చతుర్భుజంలో కర్ణము ఆ సమాంతర చతుర్భుజంను రెండు సర్వసమాన త్రిభుజాలుగా విభజిస్తుందని నిరూపించాం. ఇప్పుడు సదృశ భాగాలను గురించి ఏమిచెబుతారు? అనగా సదృశ భుజాల గురించి ఏమి చెబుతారు? ఇవి సమానాలు.

కావున, AB = DC మరియు AD = BC

ఇప్పుడు ఈ ఫలితం యొక్క విపర్యయం ఏమిటి? సిద్ధాంతంలో ఏది ఇవ్వబడినదో అదే విపర్యయంగా నిరూపించబడుతుందని మరియు సిద్ధాంతంలో ఏది నిరూపించబడినదో అది విపర్యయంలో ఇవ్వబడినదని మనకు తెలుసు. సిద్ధాంతం 8.2 కింది విధముగా నిర్వచింపబడినది:

ఒక చతుర్భుజం సమాంతర చతుర్భుజం, అయిన దాని ఎదుటి భుజాలు సమానం దీనికి విపర్యయం:

సిద్ధాంతం 8.3 : *ఒక చతుర్భుజంలో ప్రతి జత ఎదుటి భుజాలు సమానం అయితే, అది సమాంతర చతుర్భుజం.*

కారణం ఎందుకో మీరు చెప్పగలరా?

ABCD చతుర్భుజంలో భుజాలు AB, CD లు సమానం మరియు AD = BC (పటం. 8.3ను చూడండి). కర్ణం AC ని గీయండి.



పటం. 8.3

స్పష్టంగా, $\Delta ABC \cong \Delta CDA$ (ఎందుకు?)

కావున, $\angle BAC = \angle DCA$

మరియు $\angle BCA = \angle DAC$ (ఎందుకు?)

మీరు ఇప్పుడు ABCD సమాంతర చతుర్భుజమని చెప్పగలరా? ఎందుకు?

You have just seen that in a parallelogram each pair of opposite sides is equal and conversely if each pair of opposite sides of a quadrilateral is equal, then it is a parallelogram. Can we conclude the same result for the pairs of opposite angles?

Draw a parallelogram and measure its angles. What do you observe?

Each pair of opposite angles is equal.

Repeat this with some more parallelograms. We arrive at yet another result as given below.

Theorem 8.4 : *In a parallelogram, opposite angles are equal.*

Now, is the converse of this result also true? Yes. Using the angle sum property of a quadrilateral and the results of parallel lines intersected by a transversal, we can see that the converse is also true. So, we have the following theorem :

Theorem 8.5 : *If in a quadrilateral, each pair of opposite angles is equal, then it is a parallelogram.*

There is yet another property of a parallelogram. Let us study the same. Draw a parallelogram ABCD and draw both its diagonals intersecting at the point O (see Fig. 8.4).

Measure the lengths of OA, OB, OC and OD.

What do you observe? You will observe that

$$OA = OC \quad \text{and} \quad OB = OD.$$

or, O is the mid-point of both the diagonals.



Fig. 8.4

Repeat this activity with some more parallelograms.

Each time you will find that O is the mid-point of both the diagonals.

So, we have the following theorem :

Theorem 8.6 : *The diagonals of a parallelogram bisect each other.*

Now, what would happen, if in a quadrilateral the diagonals bisect each other? Will it be aparallelogram? Indeed this is true.

This result is the converse of the result of Theorem 8.6. It is given below:

Theorem 8.7 : *If the diagonals of a quadrilateral bisect each other, then it is a parallelogram.*

You can reason out this result as follows:

సమాంతర చతుర్భుజంలో రెండు జతల ఎదుటి భుజాలు సమానమని, విపర్యంగా చతుర్భుజంలో రెండు జతల ఎదుటి భుజాలు సమానం అయితే అది సమాంతర చతుర్భుజం అవుతుందని మనం తెలుసుకొన్నాం. ఇదే విధంగా ఒక చతుర్భుజంలోని ఎదుటి కోణాలు సమానమైతే అది సమాంతర చతుర్భుజమని నిరూపించగలరా?

ఒక సమాంతర చతుర్భుజాన్ని గీసి, అందులోని కోణాలను కొలవండి. మీరు ఏమి గమనించారు?

ఎదుటి కోణాల జతలు సమానం.

ఇదే విధంగా మరికొన్ని సమాంతర చతుర్భుజాలను కొలవండి. కింద ఇవ్వబడిన విధంగా మీరే ఫలితాన్ని తెలుసుకొంటారు.

సిద్ధాంతం 8.4 : *సమాంతర చతుర్భుజంలో ఎదుటి కోణాలు సమానం.*

ఇప్పుడు, ఈ సిద్ధాంతానికి విపర్యయం కూడా సత్యం అవుతుందా? అవును. చతుర్భుజాలలో కోణాల మొత్తం ధర్మాన్ని సమాంతర రేఖలను తిర్యగ్రేఖ ఖండించగా ఏర్పడు ఫలితాలను ఉపయోగించి విపర్యయం కూడా సత్యమని నిరూపించవచ్చు. కావున కింది సిద్ధాంతాన్ని తెలుసుకొందాం :

సిద్ధాంతం 8.5 : *ఒక చతుర్భుజంలో ప్రతి జత ఎదుటి కోణాలు సమానం అయితే అది సమాంతర చతుర్భుజం.*

సమాంతర చతుర్భుజం యొక్క మరొక ధర్మం ఉంది. దాని గురించి తెలుసుకొందాం. ABCD సమాంతర చతుర్భుజాన్ని గీయండి. దానిలోని రెండు కర్ణాలు O వద్ద ఖండిచుకునేట్లు గీయండి. (పటం. 8.4ను చూడండి).

OA, OB, OC మరియు OD ల పొడవులను కొలవండి.

మీరు ఏమి గమనించారు?

$OA = OC$ మరియు $OB = OD$ అని గమనిస్తారు.

లేక, O అనునది రెండు కర్ణాల మధ్య బిందువు అవుతుంది.

మరికొన్ని సమాంతర చతుర్భుజాలకు ఈ కృత్యాన్ని పునరావృతం చేయండి.

ప్రతిసారి కర్ణాల మధ్య బిందువు 'O' అని గమనిస్తారు.



పటం. 8.4

కాబట్టి మనం ఈ క్రింది సిద్ధాంతాన్ని తెలుసుకొందాం:

సిద్ధాంతం 8.6 : *సమాంతర చతుర్భుజంలో కర్ణాలు పరస్పరం సమద్విఖండన చేసుకుంటాయి.*

ఒక చతుర్భుజంలో కర్ణాలు సమద్విఖండన చేసుకొంటే ఏమి జరుగుతుంది. అది సమాంతర చతుర్భుజమా? అవును. ఇది సత్యమే!

8.6 సిద్ధాంతానికి విపర్యయం క్రింద ఇవ్వబడింది:

సిద్ధాంతం 8.7 : *ఒక చతుర్భుజంలో కర్ణములు పరస్పరం సమద్విఖండన చేసుకొంటే, అది సమాంతర చతుర్భుజం అగును.*

ఈ ఫలితాలకు కారణాలను కింది విధంగా తెలుసుకొనవచ్చును:



Fig. 8.5

Note that in Fig. 8.5, it is given that OA = OC and OB = OD.

So, Δ AOB $\cong$ Δ COD (Why?)

Therefore, $\angle$ ABO = $\angle$ CDO (Why?)

From this, we get AB || CD

Similarly, BC || AD

Therefore ABCD is a parallelogram.

Let us now take some examples.

Example 1 : Show that each angle of a rectangle is a right angle.

Solution : Let us recall what a rectangle is.

A rectangle is a parallelogram in which one angle is a right angle.



Fig. 8.6

Let ABCD be a rectangle in which $\angle$ A = 90°.

We have to show that $\angle$ B = $\angle$ C = $\angle$ D = 90°

We have, AD || BC and AB is a transversal (see Fig. 8.6).

So, $\angle$ A + $\angle$ B = 180° (Interior angles on the same side of the transversal)

But, $\angle$ A = 90°

So, $\angle$ B = 180° – $\angle$ A = 180° – 90° = 90°

Now, $\angle$ C = $\angle$ A and $\angle$ D = $\angle$ B

(Opposite angles of the parallellogram)

So, $\angle$ C = 90° and $\angle$ D = 90°.

Therefore, each of the angles of a rectangle is a right angle.

Example 2 : Show that the diagonals of a rhombus are perpendicular to each other.

Solution : Consider the rhombus ABCD (see Fig. 8.7).

You know that AB = BC = CD = DA (Why?)

Now, in Δ AOD and Δ COD,

OA = OC (Diagonals of a parallelogram bisect each other)

OD = OD (Common)

AD = CD



Fig. 8.7



పటం. 8.5

పటం 8.5 నందు OA = OC మరియు OB = OD అని ఇవ్వబడింది.

కావున, $\Delta AOB \cong \Delta COD$ (ఎందుకు?)

కాబట్టి, $\angle ABO = \angle CDO$ (ఎందుకు?)

దీని నుండి $AB \parallel CD$ అని తెలుపుతుంది.

అదే విధంగా, $BC \parallel AD$

కావున ABCD ఒక సమాంతర చతుర్భుజం.

ఇప్పుడు కొన్ని ఉదాహరణలను తీసుకుందాం.

ఉదాహరణ 1 : దీర్ఘ చతురస్రంలో ప్రతి కోణం లంబకోణం అని చూపండి.

సాధన : దీర్ఘచతురస్రం అంటే ఏమిటో గుర్తుకు తెచ్చుకుందాం.

సమాంతర చతుర్భుజంలో ఒక్క కోణం లంబకోణం అయితే అది దీర్ఘ చతురస్రం.



పటం. 8.6

ABCD దీర్ఘచతురస్రాన్ని తీసుకోండి. అందులో $\angle A = 90°$ అగునట్లు తీసుకోండి.

మనం $\angle B = \angle C = \angle D = 90°$ అని చూపాలి.

దీర్ఘచతురస్రంలో ఎదుటి భుజాలు $AD \parallel BC$ మరియు AB ఒక తిర్యగ్రేఖ (పటం. 8.6 చూడండి).

కావున, $\angle A + \angle B = 180°$ (తిర్యగ్రేఖ ఒకేవైపున ఉన్న అంతర కోణాలు)

కాని, $\angle A = 90°$

కావున, $\angle B = 180° - \angle A = 180° - 90° = 90°$

ఇప్పుడు, $\angle C = \angle A$ మరియు $\angle D = \angle B$ (సమాంతర చతుర్భుజంలోని ఎదుటి కోణాలు)

కాబట్టి, $\angle C = 90°$ మరియు $\angle D = 90°$.

కావున దీర్ఘచతురస్రంలోని ప్రతికోణం లంబకోణం.

ఉదాహరణ 2 : రాంబస్ నందు కర్ణాలు ఒక దానికొకటి లంబసమద్విఖండన చేసుకుంటాయని చూపండి.

సాధన : ABCD రాంబస్‌ను గీయండి (పటం. 8.7 చూడండి).



పటం. 8.7

AB = BC = CD = DA అవుతుంది (ఎందువలన?)

ఇప్పుడు, ΔAOD మరియు ΔCOD లలో,

OA = OC (సమాంతర చతుర్భుజంలో కర్ణాలు సమద్విఖండన చేసుకొంటాయి)

OD = OD (ఉమ్మడి భుజం)

AD = CD

Therefore, Δ AOD $\cong$ Δ COD

(SSS congruence rule)

This gives, $\angle$ AOD = $\angle$ COD (CPCT)

But, $\angle$ AOD + $\angle$ COD = 180° (Linear pair)

So, $2\angle$ AOD = 180°

or, $\angle$ AOD = 90°

So, the diagonals of a rhombus are perpendicular to each other.

Example 3 : ABC is an isosceles triangle in which AB = AC. AD bisects exterior angle PAC and CD || AB (see Fig. 8.8). Show that

(i) $\angle$ DAC = $\angle$ BCA and (ii) ABCD is a parallelogram.

Solution : (i) Δ ABC is isosceles in which AB = AC (Given)

So, $\angle$ ABC = $\angle$ ACB (Angles opposite to equal sides)

Also, $\angle$ PAC = $\angle$ ABC + $\angle$ ACB

(Exterior angle of a triangle)

or, $\angle$ PAC = $2\angle$ ACB (1)

Now, AD bisects $\angle$ PAC.

So, $\angle$ PAC = $2\angle$ DAC (2)

Therefore,

$2\angle$ DAC = $2\angle$ ACB [From (1) and (2)]

or, $\angle$ DAC = $\angle$ ACB



Fig. 8.8

(ii) Now, these equal angles form a pair of alternate angles when line segments BC and AD are intersected by a transversal AC.

So, BC || AD

Also, BA || CD (Given)

Now, both pairs of opposite sides of quadrilateral ABCD are parallel.

So, ABCD is a parallelogram.

Example 4 : Two parallel lines l and m are intersected by a transversal p (see Fig. 8.9). Show that the quadrilateral formed by the bisectors of interior angles is a rectangle.

కావున, $\Delta\, AOD \cong \Delta\, COD$ (భు. భు. భు. నియమం)

దీని నుండి, $\angle AOD = \angle COD$ (సర్వసమాన త్రిభుజాలలో సరూప భాగాలు)

కాని, $\angle AOD + \angle COD = 180°$ (రేఖీయ ద్వయం)

కావున, $2\angle AOD = 180°$

లేక, $\angle AOD = 90°$

కావున రాంబస్ నందు కర్ణాలు పరస్పరం లంబసమద్విఖండన చేసుకొంటాయి.

ఉదాహరణ 3 : ABC ఒక సమద్విబాహు త్రిభుజంలో $AB = AC$. AD బాహ్యకోణం PAC ని సమద్విఖండన చేయును మరియు $CD \parallel AB$ (పటం. 8.8 చూడండి) అయితే

(i) $\angle DAC = \angle BCA$ మరియు (ii) ABCD ఒక సమాంతర చతుర్భుజమని చూపండి.

సాధన : (i) $\Delta\, ABC$ సమద్విబాహు త్రిభుజంనందు $AB = AC$ (దత్తాంశం)

కావున, $\angle ABC = \angle ACB$ (సమాన భుజాలకు ఎదురుగా ఉన్న కోణాలు)

ఇంకా, $\angle PAC = \angle ABC + \angle ACB$ (త్రిభుజానికి బాహ్య కోణం)

లేక, $\angle PAC = 2\angle ACB$ (1)

ఇప్పుడు $\angle PAC$ నకు AD సమద్విఖండన రేఖ.

కావున, $\angle PAC = 2\angle DAC$ (2)

అదేవిధంగా,

$2\angle DAC = 2\angle ACB$ [(1) మరియు (2) ల నుండి]

లేక, $\angle DAC = \angle ACB$



పటం. 8.8

(ii) ఇప్పుడు BC మరియు AD అను రేఖా ఖండాలను AC అనే తిర్యగ్రేఖ ఖండించగా ఏర్పడే ఏకాంతర కోణాలు సమానం.

కావున, $BC \parallel AD$

ఇదే విధంగా, $BA \parallel CD$ (దత్తాంశము)

ఇప్పుడు ABCD చతుర్భుజంలో ఎదుటి భుజాలు సమాంతరాలు.

కావున, ABCD ఒక సమాంతర చతుర్భుజం అగును.

ఉదాహరణ 4 : l మరియు m అను రెండు సమాంతర రేఖలను p అనే తిర్యగ్రేఖ (పటం. 8.9 చూడండి) ఖండించిన వాటి మధ్య అంతరకోణాల సమద్విఖండన రేఖల వలన ఏర్పడే చతుర్భుజం దీర్ఘచతురస్రాన్ని ఏర్పరుస్తుందని చూపండి.

Solution : It is given that PS || QR and transversal p intersects them at points A and C respectively.

The bisectors of $\angle$ PAC and $\angle$ ACQ intersect at B and bisectors of $\angle$ ACR and $\angle$ SAC intersect at D.

We are to show that quadrilateral ABCD is a rectangle.



Fig. 8.9

Now, $\angle \text{PAC} = \angle \text{ACR}$

(Alternate angles as $l \parallel m$ and p is a transversal)

So, $\frac{1}{2} \angle \text{PAC} = \frac{1}{2} \angle \text{ACR}$

i.e., $\angle \text{BAC} = \angle \text{ACD}$

These form a pair of alternate angles for lines AB and DC with AC as transversal and they are equal also.

So, AB || DC

Similarly, BC || AD (Considering $\angle$ ACB and $\angle$ CAD)

Therefore, quadrilateral ABCD is a parallelogram.

Also, $\angle \text{PAC} + \angle \text{CAS} = 180°$ (Linear pair)

So, $\frac{1}{2} \angle \text{PAC} + \frac{1}{2} \angle \text{CAS} = \frac{1}{2} \times 180° = 90°$

or, $\angle \text{BAC} + \angle \text{CAD} = 90°$

or, $\angle \text{BAD} = 90°$

So, ABCD is a parallelogram in which one angle is 90°.

Therefore, ABCD is a rectangle.

Example 5 : Show that the bisectors of angles of a parallelogram form a rectangle.

Solution : Let P, Q, R and S be the points of intersection of the bisectors of $\angle$ A and $\angle$ B, $\angle$ B and $\angle$ C, $\angle$ C and $\angle$ D, and $\angle$ D and $\angle$ A respectively of parallelogram ABCD (see Fig. 8.10).



Fig. 8.10

In Δ ASD, what do you observe?

Since DS bisects $\angle$ D and AS bisects $\angle$ A, therefore,

సాధన : PS || QR అని ఇవ్వబడింది. అదే విధంగా p అను తిర్యగ్రేఖ l, m అనే రేఖలను A మరియు C వద్ద ఖండిస్తుంది.

కోణసమద్విఖండన రేఖలు $\angle PAC$ మరియు $\angle ACQ$ లు B వద్ద ఖండిస్తుంది. అదే విధంగా కోణసమద్విఖండన రేఖలైన $\angle ACR$ మరియు $\angle SAC$ లు D వద్ద ఖండిస్తుంది.

ఇప్పుడు మనం ABCD అనే చతుర్భుజంను దీర్ఘ చతురస్రం అని చూపాలి.



పటం. 8.9

ఇప్పుడు, $\angle PAC = \angle ACR$

($l \parallel m$ మరియు p తిర్యగ్రేఖ అయిన ఏకాంతర కోణాలు సమానం)

కావున, $\frac{1}{2}\angle PAC = \frac{1}{2}\angle ACR$

అనగా, $\angle BAC = \angle ACD$ అగును.

AB మరియు DC అను రేఖలను AC అనే తిర్యగ్రేఖ ఖండించగా ఏర్పడే ఏకాంతర కోణాలు సమానాలు

కావున, $AB \parallel DC$

ఇదే విధంగా, $BC \parallel AD$ ($\angle ACB$ మరియు $\angle CAD$ లను తీసుకొనగా)

కావున ABCD చతుర్భుజం ఒక సమాంతర చతుర్భుజం అగును.

అదే విధంగా, $\angle PAC + \angle CAS = 180°$ (రేఖీయద్వయం)

కావున, $\frac{1}{2}\angle PAC + \frac{1}{2}\angle CAS = \frac{1}{2} \times 180° = 90°$

లేక, $\angle BAC + \angle CAD = 90°$

లేక, $\angle BAD = 90°$

కావున, ABCD సమాంతర చతుర్భుజంలో ఒక కోణం 90°.

అదే విధంగా, ABCD ఒక దీర్ఘచతురస్రం అగును.

ఉదాహరణ 5 : సమాంతర చతుర్భుజంలోని కోణ సమద్విఖండనరేఖలు దీర్ఘచతురస్రాన్ని ఏర్పరుస్తాయని చూపండి.

సాధన : ABCD సమాంతర చతుర్భుజంలో $\angle A$, $\angle B$, $\angle C$ మరియు $\angle D$ కోణ సమద్విఖండన రేఖలు P, Q, R, S ల వద్ద ఖండించుకొని చతుర్భుజాన్ని ఏర్పరిచాయి (పటం. 8.10 చూడండి).



పటం. 8.10

Δ ASD నందు నీవు ఏం గమనించావు?

$\angle D$ యొక్క కోణ సమద్విఖండన రేఖ DS మరియు $\angle A$ యొక్క కోణసమద్విఖండన రేఖ AS కావున,

$$\angle DAS + \angle ADS = \frac{1}{2}\angle A + \frac{1}{2}\angle D$$

$$= \frac{1}{2}(\angle A + \angle D)$$

$$= \frac{1}{2} \times 180° \text{ (} \angle A \text{ and } \angle D \text{ are interior angles on the same side of the transversal)}$$

$$= 90°$$

Also, $\angle DAS + \angle ADS + \angle DSA = 180°$ (Angle sum property of a triangle)

or, $90° + \angle DSA = 180°$

or, $\angle DSA = 90°$

So, $\angle PSR = 90°$ (Being vertically opposite to $\angle DSA$)

Similarly, it can be shown that $\angle APB = 90°$ or $\angle SPQ = 90°$ (as it was shown for $\angle DSA$). Similarly, $\angle PQR = 90°$ and $\angle SRQ = 90°$.

So, PQRS is a quadrilateral in which all angles are right angles.

Can we conclude that it is a rectangle? Let us examine. We have shown that $\angle PSR = \angle PQR = 90°$ and $\angle SPQ = \angle SRQ = 90°$. So both pairs of opposite angles are equal.

Therefore, PQRS is a parallelogram in which one angle (in fact all angles) is 90° and so, PQRS is a rectangle.

EXERCISE 8.1

1. If the diagonals of a parallelogram are equal, then show that it is a rectangle.
2. Show that the diagonals of a square are equal and bisect each other at right angles.
3. Diagonal AC of a parallelogram ABCD bisects $\angle A$ (see Fig. 8.11). Show that

   (i) it bisects $\angle C$ also,

   (ii) ABCD is a rhombus.



Fig. 8.11

4. ABCD is a rectangle in which diagonal AC bisects $\angle A$ as well as $\angle C$. Show that: (i) ABCD is a square (ii) diagonal BD bisects $\angle B$ as well as $\angle D$.

$$\angle DAS + \angle ADS = \frac{1}{2}\angle A + \frac{1}{2}\angle D$$

$$= \frac{1}{2}(\angle A + \angle D)$$

$$= \frac{1}{2} \times 180^\circ$$ ($\angle A$ మరియు $\angle D$ లు తిర్యగ్రేఖకు ఒకేవైపున గత అంతరకోణాలు)

$$= 90^\circ$$

అంతే కాకుండా, $\angle DAS + \angle ADS + \angle DSA = 180^\circ$ (త్రిభుజంలోని మూడు కోణాల మొత్తం)

లేక, $90^\circ + \angle DSA = 180^\circ$

లేక, $\angle DSA = 90^\circ$

కావున, $\angle PSR = 90^\circ$ ($\angle DSA$ యొక్క శీర్షాభిముఖ కోణం)

ఇదే విధంగా $\angle APB = 90^\circ$ లేదా $\angle SPQ = 90^\circ$ ($\angle DSA$ చూపిన విధంగా)

ఇదే విధంగా, $\angle PQR = 90^\circ$ మరియు $\angle SRQ = 90^\circ$.

కావున, PQRS అనునది అన్ని కోణాలు లంబకోణాలుగా గల చతుర్భుజం.

ఇది దీర్ఘచతురస్రం అని చెప్పవచ్చునా? ఇప్పుడు పరీక్షిద్దాం. మనం $\angle PSR = \angle PQR = 90^\circ$ మరియు $\angle SPQ = \angle SRQ = 90^\circ$ అని చూపాం. రెండు ఎదురెదురు కోణాల జతలు సమానం.

కాబట్టి, PQRS ఒక సమాంతర చతుర్భుజం. అందులో ఒక కోణం (కాని ఇచ్చట అన్ని కోణాలు) 90° కావున PQRS ఒక దీర్ఘచతురస్రం.

అభ్యాసం 8.1

1. ఒక సమాంతర చతుర్భుజంలో కర్ణాలు సమానమైన అది దీర్ఘచతురస్రం అని చూపండి.
2. ఒక చతురస్రంలో కర్ణాలు సమానం మరియు లంబ సమద్విఖండన చేసుకుంటాయని చూపండి.
3. ABCD సమాంతర చతుర్భుజంలో AC అనే కర్ణం $\angle A$ను కోణ సమద్విఖండన చేసినచో (పటం. 8.11 చూడండి)

   (i) $\angle C$ ను కూడా కోణ సమద్విఖండన చేస్తుందని

   (ii) ABCD సమచతుర్భుజం (రాంబస్) అని చూపండి.



పటం. 8.11

4. ABCD దీర్ఘచతురస్రంలో AC కర్ణము $\angle A$ మరియు $\angle C$ ని కోణ సమద్విఖండన చేసిన: (i) ABCD చతురస్రం అవుతుందని (ii) BD కర్ణము $\angle B$ మరియు $\angle D$ ని కోణ సమద్విఖండన చేస్తుందని చూపండి.

5. In parallelogram ABCD, two points P and Q are taken on diagonal BD such that DP = BQ (see Fig. 8.12). Show that:

(i) $\Delta\, APD \cong \Delta\, CQB$

(ii) $AP = CQ$

(iii) $\Delta\, AQB \cong \Delta\, CPD$

(iv) $AQ = CP$

(v) APCQ is a parallelogram



Fig. 8.12

6. ABCD is a parallelogram and AP and CQ are perpendiculars from vertices A and C on diagonal BD (see Fig. 8.13). Show that

(i) $\Delta\, APB \cong \Delta\, CQD$

(ii) $AP = CQ$



Fig. 8.13

7. ABCD is a trapezium in which AB || CD and AD = BC (see Fig. 8.14). Show that

(i) $\angle A = \angle B$

(ii) $\angle C = \angle D$

(iii) $\Delta\, ABC \cong \Delta\, BAD$

(iv) diagonal AC = diagonal BD



Fig. 8.14

[*Hint*: Extend AB and draw a line through C parallel to DA intersecting AB produced at E.]

8.2 The Mid-point Theorem

You have studied many properties of a triangle as well as a quadrilateral. Now let us study yet another result which is related to the mid-point of sides of a triangle. Perform the following activity.

Draw a triangle and mark the mid-points E and F of two sides of the triangle. Join the points E and F (see Fig. 8.15).

Measure EF and BC. Measure $\angle$ AEF and $\angle$ ABC.

What do you observe? You will find that :

$$EF = \frac{1}{2}\, BC \text{ and } \angle AEF = \angle ABC$$

so, $EF \parallel BC$



Fig. 8.15

Repeat this activity with some more triangles.

So, you arrive at the following theorem:

5. ABCD సమాంతర చతుర్భుజంలో P మరియు Q అనే బిందువులు DP = BQ అయ్యే విధంగా BD కర్ణముపై గల బిందువులైన (పటం. 8.12 చూడండి)

(i) $\Delta APD \cong \Delta CQB$

(ii) $AP = CQ$

(iii) $\Delta AQB \cong \Delta CPD$

(iv) $AQ = CP$

(v) APCQ ఒక సమాంతర చతుర్భుజం అని చూపండి.



పటం. 8.12

6. ABCD ఒక సమాంతర చతుర్భుజం మరియు కర్ణం BD పై A మరియు C అనే శీర్షాల గుండా గీయబడిన లంబాలు వరుసగా AP మరియు CQ అయిన (పటం. 8.13)

(i) $\Delta APB \cong \Delta CQD$

(ii) $AP = CQ$ అని చూపండి.



పటం. 8.13

7. ABCD సమలంబ చతుర్భుజములో $AB \parallel CD$ మరియు $AD = BC$ (పటం. 8.14 చూడండి) అయిన

(i) $\angle A = \angle B$

(ii) $\angle C = \angle D$

(iii) $\Delta ABC \cong \Delta BAD$

(iv) కర్ణము AC = కర్ణము BD అని చూపండి.

[సూచన: పొడిగించిన AB ని E వద్ద ఖండించునట్లు DA కు సమాంతరంగా మరియు C గుండా పోయే విధంగా ABని పొడిగించండి]



పటం. 8.14

8.2 మధ్య బిందువు సిద్ధాంతం

మనం త్రిభుజం మరియు చతుర్భుజాల ధర్మాలను తెలుసుకున్నాం. త్రిభుజ భుజాల మధ్య బిందువులకు సంబంధించి మరొక ఫలితాన్ని తెలుసుకుందాం. ఈ కృత్యాన్ని చేద్దాం.

ఒక త్రిభుజాన్ని ΔABC గీచి రెండు భుజాల మధ్య బిందువులను E మరియు F లుగా గుర్తించండి. E, F లను పటం (8.15) లో చూపిన విధంగా కలపండి.

త్రిభుజంలో EF మరియు BC భుజాలను కొలవండి. $\angle AEF$ మరియు $\angle ABC$.

కోణాలను కొలవండి. మీరు ఏమి గమనించారు?

$$EF = \frac{1}{2} BC \text{ మరియు } \angle AEF = \angle ABC \text{ అని కనుగొంటారు.}$$

కావున, $EF \parallel BC$ అని చెప్పవచ్చును.



పటం. 8.15

మరికొన్ని త్రిభుజాలను తీసుకొని ఈ కృత్యాన్ని మరల చేయండి.

కావున, దీని నుండి మనం ఈ కింది సిద్ధాంతాన్ని నిరూపించవచ్చును.

Theorem 8.8 : *The line segment joining the mid-points of two sides of a triangle is parallel to the third side.*

You can prove this theorem using the following clue:

Observe Fig 8.16 in which E and F are mid-points of AB and AC respectively and CD || BA.



Fig. 8.16

$$\Delta\, AEF \cong \Delta\, CDF \quad \text{(ASA Rule)}$$

So, EF = DF and BE = AE = DC (Why?)

Therefore, BCDE is a parallelogram.(Why?)

This gives EF || BC.

In this case, also note that EF = $\frac{1}{2}$ ED = $\frac{1}{2}$BC.

Can you state the converse of Theorem 8.8? Is the converse true?

You will see that converse of the above theorem is also true which is stated as below:

Theorem 8.9 : *The line drawn through the mid-point of one side of a triangle, parallel to another side bisects the third side.*

In Fig 8.17, observe that E is the mid-point of AB, line *l* is passsing through E and is parallel to BC and CM || BA.

Prove that AF = CF by using the congruence of Δ AEF and Δ CDF.



Fig. 8.17

Example 6 : In Δ ABC, D, E and F are respectively the mid-points of sides AB, BC and CA (see Fig. 8.18). Show that Δ ABC is divided into four congruent triangles by joining D, E and F.



Fig. 8.18

Solution : As D and E are mid-points of sides AB and BC of the triangle ABC, by Theorem 8.8,

DE || AC

Similarly, DF || BC and EF || AB

సిద్ధాంతం 8.8 : *ఒక త్రిభుజంలో రెండు భుజాల మధ్య బిందువులను కలుపుతూ గీయబడిన రేఖ మూడవ భుజానికి సమాంతరంగా ఉంటుంది.*

ఈ సిద్ధాంతాన్ని కింద ఇచ్చిన సూచన ద్వారా నిరూపించవచ్చు.

పటం 8.16 ను గమనించండి. ఇక్కడ AB, AC భుజాల మధ్య బిందువులు వరుసగా E మరియు Fలు మరియు CD || BA.



పటం. 8.16

$$\Delta AEF \cong \Delta CDF$$ (కో.భు.కో. నియమం)

కావున, EF = DF మరియు BE = AE = DC (ఎందుకు?)

కాబట్టి, BCDE ఒక సమాంతర చతుర్భుజము (ఎందుకు?)

దీని నుండి EF || BC అగును.

ఈ సందర్భం నుండి $EF = \frac{1}{2}\ ED = \frac{1}{2} BC$ అని గమనించవచ్చు.

సిద్ధాంతం 8.8కు విపర్యయం చెప్పగలరా? ఈ విపర్యయం సత్యమా?

ఈ సిద్ధాంత విపర్యయం కూడా సత్యమే దానిని క్రింది విధంగా నిర్వహించవచ్చు.

సిద్ధాంతం 8.9 : *ఒక త్రిభుజంలో ఒక భుజం మధ్య బిందువు నుండి మరొక భుజానికి సమాంతరముగా గీయబడిన రేఖ, మూడవ భుజాన్ని సమద్విఖండన చేస్తుంది.*

పటం 8.17 నందు ΔABC లో AB మధ్య బిందువు E మరియు BC కి సమాంతరంగా l అనే రేఖ E గుండా పోతుంది. CM || BA



పటం. 8.17

Δ AEF మరియు Δ CDF లలో సర్వసమానత్వ నియమం (కో.భు.కో.) ప్రకారం AF = CF అని నిరూపించండి.

ఉదాహరణ 6 : Δ ABC లో D, E, F లు వరుసగా AB, BC మరియు CA భుజాల మధ్య బిందువులు, (పటం 8.18 చూడండి) మరియు f, D, E, F బిందువులను కలిపినప్పుడు Δ ABC ని నాలుగు సర్వసమాన త్రిభుజాలుగా విభజింపబతుందని నిరూపించండి.



పటం. 8.18

సాధన : Δ ABC లో D, E లు వరుసగా AB, BC భుజాల మధ్య బిందువులు, కావున మధ్య బిందువు సిద్ధాంతం 8.9 ప్రకారం,

DE || AC

ఇదే విధంగా, DF || BC మరియు EF || AB అవుతుంది.

Therefore ADEF, BDFE and DFCE are all parallelograms.

Now DE is a diagonal of the parallelogram BDFE,

therefore, Δ BDE $\cong$ Δ FED

Similarly Δ DAF $\cong$ Δ FED

and Δ EFC $\cong$ Δ FED

So, all the four triangles are congruent.

Example 7 : *l*, *m* and *n* are three parallel lines intersected by transversals *p* and *q* such that *l*, *m* and *n* cut off equal intercepts AB and BC on *p* (see Fig. 8.19). Show that *l*, *m* and *n* cut off equal intercepts DE and EF on *q* also.



Fig. 8.19

Solution : We are given that AB = BC and have to prove that DE = EF.

Let us join A to F intersecting *m* at G..

The trapezium ACFD is divided into two triangles; namely Δ ACF and Δ AFD.

In Δ ACF, it is given that B is the mid-point of AC (AB = BC)

and BG || CF (since *m* || *n*).

So, G is the mid-point of AF (by using Theorem 8.9)

Now, in Δ AFD, we can apply the same argument as G is the mid-point of AF, GE || AD and so by Theorem 8.9, E is the mid-point of DF,

i.e., DE = EF.

In other words, *l*, *m* and *n* cut off equal intercepts on *q* also.

EXERCISE 8.2



Fig. 8.20

1. ABCD is a quadrilateral in which P, Q, R and S are mid-points of the sides AB, BC, CD and DA (see Fig 8.20). AC is a diagonal. Show that :

   (i) SR || AC and SR = $\frac{1}{2}$ AC

   (ii) PQ = SR

   (iii) PQRS is a parallelogram.

అందువలన ADEF, BDFE మరియు DFCE లు అన్ని సమాంతర చతుర్భుజాలు.

ఇప్పుడు BDFE సమాంతర చతుర్భుజంలో DE కర్ణము,

కావున, $\Delta BDE \cong \Delta FED$

ఇదేవిధంగా $\Delta DAF \cong \Delta FED$

మరియు $\Delta EFC \cong \Delta FED$

కనుక నాలుగు త్రిభుజాలు సర్వసమానాలు అయినవి.

ఉదాహరణ 7 : l, m మరియు n అనే మూడు సమాంతర రేఖలను p మరియు q అనే రెండు తిర్యగ్రేఖలు A,B,C మరియు D, E, F ల వద్ద ఖండించాయి. ఈ సమాంతర రేఖలను రెండు సమాన అంతర ఖండాలు AB, BC లుగా విభజిస్తాయి. (పటం 8.19 ను చూడండి). ఇప్పుడు l, m, n రేఖలు 'q' తిర్యగ్రేఖను కూడా సమాన అంతరఖండాలు DE మరియు EF లుగా విభజిస్తుందని చూపండి.



పటం. 8.19

సాధన : దత్తాంశం ప్రకారం AB = BC అని ఇవ్వబడింది. ఇప్పుడు DE = EF అని నిరూపించాలి.

m అనే రేఖను G వద్ద ఖండించునట్లు A నుండి F ను కలపండి.

ACFD ట్రెపీజియం రెండు త్రిభుజాలుగా విభజించబడినది;
అవి ΔACF మరియు ΔAFD

ΔACF లో AC మధ్య బిందువు B అని ఇవ్వబడింది, $(AB = BC)$

మరియు $BG \parallel CF$ ($m \parallel n$ కావున)

అందుచే AF యొక్క మధ్య బిందువు G అయినది. (సిద్ధాంతం 8.9 ప్రకారం)

పైన పేర్కొన్న విధంగా ఇదే రీతిలో ΔAFDలో AF యొక్క మధ్య బిందువు G, $GE \parallel AD$ మరియు సిద్ధాంతం 8.9 నుండి DF మధ్య బిందువు అవుతుంది.

కావున, DE = EF అవుతుంది. అనగా,

q రేఖపై కూడా l, m మరియు n రేఖలు సమాన అంతరఖండాలు చేస్తున్నాయి.

అభ్యాసం 8.2

1. ABCD చతుర్భుజంలో AB, BC, CD మరియు DA ల మధ్య బిందువులు వరుసగా P, Q, R మరియు S (పటం 8.20 చూడండి) AC కర్ణం అయిన:
   (i) $SR \parallel AC$ మరియు $SR = \frac{1}{2} AC$
   (ii) $PQ = SR$
   (iii) PQRS ఒక సమాంతర చతర్భుజం అని చూపండి.



పటం. 8.20

2. ABCD is a rhombus and P, Q, R and S are the mid-points of the sides AB, BC, CD and DA respectively. Show that the quadrilateral PQRS is a rectangle.

3. ABCD is a rectangle and P, Q, R and S are mid-points of the sides AB, BC, CD and DA respectively. Show that the quadrilateral PQRS is a rhombus.

4. ABCD is a trapezium in which AB || DC, BD is a diagonal and E is the mid-point of AD. A line is drawn through E parallel to AB intersecting BC at F (see Fig. 8.21). Show that F is the mid-point of BC.



Fig. 8.21

5. In a parallelogram ABCD, E and F are the mid-points of sides AB and CD respectively (see Fig. 8.22). Show that the line segments AF and EC trisect the diagonal BD.



Fig. 8.22

6. ABC is a triangle right angled at C. A line through the mid-point M of hypotenuse AB and parallel to BC intersects AC at D. Show that

(i) D is the mid-point of AC

(ii) $MD \perp AC$

(iii) $CM = MA = \frac{1}{2}AB$

2. ABCD సమ చతుర్భుజంలో AB, BC, CD మరియు DA ల మధ్య బిందువులు వరుసగా P, Q, R మరియు S. PQRS చతుర్భుజం దీర్ఘచతురస్రం అని చూపండి.

3. ABCD ఒక దీర్ఘ చతురస్రంలో AB, BC, CD మరియు DA ల మధ్య బిందువులు వరుసగా P, Q, R మరియు S. PQRS చతుర్భుజము ఒక సమచతుర్భుజం అని చూపండి.

4. ABCD ట్రెపీజియంలో AB || DC, BD ఒక కర్ణం మరియు AD భుజం యొక్క మధ్యబిందువు E. E గుండా ABకి సమాంతరంగాBC ని F వద్ద ఖండించునట్లు (పటం 8.21.ను చూడండి) ఒక రేఖను గీయవలెను. అయిన BC యొక్క మధ్య బిందువు F అనిచూపండి.



పటం. 8.21

5. ABCD సమాంతర చతుర్భుజంలో E మరియు F లు వరుసగా AB మరియు CD మధ్యబిందువులు (పటం. 8.22 చూడండి). అయిన AF మరియు EC రేఖాఖండాలు కర్ణం BD ని త్రిథాకరిస్తాయని చూపండి.



పటం. 8.22

6. ABC లంబకోణ త్రిభుజంలో 'C' లంబకోణం. కర్ణం AB మధ్య బిందువు M గుండా, BC కి సమాంతరంగా గీచిన రేఖ AC ని D వద్ద ఖండిస్తే, కింది వానిని నిరూపించండి.

(i) AC మధ్యబిందువు D

(ii) $MD \perp AC$

(iii) $CM = MA = \frac{1}{2}AB$

8.3 Summary

In this chapter, you have studied the following points :

1. A diagonal of a parallelogram divides it into two congruent triangles.

2. In a parallelogram,

(i) opposite sides are equal (ii) opposite angles are equal

(iii) diagonals bisect each other

3. Diagonals of a rectangle bisect each other and are equal and vice-versa.

4. Diagonals of a rhombus bisect each other at right angles and vice-versa.

5. Diagonals of a square bisect each other at right angles and are equal, and vice-versa.

6. The line-segment joining the mid-points of any two sides of a triangle is parallel to the third side and is half of it.

7. A line through the mid-point of a side of a triangle parallel to another side bisects the third side.

8.3 సారాంశం

ఈ అధ్యాయంలో మీరు ఈ క్రింది అంశాలు మీరు నేర్చుకొన్నారు :

1. సమాంతర చతుర్భుజంను కర్ణం రెండు సర్వసమాన త్రిభుజాలుగా విభజిస్తుంది.

2. ఒక సమాంతర చతుర్భుజంలో

(i) ఎదుటి భుజాలు సమానాలు (ii) ఎదురెదురు కోణాలు సమానాలు

(iii) కర్ణాలు ఒకదానికొకటి సమద్విఖండన చేసుకొంటాయి.

3. ఒక దీర్ఘ చతురస్రంలో కర్ణాలు సమద్విఖండన చేసుకొంటాయి మరియు కర్ణాలు సమానాలు. దీని విపర్యయం కూడా సత్యమగును.

4. సమచతుర్భుజం (రాంబస్) నందు కర్ణాలు లంబ సమద్విఖండన చేసుకుంటాయి. మరియు దీని విపర్యయం కూడా సత్యమగును.

5. ఒక చతురస్రంలో కర్ణాలు లంబకోణాల వద్ద సమద్విఖండన (లంబ సమద్విఖండన) చేసుకుంటాయి. మరియు కర్ణాలు సమానాలు. దీని విపర్యయము కూడా సత్యమగును.

6. ఒక త్రిభుజంలో రెండు భుజాల మధ్య బిందువులను కలుపుతూ గీయబడిన రేఖ, మూడవ భుజానికి సమాంతరంగానూ మరియు దానిలో సగం ఉంటుంది.

7. ఒక త్రిభుజంలో ఒక భుజం యొక్క మధ్య బిందువు నుండి వేరొక భుజానికి సమాంతరంగా గీయబడిన రేఖ, మూడవ భుజాన్ని సమద్విఖండన చేస్తుంది.

0962CH10

CHAPTER 9

CIRCLES

9.1 Angle Subtended by a Chord at a Point

You have already studied about circles and its parts in Class VI.

Take a line segment PQ and a point R not on the line containing PQ. Join PR and QR (see Fig. 9.1). Then $\angle$ PRQ is called the angle subtended by the line segment PQ at the point R. What are angles POQ, PRQ and PSQ called in Fig. 9.2? $\angle$ POQ is the angle subtended by the chord PQ at the centre O, $\angle$ PRQ and $\angle$ PSQ are respectively the angles subtended by PQ at points R and S on the major and minor arcs PQ.



Fig. 9.1



Fig. 9.2

Let us examine the relationship between the size of the chord and the angle subtended by it at the centre. You may see by drawing different chords of a circle and angles subtended by them at the centre that the longer is the chord, the bigger will be the angle subtended by it at the centre. What will happen if you take two equal chords of a circle? Will the angles subtended at the centre be the same or not?

L5X3S9

అధ్యాయం 9

వృత్తాలు

9.1 ఒక బిందువు వద్ద ఒక జ్యా చేయు కోణం

మీరు 6వ తరగతిలో వృత్తము మరియు దాని భాగాల గురించి నేర్చుకొని ఉన్నారు.

ఒక రేఖా ఖండం PQ మరియు రేఖాఖండం PQ పై లేనిబిందువు Rను తీసుకొనుము. PR మరియు QRలను కలుపుము. (పటం 9.1 చూడండి). అపుడు $\angle PRQ$ ని PQ రేఖాఖండం R బిందువు వద్ద ఏర్పరచు కోణం అని పిలుస్తారు. పటం 9.2 లోగల కోణాలు $\angle POQ$, $\angle PRQ$ మరియు $\angle PSQ$ లను ఏమని పిలుస్తారు? $\angle POQ$ అనునది కేంద్రం O వద్ద PQ జ్యా ఏర్పరచు కోణం. అదే విధంగా PQ జ్యా అధిక మరియు అల్ప చాపాలపై గల బిందువులు R మరియు S ల వద్ద ఏర్పరచు కోణాలు వరుసగా $\angle PRQ$ మరియు $\angle PSQ$ లు అగును.



పటం. 9.1



పటం. 9.2

ఇప్పుడు, జ్యా పొడవు మరియు ఈ జ్యా కేంద్రం వద్ద ఏర్పరచు కోణాల మధ్య సంబంధాన్ని మనం పరిశీలిద్దాం. వివిధ జ్యాలను గీయడం ద్వారా మరియు అవి కేంద్రం వద్ద ఏర్పరచు కోణాలను పరిశీలించినట్లైతే, జ్యా పొడవు పెరిగిన కొలది అది కేంద్రం వద్ద ఏర్పరచే కోణము పెరుగుటను గమనిస్తాము. మీరు ఒక వృత్తం లోని రెండు సమాన జ్యాలను తీసుకున్నట్లయితే, అవి కేంద్రం వద్ద చేసే కోణాలు సమానమా? కాదా?

Draw two or more equal chords of a circle and measure the angles subtended by them at the centre (see Fig.9.3). You will find that the angles subtended by them at the centre are equal. Let us give a proof of this fact.



Fig. 9.3

Theorem 9.1 : *Equal chords of a circle subtend equal angles at the centre.*

Proof : You are given two equal chords AB and CD of a circle with centre O (see Fig.9.4). You want to prove that $\angle$ AOB = $\angle$ COD.



Fig. 9.4

In triangles AOB and COD,

OA =	OC	(Radii of a circle)
OB =	OD	(Radii of a circle)
AB =	CD	(Given)

Therefore, Δ AOB $\cong$ Δ COD (SSS rule)

This gives $\angle$ AOB = $\angle$ COD

(Corresponding parts of congruent triangles)

Remark : For convenience, the abbreviation CPCT will be used in place of 'Corresponding parts of congruent triangles', because we use this very frequently as you will see.

Now if two chords of a circle subtend equal angles at the centre, what can you say about the chords? Are they equal or not? Let us examine this by the following activity:

Take a tracing paper and trace a circle on it. Cut it along the circle to get a disc. At its centre O, draw an angle AOB where A, B are points on the circle. Make another angle POQ at the centre equal to $\angle$AOB. Cut the disc along AB and PQ (see Fig. 9.5). You will get two segments ACB and PRQ of the circle. If you put one on the other, what do you observe? They cover each other, i.e., they are congruent. So AB = PQ.



Fig. 9.5

ఒక వృత్తం యొక్క రెండు లేదా అంతకంటే ఎక్కువ సమాన జ్యాలను గీయండి మరియు అవి కేంద్రం వద్ద చేయు కోణాలను కొలవండి (పటం 9.3 చూడండి). కేంద్రం వద్ద వాటి ద్వారా చేయబడ్డ కోణాలు సమానంగా ఉన్నట్లుగా మీరు కనుగొంటారు. ఈ వాస్తవానికి ఒక రుజువును ఇద్దాం.



పటం. 9.3

సిద్ధాంతం 9.1 : *ఒక వృత్తం యొక్క సమాన జ్యాలు కేంద్రం వద్ద సమాన కోణాలను ఏర్పరచును.*

నిరూపణ : O కేంద్రంగా ఉన్న వృత్తంలో AB మరియు CD లు సమాన జ్యాలు ఇవ్వబడినవి (పటం 9.4 చూడండి). $\angle AOB = \angle COD$ అని మీరు నిరూపించాలి.



పటం. 9.4

AOB మరియు COD త్రిభుజాల్లో,

OA = OC (వృత్త వ్యాసార్థం)

OB = OD (వృత్త వ్యాసార్థం)

AB = CD (దత్తాంశం)

కావున, $\Delta AOB \cong \Delta COD$ (భు.భు.భు. నియమం)

$\therefore$ $\angle AOB = \angle COD$

(సర్వసమాన త్రిభుజాలలో సదృశ భాగాలు)

సూచన : సౌలభ్యం కొరకు, 'సర్వసమాన త్రిభుజాలలో సదృశ భాగాలు' స్థానంలో CPCT (Corresponding parts of congruent triangles) అనే సంక్షిప్త పదం ఉపయోగించబడుతుంది. ఎందుకంటే దీనిని మనం చాలా తరచుగా ఉపయోగిస్తాం.

ఇప్పుడు ఒక వృత్తం యొక్క రెండు జ్యాలు కేంద్రం వద్ద సమాన కోణాలను కలిగి ఉన్నట్లయితే, ఆ జ్యాల గురించి మీరు ఏమి చెప్పగలరు? అవి సమానమా కాదా? ఈ క్రింది కృత్యం ద్వారా దీనిని పరిశీలిద్దాం :

ఒక పారదర్శక కాగితంను (ట్రేసింగ్ పేపర్) తీసుకొనుము మరియు దానిపై ఒక వృత్తాన్ని గీయండి. ఒక డిస్క్ (కాగితపు చక్రం) పొందడం కొరకు వృత్తం వెంబడి దానిని కత్తిరించండి. దాని కేంద్రం O వద్ద, A, Bలు వృత్తం మీద బిందువులుగా ఉండే AOB కోణాన్ని గీయండి. AOB కోణమునకు సమానమైన మరో కోణము POQ ను కేంద్రం వద్ద గీయండి (పటం 9.5 చూడండి). AB మరియు PQ ల అంచు వెంబడి డిస్క్‌ని కత్తిరించండి. ఇప్పుడు మీకు ACB మరియు PRQ అనే రెండు వృత్త ఖండాలు లభించును. వీటిని ఒకదానిపై మరొకటి అమర్చిన, మీరు ఏమి గమనించారు? అవి ఒకదానితో మరొకటి ఏకీభవించును. అనగా అవి సర్వసమానాలు. కాబట్టి AB = PQ.



పటం. 9.5

Though you have seen it for this particular case, try it out for other equal angles too. The chords will all turn out to be equal because of the following theorem:

Theorem 9.2 : *If the angles subtended by the chords of a circle at the centre are equal, then the chords are equal.*

The above theorem is the converse of the Theorem 9.1. Note that in Fig. 9.4, if you take $\angle$ AOB = $\angle$ COD, then

$$\Delta\, AOB \cong \Delta\, COD \text{ (Why?)}$$

Can you now see that AB = CD?

EXERCISE 9.1

1. Recall that two circles are congruent if they have the same radii. Prove that equal chords of congruent circles subtend equal angles at their centres.
2. Prove that if chords of congruent circles subtend equal angles at their centres, then the chords are equal.

9.2 Perpendicular from the Centre to a Chord

Activity : Draw a circle on a tracing paper. Let O be its centre. Draw a chord AB. Fold the paper along a line through O so that a portion of the chord falls on the other. Let the crease cut AB at the point M. Then, $\angle$ OMA = $\angle$ OMB = 90° or OM is perpendicular to AB. Does the point B coincide with A (see Fig.9.6)?



Fig. 9.6

Yes it will. So MA = MB.

Give a proof yourself by joining OA and OB and proving the right triangles OMA and OMB to be congruent. This example is a particular instance of the following result:

Theorem 9.3 : *The perpendicular from the centre of a circle to a chord bisects the chord.*

What is the converse of this theorem? To write this, first let us be clear what is assumed in Theorem 9.3 and what is proved. Given that the perpendicular from the centre of a circle to a chord is drawn and to prove that it bisects the chord. Thus in the converse, what the hypothesis is 'if a line from the centre bisects a chord of a circle' and what is to be proved is 'the line is perpendicular to the chord'. So the converse is:

ఈ ప్రత్యేక సందర్భం కోసం మీరు దీనిని చూసినప్పటికీ, ఇతర సమాన కోణాల కోసం కూడా ప్రయత్నించండి. క్రింది సిద్ధాంతాన్ని అనుసరిస్తే జ్యాలన్నీ సమానంగా మారతాయి.

సిద్ధాంతం 9.2 : *ఒక వృత్తంలోని జ్యాలు కేంద్రం వద్ద చేసే కోణాలు సమానమైన ఆ జ్యాలు సమానం.*

ఈ సిద్ధాంతం, సిద్ధాంతం 9.1 యొక్క విపర్యయం. ఈ విషయాన్ని పటం 9.4 లో గమనించండి.
$\angle AOB = \angle COD$ గా తీసుకొన్నట్లేతే, అప్పుడు

$\Delta AOB \cong \Delta COD$ (ఎందుకు?)

ఇప్పుడు $AB = CD$ అని మీరు గమనించగలరా?

అభ్యాసం 9.1

1. రెండు వృత్తాలు ఒకే వ్యాసార్థాన్ని కలిగి ఉన్నట్లయితే అవి సర్వసమాన వృత్తాలు అని జ్ఞప్తికి తెచ్చుకోండి. ఆ వృత్తాల సమాన జ్యాలు వాటి కేంద్రాల వద్ద సమాన కోణాలను చేస్తాయని రుజువు చేయండి.

2. సర్వసమాన వృత్తాల జ్యాలు వాటి కేంద్రాల వద్ద సమాన కోణాలను చేసినట్లయితే, అప్పుడు ఆ జ్యాలు సమానం అని రుజువు చేయండి.

9.2 వృత్త కేంద్రం నుండి జ్యాకు గీయబడిన లంబం

కృత్యం : ట్రేసింగ్ పేపర్‌పై ఒక వృత్తాన్ని గీయండి. దానికి O ని కేంద్రంగా తీసుకోండి. AB జ్యా గీయండి. కాగితాన్ని O గుండా ఒక రేఖ వెంబడి మడవండి. తద్వారా జ్యా యొక్క ఒక భాగం మరొకదానిపై పడుతుంది. మడత M బిందువు వద్ద ABని కత్తిరించండి. తర్వాత $\angle OMA = \angle OMB = 90°$ లేదా OM అనేది ABకు లంబంగా ఉంటుంది. B అనే బిందువు A తో ఏకీభవిస్తుందా? (పటం 9.6 చూడండి)



పటం. 9.6

అవును అలానే అవుతుంది. కాబట్టి $MA = MB$.

OA మరియు OB లను కలపడం ద్వారా, OMA మరియు OMB అనే లంబకోణ త్రిభుజాలు సర్వసమానాలని నిరూపణ చేయడం ద్వారా మీ అంతట మీరు నిరూపణ చేయండి. ఈ ఉదాహరణ ఈ క్రింది ఫలితం యొక్క ఒక నిర్దిష్ట సందర్భం:

సిద్ధాంతం 9.3 : *వృత్తం కేంద్రం నుండి జ్యా కు గీచిన లంబం ఆ జ్యా ను సమద్విఖండన చేస్తుంది.*

ఈ సిద్ధాంతం యొక్క విపర్యయం ఏమిటి? దీనిని వ్రాయడానికి, మొదట సిద్ధాంతం 9.3 లో ఏమి ఊహించబడిందో మరియు ఏమి రుజువు చేయబడిందో స్పష్టం చేద్దాం. వృత్త కేంద్రం నుండి ఒక జ్యాకు లంబం గీయబడింది మరియు అది జ్యాను సమద్విఖండనం చేస్తుందని రుజువు చేయాలి. అందువల్ల ఆ విపర్యయంలో దత్తాంశం ప్రకారం 'కేంద్రం నుండి ఒక రేఖ ఒక వృత్త జ్యా ను సమద్విఖండన చేస్తుంది' మరియు 'ఆ రేఖ జ్యాకు లంబంగా ఉంటుంది' అని రుజువు చేయాలి'. కాబట్టి విపర్యయం ఏమిటంటే:

Theorem 9.4 : *The line drawn through the centre of a circle to bisect a chord is perpendicular to the chord.*

Is this true? Try it for few cases and see. You will see that it is true for these cases. See if it is true, in general, by doing the following exercise. We will write the stages and you give the reasons.

Let AB be a chord of a circle with centre O and O is joined to the mid-point M of AB. You have to prove that OM $\perp$ AB. Join OA and OB (see Fig. 9.7). In triangles OAM and OBM,



Fig. 9.7

OA = OB (Why ?)

AM = BM (Why ?)

OM = OM (Common)

Therefore, ΔOAM $\cong$ ΔOBM (How ?)

This gives $\angle$OMA = $\angle$OMB = 90° (Why ?)

9.3 Equal Chords and Their Distances from the Centre

Let AB be a line and P be a point. Since there are infinite numbers of points on a line, if you join these points to P, you will get infinitely many line segments PL_1, PL_2, PM, PL_3, PL_4, etc. Which of these is the distance of AB from P? You may think a while and get the answer. Out of these line segments, the perpendicular from P to AB, namely PM in Fig. 9.8, will be the least. In Mathematics, we define this least length PM to be **the distance of AB from P**. So you may say that:



Fig. 9.8

The length of the perpendicular from a point to a line is the distance of the line from the point.

Note that if the point lies on the line, the distance of the line from the point is zero.

A circle can have infinitely many chords. You may observe by drawing chords of a circle that longer chord is nearer to the centre than the smaller chord. You may observe it by drawing several chords of a circle of different lengths and measuring their distances from the centre. What is the distance of the diameter, which is the

సిద్ధాంతం 9.4 : *కేంద్రం నుండి జ్యాను సమద్విఖండన చేయురేఖ ఆ జ్యాకు లంబంగా ఉంటుంది.*

ఇది సత్యమా? కొన్ని సందర్భాల్లో దీనిని ప్రయత్నించి చూడండి. ఈ సందర్భాలకు ఇది సత్యమని మీరు గమనిస్తారు. ఈ క్రింది అభ్యాసం చేయడం ద్వారా, సాధారణంగా ఇది సత్యం అని చూడండి. ఇవ్వబడిన సోపానాలకు కారణాలను తెలియచేయండి.



పటం. 9.7

O కేంద్రంగా గల వృత్తం యొక్క జ్యా AB అనుకుందాం. O, AB మధ్య బిందువు M కు జతచేయబడింది. మనం $OM \perp AB$ అని రుజువు చేయాలి. OA మరియు OB లను కలపండి (పటం 9.7 చూడండి). OAM మరియు OBM త్రిభుజాలలో,

$OA = OB$ (ఎందుకు?)

$AM = BM$ (ఎందుకు?)

$OM = OM$ (ఉమ్మడి భుజం)

కనుక, $\Delta OAM \cong \Delta OBM$ (ఎలా?)

దీని నుండి $\angle OMA = \angle OMB = 90°$ (ఎందుకు?)

9.3 సమాన జ్యాలు మరియు కేంద్రం నుండి వాటి దూరాలు

AB ఒక రేఖ మరియు P ఒక బిందువు అనుకుందాం. ఒక రేఖపై అనంతమైన బిందువులు ఉంటాయి కనుక, మనం ఈ బిందువులను Pకు జతచేస్తే, మనం PL_1, PL_2, PM, PL_3, PL_4 మొదలైన అనంతమైన అనేక రేఖాఖండాలను పొందుతారు. వీటిలో ఏది P నుండి AB కి దూరం అగును? మీరు కాసేపు ఆలోచించి, సమాధానం పొందవచ్చు. ఈ రేఖాఖండాలలో, పటం. 9.8లో చూపబడిన, P నుండి AB కు గీచిన లంబం PM కనిష్టంగా ఉంటుంది. గణితంలో, ఈ అతి తక్కువ పొడవు PM ని **P నుండి AB యొక్క దూరం**గా మనం నిర్వచిస్తాం. కాబట్టి మీరు ఇలా చెప్పవచ్చు:



పటం. 9.8

ఒక బిందువు నుండి ఒక రేఖకు లంబంగా ఉండే పొడవును ఆ బిందువు నుండి రేఖకు గల దూరం అని అంటారు.

ఒకవేళ బిందువు రేఖపై ఉన్నట్లయితే, బిందువు నుండి రేఖ యొక్క దూరం సున్నా అని గమనించండి.

ఒక వృత్తం అసంఖ్యాకంగా జ్యాలను కలిగి ఉంటుంది. ఒక వృత్తానికి జ్యాలను గీయడం ద్వారా, పొడవైన జ్యా చిన్న జ్యా కంటే కేంద్రానికి దగ్గరగా ఉండటాన్ని మీరు గమనించవచ్చు. ఒక వృత్తానికి వివిధ పొడవుల గల అనేక జ్యాలను గీయడం ద్వారా మరియు కేంద్రం నుండి వాటి దూరాలను కొలవడం ద్వారా మీరు దీనిని గమనించవచ్చు. కేంద్రం నుంచి అతి పొడవైన జ్యా

longest chord from the centre? Since the centre lies on it, the distance is zero. Do you think that there is some relationship between the length of chords and their distances from the centre? Let us see if this is so.



Fig. 9.9

Activity : Draw a circle of any radius on a tracing paper. Draw two equal chords AB and CD of it and also the perpendiculars OM and ON on them from the centre O. Fold the figure so that D falls on B and C falls on A [see Fig.9.9 (i)]. You may observe that O lies on the crease and N falls on M. Therefore, OM = ON. Repeat the activity by drawing congruent circles with centres O and O′ and taking equal chords AB and CD one on each. Draw perpendiculars OM and O′N on them [see Fig. 9.9(ii)]. Cut one circular disc and put it on the other so that AB coincides with CD. Then you will find that O coincides with O′ and M coincides with N. In this way you verified the following:

Theorem 9.5 : *Equal chords of a circle* (*or of congruent circles*) *are equidistant from the centre* (*or centres*).

Next, it will be seen whether the converse of this theorem is true or not. For this, draw a circle with centre O. From the centre O, draw two line segments OL and OM of equal length and lying inside the circle [see Fig. 9.10(i)]. Then draw chords PQ and RS of the circle perpendicular to OL and OM respectively [see Fig 9.10(ii)]. Measure the lengths of PQ and RS. Are these different? No, both are equal. Repeat the activity for more equal line segments and drawing the chords perpendicular to them. This verifies the converse of the Theorem 9.5 which is stated as follows:

అయిన వ్యాసం యొక్క దూరం ఎంత? కేంద్రం దానిపై ఉంటుంది కనుక, దూరం సున్నా. జ్యాల పొడవుకు మరియు కేంద్రం నుండి వాటికి గల దూరాలకు మధ్య ఏదైనా సంబంధం ఉందని మీరు భావిస్తున్నారా? ఇది నిజమో కాదో, మనం చూద్దాం.



పటం. 9.9

కృత్యం : ఒక పారదర్శక కాగితం మీద ఏదైనా వ్యాసార్థం కలిగిన వృత్తాన్ని గీయండి. దానిలో AB మరియు CD అనే రెండు సమాన పొడవు గల జ్యాలను గీయండి మరియు కేంద్రం O నుంచి ఆ జ్యాలకు OM మరియు ON అనే లంబాలను గీయండి. B మీద D మరియు A మీద C పడేవిధంగా పటాన్ని మడవండి [పటం 9.9(i) ని చూడండి]. O మడతపెట్టగా ఏర్పడిన గీతపై O మరియు N, M ఉండటాన్ని మీరు గమనించవచ్చు. అందువల్ల, OM = ON. O మరియు O′ కేంద్రాలతో సర్వసమాన వృత్తాలను గీయడం ద్వారా మరియు ఒక్కోదానిపై ఒక్కో సమాన జ్యా AB మరియు CDలను తీసుకోవడం ద్వారా కృత్యాన్ని పునరావృతం చేయండి. వాటిపై OM మరియు ON అనే లంబాలను గీయండి [పటం 9.9(ii)ని చూడండి]. ఒక వృత్తాకార డిస్క్ ని కత్తిరించండి మరియు AB అనేది CD తో ఏకీభవించేలా దానిని మరొకదానిపై ఉంచండి. అప్పుడు O అనేది O′ తో ఏకీభవిస్తుందని మరియు M అనేది Nతో ఏకీభవిస్తుందని మీరు కనుగొంటారు. ఈ విధంగా మీరు దిగువ పేర్కొన్నవాటిని సరిచూస్తారు:

సిద్ధాంతం 9.5 : *వృత్తం (లేదా సర్వసమాన వృత్తాలు) యొక్క సర్వసమాన జ్యాలు కేంద్రం (లేదా కేంద్రాలు) నుండి సమాన దూరంలో ఉంటాయి.*

తర్వాతఈ సిద్ధాంతం యొక్క విపర్యయం సత్యమా, కాదా అనేది చూడబడుతుంది. దీని కొరకు, O కేంద్రంతో ఒక వృత్తాన్ని గీయండి. O కేంద్రం నుండి, సమాన పొడవు కలిగిన OL మరియు OM అనే రెండు రేఖాఖండాలను గీయండి మరియు వృత్తం లోపల ఉంచండి [పటం 9.10(i)ని చూడండి]. తరువాత వృత్త జ్యాలు PQ మరియు RS లను వరసగా OL మరియు OM లకు లంబంగా గీయండి [పటం 9.10(ii)ని చూడండి]. PQ మరియు RS యొక్క పొడవులను లెక్కించండి. ఇవి వేర్వేరుగా ఉన్నాయా? లేదు, రెండూ సమానమే. సమాన రేఖాఖండాలు తీసుకొని వాటికి లంబంగా జ్యాలు గీచి కృత్యాన్ని పునరావృతం చేయండి. ఇది ఈ క్రింది విధంగా పేర్కొనబడిన సిద్ధాంతము 9.5 యొక్క విపర్యయాన్ని ధృవీకరిస్తుంది:



Fig. 9.10

Theorem 9.6 : *Chords equidistant from the centre of a circle are equal in length.*

We now take an example to illustrate the use of the above results:

Example 1 : If two intersecting chords of a circle make equal angles with the diameter passing through their point of intersection, prove that the chords are equal.



Fig. 9.11

Solution : Given that AB and CD are two chords of a circle, with centre O intersecting at a point E. PQ is a diameter through E, such that $\angle$AEQ = $\angle$DEQ (see Fig.9.11). You have to prove that AB = CD. Draw perpendiculars OL and OM on chords AB and CD, respectively. Now

$\angle$ LOE = 180° – 90° – $\angle$ LEO = 90° – $\angle$ LEO

(Angle sum property of a triangle)

= 90° – $\angle$ AEQ = 90° – $\angle$ DEQ

= 90° – $\angle$ MEO = $\angle$ MOE

In triangles OLE and OME,

	$\angle$ LEO = $\angle$ MEO	(Why ?)
	$\angle$ LOE = $\angle$ MOE	(Proved above)
	EO = EO	(Common)
Therefore,	Δ OLE $\cong$ Δ OME	(Why ?)
This gives	OL = OM	(CPCT)
So,	AB = CD	(Why ?)



పటం. 9.10

సిద్ధాంతం 9.6 : *వృత్త కేంద్రం నుండి సమాన దూరంలో ఉన్న జ్యా పొడవులు సమానంగా ఉంటాయి.*

పై ఫలితాల యొక్క ఉపయోగాన్ని వివరించడానికి మనం ఇక్కడ ఒక ఉదాహరణను తీసుకుందాం:

ఉదాహరణ 1 : ఒక వృత్తంలో ఖండించుకున్న రెండు జ్యాలు, వాటి ఖండన బిందువు ద్వారా ప్రయాణించే వ్యాసంతో సమాన కోణాలను చేస్తే, ఆ జ్యాల పొడవులు సమానంగా ఉంటాయని నిరూపించండి.



పటం. 9.11

సాధన : దత్తాంశం ప్రకారం, O కేంద్రంగా గల వృత్తం యొక్క రెండు జ్యాలు AB, CD లు E బిందువు వద్ద ఖండించుకొంటున్నాయి. $\angle AEQ = \angle DEQ$ అయ్యేటట్లు PQ అనేది E గుండా పోయే వ్యాసం (పటం 9.11 చూడండి). మీరు AB = CD అని రుజువు చేయాలి. వరుసగా AB మరియు CD జ్యాలపై OL మరియు OM అనే లంబాలను గీయండి. ఇప్పుడు

$\angle LOE = 180° - 90° - \angle LEO = 90° - \angle LEO$

(త్రిభుజం కోణాల ధర్మం)

$= 90° - \angle AEQ = 90° - \angle DEQ$

$= 90° - \angle MEO = \angle MOE$

OLE, OME త్రిభుజాలలో,

	$\angle LEO = \angle MEO$	(ఎందుకు?)
	$\angle LOE = \angle MOE$	(పైన రుజువు చేయబడింది)
	$EO = EO$	(ఉమ్మడి)
కాబట్టి,	$\Delta OLE \cong \Delta OME$	(ఎందుకు?)
దీని నుండి,	$OL = OM$	(CPCT)
కావున,	$AB = CD$	(ఎందుకు ?)

EXERCISE 9.2

1. Two circles of radii 5 cm and 3 cm intersect at two points and the distance between their centres is 4 cm. Find the length of the common chord.
2. If two equal chords of a circle intersect within the circle, prove that the segments of one chord are equal to corresponding segments of the other chord.
3. If two equal chords of a circle intersect within the circle, prove that the line joining the point of intersection to the centre makes equal angles with the chords.
4. If a line intersects two concentric circles (circles with the same centre) with centre O at A, B, C and D, prove that AB = CD (see Fig. 9.12).



Fig. 9.12

5. Three girls Reshma, Salma and Mandip are playing a game by standing on a circle of radius 5m drawn in a park. Reshma throws a ball to Salma, Salma to Mandip, Mandip to Reshma. If the distance between Reshma and Salma and between Salma and Mandip is 6m each, what is the distance between Reshma and Mandip?
6. A circular park of radius 20m is situated in a colony. Three boys Ankur, Syed and David are sitting at equal distance on its boundary each having a toy telephone in his hands to talk each other. Find the length of the string of each phone.

9.4 Angle Subtended by an Arc of a Circle

You have seen that the end points of a chord other than diameter of a circle cuts it into two arcs – one major and other minor. If you take two equal chords, what can you say about the size of arcs? Is one arc made by first chord equal to the corresponding arc made by another chord? In fact, they are more than just equal in length. They are congruent in the sense that if one arc is put on the other, without bending or twisting, one superimposes the other completely.

You can verify this fact by cutting the arc, corresponding to the chord CD from the circle along CD and put it on the corresponding arc made by equal chord AB. You will find that the arc CD superimpose the arc AB completely (see Fig. 9.13). This shows that equal chords make congruent arcs and conversely congruent arcs make equal chords of a circle. You can state it as follows:



Fig. 9.13

If two chords of a circle are equal, then their corresponding arcs are congruent and conversely, if two arcs are congruent, then their corresponding chords are equal.

అభ్యాసం 9.2

1. 5 సెం.మీ. మరియు 3 సెం.మీ. వ్యాసార్థం కలిగిన రెండు వృత్తాలు రెండు బిందువుల వద్ద ఖండించుకుంటాయి మరియు వాటి కేంద్రాల మధ్య దూరం 4 సెం.మీ. ఉమ్మడి జ్యా పొడవును కనుగొనండి.

2. వృత్తం యొక్క రెండు సమాన జ్యాలు వృత్తం లోపల ఖండించుకున్నట్లయితే, ఒక జ్యా యొక్క ఖండాలు మరో జ్యా యొక్క సంబంధిత ఖండితాలకు సమానమని రుజువు చేయండి.

3. ఒక వృత్తం యొక్క రెండు సమాన జ్యాలు వృత్తం లోపల ఖండించుకున్నట్లయితే, ఖండన బిందువును కేంద్రానికి కలిపే రేఖ, జ్యాలతో సమాన కోణాలను ఏర్పరుస్తుందని రుజువు చేయండి.

4. ఒక రేఖ O కేంద్రంగా గల రెండు ఏకకేంద్ర వృత్తాలను (ఒకే కేంద్రం కల్గిన వృత్తాలు) A, B, C మరియు D వద్ద ఖండించినట్లయితే, AB = CD అని రుజువు చేయండి (పటం 9.12 చూడండి).



పటం. 9.12

5. రేష్మా, సల్మా మరియు మన్‌దీప్ అనే ముగ్గురు అమ్మాయిలు ఒక పార్కులో 5 మీ. వ్యాసార్థం తో గీసిన వృత్తంపై నిలబడి ఒక ఆట ఆడుతున్నారు. రేష్మా ఒక బంతిని సల్మాకు, సల్మా మన్‌దీప్‌కు, మన్‌దీప్ రేష్మాకు విసురుతుంది. ఒకవేళ రేష్మా మరియు సల్మాల మధ్య మరియు సల్మా మరియు మన్‌దీప్‌ల మధ్య దూరం 6 మీ. అయితే, రేష్మా మరియు మన్‌దీప్‌ల మధ్య దూరం ఎంత?

6. 20 మీటర్ల వ్యాసార్థం కలిగిన వృత్తాకార పార్కు ఒక కాలనీలో ఉంది. అంకుర్, సయ్యద్ మరియు డేవిడ్ అనే ముగ్గురు బాలురు దాని సరిహద్దుపై సమాన దూరంలో కూర్చున్నారు. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి వారి చేతుల్లో ఒక బొమ్మ టెలిఫోన్ ఉంది. ప్రతి ఫోన్ వైర్ యొక్క పొడవును కనుగొనండి.

9.4 వృత్తంలో వృత్త చాపం ఏర్పరచే కోణం

ఒక వృత్తంలో వ్యాసం కాకుండా ఏదైనా జ్యా యొక్క అంత్య బిందువులు వృత్తాన్ని రెండు చాపాలుగా అనగా – అధిక చాపం మరియు మరొకటి అల్ప చాపాలుగా విభజిస్తుందని మీరు గమనించి ఉంటారు. ఒకవేళ మీరు రెండు సమాన పొడవు గల జ్యాలను తీసుకొనిన, అపుడు ఆ జ్యాలు ఏర్పరచు చాపాల పొడవులు గురించి ఏమి చెప్పగలరు? మొదటి జ్యా ఏర్పరచిన ఒక చాపం పొడవు రెండవ జ్యా ఏర్పరచిన, దాని అనురూప చాపం పొడవుకు సమానమా? వాస్తవానికి, అవి రెండూ సమాన పొడవును కలిగి ఉంటాయి. అవి సర్వసమానం అనగా వంచడం లేదా మెలితిప్పడం చేయకుండా, అవి ఒక దానిపై ఒకటి అమర్చినా అవి ఒక దానితో మరొకటి పూర్తిగా ఏకీభవించును.

ఈ విషయాన్ని మీరు ఈ క్రింది పద్ధతి ద్వారా సరిచూడవచ్చును. CD జ్యా కి అనుగుణంగా ఉన్న చాపాన్ని వృత్తం నుండి కత్తిరించి దీనిని AB జ్యా కి అనుగుణంగా ఉన్న చాపంపై ఉంచండి. చాపం CD, చాపంAB తో పూర్తిగా ఏకీభవించును. (పటం 9.13 చూడండి). దీనిని బట్టి సమాన జ్యాలు సర్వసమాన చాపాలను ఏర్పరుస్తాయని మరియు దీనికి విపర్యంగా సర్వసమాన చాపాలు సమాన పొడవు గల జ్యాలను ఏర్పరుస్తాయని నిర్ధారించవచ్చు. దీనిని మీరు ఈ క్రింది విధంగా చెప్పవచ్చు:



పటం. 9.13

ఒక వృత్తం లో రెండు జ్యాలు సమానమైన వాటి అనురూప చాపాలు సర్వసమానాలు మరియు దీనికి విపర్యయంగా, ఒక వృత్తంలో రెండు చాపాలు సర్వసమానాలైన, వాటి అనురూప జ్యాలు సమానం.

Also the angle subtended by an arc at the centre is defined to be angle subtended by the corresponding chord at the centre in the sense that the minor arc subtends the angle and the major arc subtends the reflex angle. Therefore, in Fig 9.14, the angle subtended by the minor arc PQ at O is ∠POQ and the angle subtended by the major arc PQ at O is reflex angle POQ.



Fig. 9.14

In view of the property above and Theorem 9.1, the following result is true:

Congruent arcs (or equal arcs) of a circle subtend equal angles at the centre.

Therefore, the angle subtended by a chord of a circle at its centre is equal to the angle subtended by the corresponding (minor) arc at the centre. The following theorem gives the relationship between the angles subtended by an arc at the centre and at a point on the circle.

Theorem 9.7 : *The angle subtended by an arc at the centre is double the angle subtended by it at any point on the remaining part of the circle.*

Proof : Given an arc PQ of a circle subtending angles POQ at the centre O and PAQ at a point A on the remaining part of the circle. We need to prove that ∠ POQ = 2 ∠ PAQ.



Fig. 9.15

Consider the three different cases as given in Fig. 9.15. In (i), arc PQ is minor; in (ii), arc PQ is a semicircle and in (iii), arc PQ is major.

Let us begin by joining AO and extending it to a point B.

In all the cases,

$$\angle BOQ = \angle OAQ + \angle AQO$$

because an exterior angle of a triangle is equal to the sum of the two interior opposite angles.

ఒక చాపం వృత్తకేంద్రం వద్ద చేయు కోణాన్ని దాని అనురూప జ్యా కేంద్రం వద్ద ఏర్పరచు కోణంగా నిర్వచించారు. అనగా అల్ప చాపం ఏర్పరచు కోణానికి పరావర్తన కోణమును అధిక చాపం ఏర్పరచును. కాబట్టి పటం 9.14లో అల్ప చాపం PQ కేంద్రం O వద్ద ఏర్పరచు కోణం $\angle POQ$ మరియు అధిక చాపం PQ కేంద్రం O వద్ద ఏర్పరచు కోణం పరావర్తన కోణం POQ.



పటం. 9.14

పై ధర్మం మరియు సిద్ధాంతం 9.1 అనుసరించి క్రింది ఫలితం సత్యం:

వృత్తం యొక్క సర్వ సమాన చాపాలు (లేదా సమాన చాపాలు) కేంద్రం వద్ద సమాన కోణాలను ఏర్పరుస్తాయి.

అందువల్ల, ఒక వృత్త జ్యా దాని కేంద్రం వద్ద చేయు కోణం, కేంద్రం వద్ద అనురూప (అల్ప) చాపం చేయు కోణానికి సమానం. ఒక చాపము వృత్త కేంద్రం వద్ద ఏర్పరచే కోణం, అదే చాపం మిగిలిన వృత్తం పై ఏదేని బిందువు వద్ద ఏర్పరచే కోణాల మధ్య సంబంధాన్ని క్రింది సిద్ధాంతం తెలియజేస్తుంది.

సిద్ధాంతం 9.7 : *ఒక చాపం వృత్త కేంద్రం వద్ద చేయు కోణం, ఆ చాపం వృత్తంపై ఏదేని బిందువు వద్ద ఏర్పరచే కోణానికి రెట్టింపు ఉంటుంది.*

నిరూపణ : చాపం PQ, కేంద్రం O వద్ద $\angle POQ$ మరియు మిగిలిన వృత్తం పై బిందువు A వద్ద $\angle PAQ$ అనే కోణాలను చేయుచున్నది. మనం $\angle POQ = 2\angle PAQ$ అని నిరూపించాలి.



పటం. 9.15

పటం 9.15. లో ఇచ్చిన మూడు సందర్భాలను పరిగణనలోకి తీసుకుందాం. (i) లో PQ ఒక అల్ప చాపం (ii) లో చాపం PQ అర్ధవృత్తం (iii) లో PQ ఒక అధిక చాపం.

A బిందువును O కు కలిపి B బిందువు వరకు పొడిగించడం ద్వారా నిరూపణను మనం మొదలుపెడదాం.

అన్ని సందర్భాల్లో,

$$\angle BOQ = \angle OAQ + \angle AQO$$

ఎందుకంటే ఒక త్రిభుజ బాహ్య కోణం అంతరాభిముఖ కోణాల మొత్తానికి సమానం.

Also in Δ OAQ,

$$OA = OQ \quad \text{(Radii of a circle)}$$

Therefore, $\angle OAQ = \angle OQA$ (Theorem 7.5)

This gives $\angle BOQ = 2 \angle OAQ$ (1)

Similarly, $\angle BOP = 2 \angle OAP$ (2)

From (1) and (2), $\angle BOP + \angle BOQ = 2(\angle OAP + \angle OAQ)$

This is the same as $\angle POQ = 2 \angle PAQ$ (3)

For the case (iii), where PQ is the major arc, (3) is replaced by

$$\text{reflex angle POQ} = 2 \angle PAQ$$

Remark : Suppose we join points P and Q and form a chord PQ in the above figures. Then $\angle PAQ$ is also called the angle formed in the segment PAQP.

In Theorem 9.7, A can be any point on the remaining part of the circle. So if you take any other point C on the remaining part of the circle (see Fig. 9.16), you have



Fig. 9.16

$$\angle POQ = 2 \angle PCQ = 2 \angle PAQ$$

Therefore, $\angle PCQ = \angle PAQ$.

This proves the following:

Theorem 9.8 : *Angles in the same segment of a circle are equal.*

Again let us discuss the case (ii) of Theorem 10.8 separately. Here $\angle PAQ$ is an angle in the segment, which is a semicircle. Also, $\angle PAQ = \frac{1}{2} \angle POQ = \frac{1}{2} \times 180° = 90°$. If you take any other point C on the semicircle, again you get that

$$\angle PCQ = 90°$$

Therefore, you find another property of the circle as:

Angle in a semicircle is a right angle.

The converse of Theorem 9.8 is also true. It can be stated as:

Theorem 9.9 : *If a line segment joining two points subtends equal angles at two other points lying on the same side of the line containing the line segment, the four points lie on a circle* (*i.e. they are concyclic*).

Δ OAQ లో కూడా,

$$OA = OQ \qquad \text{(వృత్త వ్యాసార్ధాలు)}$$

కాబట్టి, $\angle OAQ = \angle OQA$ (సిద్ధాంతం 7.5)

$\Rightarrow$ $\angle BOQ = 2\angle OAQ$ (1)

అదేవిధంగా, $\angle BOP = 2\angle OAP$ (2)

(1) మరియు (2)ల నుండి, $\angle BOP + \angle BOQ = 2(\angle OAP + \angle OAQ)$

అనగా, $\angle POQ = 2\angle PAQ$ (3)

సందర్భం (iii) లో, PQ అనేది అధిక చాపం కావున సమీకరణం (3)

పరావర్తనం కోణం $\angle POQ = 2\angle PAQ$ గా మార్చబడుతుంది.



పటం. 9.16

సూచన : పై పటాలలో మనం P మరియు Q బిందువులను కలిపి, ఒక జ్యా PQని ఏర్పరిచామనుకుందాం. అప్పుడు $\angle PAQ$ ని PAQP వృత్త ఖండం లో ఏర్పడిన కోణం అని కూడా అంటారు.

సిద్ధాంతం 9.7లో, A అనేది వృత్తం యొక్క మిగిలిన భాగంపై ఏదైనా బిందువు కావచ్చు. కాబట్టి వృత్తం యొక్క మిగిలిన భాగంలో మీరు ఏదైనా ఇతర బిందువు Cని తీసుకున్నట్లయితే (పటం 9.16 చూడండి.), మీకు

$$\angle POQ = 2\angle PCQ = 2\angle PAQ$$

కావున, $\angle PCQ = \angle PAQ$.

ఇది ఈ క్రింది దానిని రుజువు చేస్తుంది:

సిద్ధాంతం 9.8 : *ఒకే వృత్తఖండంలోని కోణాలు సమానం.*

మళ్ళీ మనం సిద్ధాంతం 9.7 యొక్క సందర్భం (ii) ను విడిగా చర్చిద్దాం. ఇక్కడ $\angle PAQ$ అనేది వృత్తఖండం లోని ఒక కోణం, ఇది ఒక అర్ధవృత్తం. అలాగే, $\angle PAQ = \frac{1}{2}\angle POQ = \frac{1}{2}\times 180° = 90°$. అర్ధవృత్తంపై ఏదైనా ఇతర బిందువు C ను తీసుకున్నట్లయితే, మరల మీరు

$\angle PCQ = 90°$ ను పొందుతారు.

కాబట్టి, వృత్తం యొక్క మరో ధర్మాన్ని మీరు తెలుసుకుంటారు:

అర్ధవృత్తంలోని కోణం లంబకోణం.

సిద్ధాంతం 9.8 యొక్క విపర్యయం కూడా సత్యం. దీనిని ఇలా పేర్కొనవచ్చు:

సిద్ధాంతం 9.9 : *రెండు బిందువులను కలిపే రేఖాఖండం, ఆ రేఖాఖండానికి ఒకే వైపున గల ఏవేని రెండు వేర్వేరు బిందువుల వద్ద ఏర్పరచు కోణాలు సమానం అయితే, ఆ నాలుగు బిందువులు ఒకే వృత్తం పై ఉంటాయి (అనగా అవి చక్రీయాలు).*

You can see the truth of this result as follows:

In Fig. 9.17, AB is a line segment, which subtends equal angles at two points C and D. That is

$$\angle ACB = \angle ADB$$

To show that the points A, B, C and D lie on a circle let us draw a circle through the points A, C and B. Suppose it does not pass through the point D. Then it will intersect AD (or extended AD) at a point, say E (or E′).



Fig. 9.17

If points A, C, E and B lie on a circle,

$$\angle ACB = \angle AEB \qquad \text{(Why?)}$$

But it is given that $\angle ACB = \angle ADB$.

Therefore, $\angle AEB = \angle ADB$.

This is not possible unless E coincides with D. (Why?)

Similarly, E′ should also coincide with D.

9.5 Cyclic Quadrilaterals



Fig. 9.18

A quadrilateral ABCD is called *cyclic* if all the four vertices of it lie on a circle (see Fig 9.18). You will find a peculiar property in such quadrilaterals. Draw several cyclic quadrilaterals of different sides and name each of these as ABCD. (This can be done by drawing several circles of different radii and taking four points on each of them.) Measure the opposite angles and write your observations in the following table.

S.No. of Quadrilateral	$\angle A$	$\angle B$	$\angle C$	$\angle D$	$\angle A + \angle C$	$\angle B + \angle D$
1.						
2.						
3.						
4.						
5.						
6.						

What do you infer from the table?

ఈ ఫలితం యొక్క సత్యాన్ని మీరు ఈ క్రింది విధంగా చూడవచ్చు:

పటం 9.17లో, AB ఒక రేఖాఖండం C మరియు D అనే రెండు బిందువుల వద్ద సమాన కోణాలను చేస్తుంది. అనగా

$$\angle ACB = \angle ADB$$

A, B, C మరియు D అనే బిందువులు ఒక వృత్తం మీద ఉన్నాయని నిరూపించుటకు A, C మరియు B బిందువుల గుండా పోయే ఒక వృత్తాన్ని గీద్దాం. అది D బిందువు గుండా వెళ్ళలేదనుకోండి. అప్పుడు అది AD (లేదా పొడిగించిన AD)ని ఒక బిందువు వద్ద ఖండిస్తుంది, ఉదాహరణకు E (లేదా E′) అనుకోండి.



పటం. 9.17

A, C, E మరియు B బిందువులు ఒక వృత్తం మీద ఉన్నట్లయితే,

$$\angle ACB = \angle AEB \quad \text{(ఎందుకు?)}$$

కానీ, దత్తాంశము ప్రకారం $\angle ACB = \angle ADB$.

అందువల్ల, $\angle AEB = \angle ADB$.

ఇది E మరియు D లు ఏకీభవించకపోతే సాధ్యం కాదు. (ఎందుకు?)

అదేవిధంగా, E′ కూడా D తో ఏకీభవించాలి.

9.5 చక్రీయ చతుర్భుజాలు

ABCD అనే చతుర్భుజం యొక్క నాలుగు శీర్షాలు ఒకే వృత్తం మీద ఉన్నట్లయితే దానిని చక్రీయ చతుర్భుజం అని అంటారు(పటం 9.18 చూడండి). అటువంటి చతుర్భుజంలో మీరు ఒక ప్రత్యేకమైన ధర్మాన్ని కనుగొంటారు. వేర్వేరు భుజాల గల అనేక చక్రీయ చతుర్భుజాలను గీసి ప్రతిదానికీ ABCD అని పేరు పెట్టండి. (వేర్వేరు వ్యాసార్ధాలతో అనేక వృత్తాలను గీసి ప్రతిదానిపై నాలుగు బిందువులను తీసుకోవడం ద్వారా దీనిని చేయవచ్చు.) ఎదురెదురు కోణాలను కొలిచి మీ పరిశీలనలను ఈ క్రింది పట్టికలో రాయండి.



పటం. 9.18

చతుర్భుజం యొక్క సంఖ్య	$\angle A$	$\angle B$	$\angle C$	$\angle D$	$\angle A+\angle C$	$\angle B+\angle D$
1.						
2.						
3.						
4.						
5.						
6.						

పట్టిక నుండి మీరు ఏమి నిర్ణయిస్తారు?

You find that $\angle A + \angle C = 180°$ and $\angle B + \angle D = 180°$, neglecting the error in measurements. This verifies the following:

Theorem 9.10 : *The sum of either pair of opposite angles of a cyclic quadrilateral is* 180º.

In fact, the converse of this theorem, which is stated below is also true.

Theorem 9.11 : *If the sum of a pair of opposite angles of a quadrilateral is* 180º, *the quadrilateral is cyclic.*

You can see the truth of this theorem by following a method similar to the method adopted for Theorem 9.9.

Example 2 : In Fig. 9.19, AB is a diameter of the circle, CD is a chord equal to the radius of the circle. AC and BD when extended intersect at a point E. Prove that $\angle$ AEB = 60°.

Solution : Join OC, OD and BC.

Triangle ODC is equilateral (Why?)

Therefore, $\angle$ COD = 60°

Now, $\angle \text{CBD} = \frac{1}{2} \angle \text{COD}$ (Theorem 9.7)

This gives $\angle$ CBD = 30°

Again, $\angle$ ACB = 90° (Why ?)

So, $\angle$ BCE = 180° – $\angle$ ACB = 90°

Which gives $\angle$ CEB = 90° – 30° = 60°, i.e., $\angle$ AEB = 60°



Fig. 9.19

Example 3 : In Fig 9.20, ABCD is a cyclic quadrilateral in which AC and BD are its diagonals. If $\angle$ DBC = 55° and $\angle$ BAC = 45°, find $\angle$ BCD.

Solution : $\angle$ CAD = $\angle$ DBC = 55°

(Angles in the same segment)

Therefore, $\angle$ DAB = $\angle$ CAD + $\angle$ BAC

= 55° + 45° = 100°

But $\angle$ DAB + $\angle$ BCD = 180°

(Opposite angles of a cyclic quadrilateral)

So, $\angle$ BCD = 180° – 100° = 80°



Fig. 9.20

కొలతల్లోని చిన్న చిన్న దోషాలను విస్మరిస్తే $\angle A + \angle C = 180°$ మరియు $\angle B + \angle D = 180°$ అని మీరు కనుగొన్నారు. ఇది క్రింది వానిని ధృవీకరిస్తుంది:

సిద్ధాంతం 9.10 : *ఒక చక్రీయ చతుర్భుజంలోని ప్రతిజత అభిముఖ కోణాల మొత్తం 180°.*

వాస్తవానికి, క్రింద పేర్కొన్న సిద్ధాంతం యొక్క విపర్యయం కూడా సత్యమే.

సిద్ధాంతం 9.11 : *ఒక చతుర్భుజంలో ఒక జత ఎదుటి కోణాల మొత్తం180° అయితే, అది చక్రీయ చతుర్భుజం.*

సిద్ధాంతం 9.9 కోసం ఉపయోగించిన పద్ధతినే ఉపయోగించడం ద్వారా మీరు ఈ సిద్ధాంతం యొక్క సత్యంను కూడా చూడవచ్చు.

ఉదాహరణ 2 : పటం 9.19లో, వృత్త వ్యాసం AB. వృత్త వ్యాసార్ధానికి సమానమైన జ్యా CD. AC మరియు BD లు పొడిగించబడినప్పుడు బిందువు E వద్ద ఖండించుకున్నాయి. $\angle AEB = 60°$ అని నిరూపించండి.

సాధన : OC, OD మరియు BC లను కలపండి.

త్రిభుజం ODC అనేది సమబాహు త్రిభుజం (ఎందుకు?)

అందువల్ల, $\angle COD = 60°$

ఇప్పుడు, $\angle CBD = \frac{1}{2} \angle COD$ (సిద్ధాంతం 9.7)

$\Rightarrow \angle CBD = 30°$

మరల, $\angle ACB = 90°$ (ఎందుకు ?)

కాబట్టి, $\angle BCE = 180° - \angle ACB = 90°$

$\Rightarrow \angle CEB = 90° - 30° = 60°$, అనగా $\angle AEB = 60°$



పటం. 9.19

ఉదాహరణ 3 : పటం 9.20 లో, ABCD అనునది AC మరియు BD లు కర్ణాలుగా గల ఒక చక్రీయ చతుర్భుజం. $\angle DBC = 55°$ మరియు $\angle BAC = 45°$ అయితే $\angle BCD$ ను కనుగొనండి.

సాధన : $\angle CAD = \angle DBC = 55°$

(ఒకే వృత్త ఖండంలోని కోణాలు)

కాబట్టి, $\angle DAB = \angle CAD + \angle BAC$

$= 55° + 45° = 100°$

కానీ $\angle DAB + \angle BCD = 180°$

(చక్రీయ చతుర్భుజం యొక్క ఎదుటి కోణాలు)

అందువల్ల, $\angle BCD = 180° - 100° = 80°$



పటం. 9.20

Example 4 : Two circles intersect at two points A and B. AD and AC are diameters to the two circles (see Fig. 9.21). Prove that B lies on the line segment DC.



Fig. 9.21

Solution : Join AB.

$$\angle ABD = 90° \text{(Angle in a semicircle)}$$

$$\angle ABC = 90° \text{(Angle in a semicircle)}$$

So, $\angle ABD + \angle ABC = 90° + 90° = 180°$

Therefore, DBC is a line. That is B lies on the line segment DC.

Example 5 : Prove that the quadrilateral formed (if possible) by the internal angle bisectors of any quadrilateral is cyclic.



Fig. 9.22

Solution : In Fig. 9.22, ABCD is a quadrilateral in which the angle bisectors AH, BF, CF and DH of internal angles A, B, C and D respectively form a quadrilateral EFGH.

Now, $\angle FEH = \angle AEB = 180° - \angle EAB - \angle EBA$ (Why ?)

$$= 180° - \frac{1}{2}(\angle A + \angle B)$$

and $\angle FGH = \angle CGD = 180° - \angle GCD - \angle GDC$ (Why ?)

$$= 180° - \frac{1}{2}(\angle C + \angle D)$$

Therefore, $\angle FEH + \angle FGH = 180° - \frac{1}{2}(\angle A + \angle B) + 180° - \frac{1}{2}(\angle C + \angle D)$

$$= 360° - \frac{1}{2}(\angle A + \angle B + \angle C + \angle D) = 360° - \frac{1}{2} \times 360°$$

$$= 360° - 180° = 180°$$

Therefore, by Theorem 9.11, the quadrilateral EFGH is cyclic.

EXERCISE 9.3



Fig. 9.23

1. In Fig. 9.23, A,B and C are three points on a circle with centre O such that $\angle BOC = 30°$ and $\angle AOB = 60°$. If D is a point on the circle other than the arc ABC, find $\angle ADC$.

ఉదాహరణ 4: రెండు వృత్తాలు A మరియు B అనే రెండు బిందువుల వద్ద ఖండించుకున్నాయి. AD మరియు AC అనేవి రెండు వృత్తాలకు వ్యాసాలు (పటం 9.21 చూడండి). B అనునది రేఖాఖండం DC పై ఉంటుందని నిరూపించండి.



పటం. 9.21

సాధన : A, B లను కలపండి.

$\angle ABD = 90°$ (అర్థవృత్తంలోని కోణం)

$\angle ABC = 90°$ (అర్థవృత్తంలో కోణం)

కావున, $\angle ABD + \angle ABC = 90° + 90° = 180°$

అందువలన, DBC అనేది ఒక రేఖాఖండం. అంటే B అనేది DC రేఖాఖండంపై ఉంటుంది.

ఉదాహరణ 5 : ఏదైనా ఒక చతుర్భుజం యొక్క కోణ సమద్విఖండన రేఖల ద్వారా చతుర్భుజం ఏర్పడితే (సాధ్యమైతే) అది చక్రీయం అని నిరూపించండి.



పటం. 9.22

సాధన : పటం 9.22 లో ABCD అనేది ఒక చతుర్భుజం. దీనిలో అంతర కోణాలు A, B, C మరియు D ల కోణ సమద్విఖండన రేఖలు వరసగా AH, BF, CF మరియు DH లు EFGH అనే చతుర్భుజమును ఏర్పరుస్తున్నాయి.

ఇప్పుడు, $\angle FEH = \angle AEB = 180° - \angle EAB - \angle EBA$ (ఎందుకు ?)

$$= 180° - \frac{1}{2}(\angle A + \angle B)$$

మరియు $\angle FGH = \angle CGD = 180° - \angle GCD - \angle GDC$ (ఎందుకు ?)

$$= 180° - \frac{1}{2}(\angle C + \angle D)$$

అందువల్ల, $\angle FEH + \angle FGH = 180° - \frac{1}{2}(\angle A + \angle B) + 180° - \frac{1}{2}(\angle C + \angle D)$

$$= 360° - \frac{1}{2}(\angle A + \angle B + \angle C + \angle D) = 360° - \frac{1}{2} \times 360°$$

$$= 360° - 180° = 180°$$

కావున, సిద్ధాంతం 9.11 ద్వారా, చతుర్భుజం EFGH చక్రీయం అగును.

అభ్యాసం 9.3

1. పటం. 9.23లో, $\angle BOC = 30°$ మరియు $\angle AOB = 60°$ అగునట్లు O కేంద్రంగా గల వృత్తం పై A, B మరియు C అనే మూడు బిందువులు ఉన్నాయి. ABC చాపంపై లేని ఏదేని ఒక బిందువు D ఆ వృత్తంపై ఉన్నట్లయితే $\angle ADC$ ని కనుగొనండి.



పటం. 9.23

2. A chord of a circle is equal to the radius of the circle. Find the angle subtended by the chord at a point on the minor arc and also at a point on the major arc.

3. In Fig. 9.24, $\angle$ PQR = 100°, where P, Q and R are points on a circle with centre O. Find $\angle$ OPR.



Fig. 9.24

4. In Fig. 9.25, $\angle$ ABC = 69°, $\angle$ ACB = 31°, find $\angle$ BDC.



Fig. 9.25

5. In Fig. 9.26, A, B, C and D are four points on a circle. AC and BD intersect at a point E such that $\angle$ BEC = 130° and $\angle$ ECD = 20°. Find $\angle$ BAC.



Fig. 9.26

6. ABCD is a cyclic quadrilateral whose diagonals intersect at a point E. If $\angle$ DBC = 70°, $\angle$ BAC is 30°, find $\angle$ BCD. Further, if AB = BC, find $\angle$ ECD.

7. If diagonals of a cyclic quadrilateral are diameters of the circle through the vertices of the quadrilateral, prove that it is a rectangle.

8. If the non-parallel sides of a trapezium are equal, prove that it is cyclic.

2. ఒక వృత్తంలో వ్యాసార్థానికి సమానమైన జ్యా అల్ప చాపంపై ఏదేని బిందువు వద్ద మరియు అధిక చాపంపై ఏదేని ఒక బిందువు వద్ద చేయు కోణాలను కనుగొనండి.

3. పటం 9.24 లో, O కేంద్రంగా గల వృత్తంపై P, Q, R అనే బిందువులు, $\angle PQR = 100°$, అయ్యేటట్లుంటే $\angle OPR$ ను కనుగొనండి.



పటం. 9.24

4. పటం 9.25 లో, $\angle ABC = 69°$, $\angle ACB = 31°$ అయిన $\angle BDC$ కనుగొనండి.



పటం. 9.25

5. పటం 9.26 లో A, B, C, D లు ఒక వృత్తం పై గల నాలుగు బిందువులు. $\angle BEC = 130°$ మరియు $\angle ECD = 20°$ అయ్యే విధంగా AC, BDలు బిందువు E వద్ద ఖండించుకుంటున్నాయి. అయిన $\angle BAC$ ను కనుగొనండి.



పటం. 9.26

6. ABCD ఒక చక్రీయ చతుర్భుజం. దీని కర్ణాలు E బిందువు వద్ద ఖండించుకున్నాయి. $\angle DBC=70°$, $\angle BAC=30°$ అయిన $\angle BCD$ ని కనుగొనండి. ఇంకా $AB = BC$ అయితే $\angle ECD$ ని కనుగొనండి.

7. ఒక చక్రీయ చతుర్భుజం యొక్క కర్ణాలు, ఆ చతుర్భుజం శీర్షాల గుండా పోయే వృత్త వ్యాసాలు అయితే అది దీర్ఘచతురస్రం అని నిరూపించండి.

8. ఒక సమలంబ చతుర్భుజం (ట్రెపీజియం) యొక్క అసమాంతర భుజాలు సమానం అయితే, అది చక్రీయమని నిరూపించండి.

9. Two circles intersect at two points B and C. Through B, two line segments ABD and PBQ are drawn to intersect the circles at A, D and P, Q respectively (see Fig. 9.27). Prove that $\angle$ ACP = $\angle$ QCD.



Fig. 9.27

10. If circles are drawn taking two sides of a triangle as diameters, prove that the point of intersection of these circles lie on the third side.

11. ABC and ADC are two right triangles with common hypotenuse AC. Prove that $\angle$ CAD = $\angle$ CBD.

12. Prove that a cyclic parallelogram is a rectangle.

9.6 Summary

In this chapter, you have studied the following points:

1. A circle is the collection of all points in a plane, which are equidistant from a fixed point in the plane.
2. Equal chords of a circle (or of congruent circles) subtend equal angles at the centre.
3. If the angles subtended by two chords of a circle (or of congruent circles) at the centre (corresponding centres) are equal, the chords are equal.
4. The perpendicular from the centre of a circle to a chord bisects the chord.
5. The line drawn through the centre of a circle to bisect a chord is perpendicular to the chord.
6. Equal chords of a circle (or of congruent circles) are equidistant from the centre (or corresponding centres).
7. Chords equidistant from the centre (or corresponding centres) of a circle (or of congruent circles) are equal.
8. If two arcs of a circle are congruent, then their corresponding chords are equal and conversely if two chords of a circle are equal, then their corresponding arcs (minor, major) are congruent.
9. Congruent arcs of a circle subtend equal angles at the centre.
10. The angle subtended by an arc at the centre is double the angle subtended by it at any point on the remaining part of the circle.
11. Angles in the same segment of a circle are equal.

9. రెండు వృత్తాలు B మరియు C అనే రెండు బిందువుల వద్ద ఖండించుకున్నాయి. ఆ వృత్తాలను A, D మరియు P, Q ల వద్ద వరుసగా ఖండించునట్లు B గుండా, ABD మరియు PBQ రేఖాఖండాలను గీచిన (పటం 9.27 చూడండి) $\angle ACP = \angle QCD$ అని నిరూపించండి.



పటం. 9.27

10. ఒక త్రిభుజం రెండు భుజాలను వ్యాసాలుగా తీసుకొని వృత్తాలు గీచినట్లయితే, ఈ వృత్తాల ఖండన బిందువు మూడవ భుజంపై వుంటుందని నిరూపించండి.

11. ABC మరియు ADC అనేవి ఉమ్మడి కర్ణం ACని కలిగిన రెండు లంబకోణ త్రిభుజాలయితే $\angle CAD = \angle CBD$ అని నిరూపించండి.

12. చక్రీయ సమాంతర చతుర్భుజం దీర్ఘచతురస్రం అగునని నిరూపించండి.

9.6 సారాంశం

ఈ అధ్యాయంలో, మీరు ఈ క్రింది అంశాలను అధ్యయనం చేశారు:

1. ఒక తలంలో ఒక స్థిర బిందువుకు స్థిర దూరంలో గల అదే తలానికి చెందిన బిందువుల సముదాయాన్ని వృత్తం అంటారు.

2. ఒక వృత్తం (సర్వ సమాన వృత్తాల) లోని రెండు జ్యాలు సమానమైతే, అవి కేంద్రం వద్ద ఏర్పరచే కోణాలు సమానం.

3. ఒక వృత్తం (సర్వ సమాన వృత్తాల) లోని జ్యాలు కేంద్రం వద్ద చేసే కోణాలు సమానమైన,ఆ జ్యాలు సమానం.

4. ఒక వృత్త కేంద్రం నుండి ఏదేని జ్యాకు గీచిన లంబం, ఆ జ్యాను సమద్విఖండన చేస్తుంది.

5. వృత్త కేంద్రం నుండి జ్యాను సమద్విఖండన చేస్తూ గీయబడిన రేఖ, ఆ జ్యాకు లంబంగా ఉంటుంది.

6. వృత్తం (లేదా సర్వసమాన వృత్తాల)లో సమాన పొడవులు గల జ్యాలు కేంద్రం (లేదా అనురూప కేంద్రాల) నుండి సమాన దూరంలో ఉంటాయి.

7. సర్వసమాన వృత్తాల కేంద్రానికి అనురూప కేంద్రాలకు సమాన దూరంలో గల జ్యాల పొడవులు సమానం.

8. ఒక వృత్తం యొక్క రెండు చాపాలు సర్వ సమానం అయితే, వాటి సదృశ జ్యాలు సమానం మరియు దీనికి విపర్యయంగా ఒక వృత్తం యొక్క రెండు జ్యాలు సమానం అయితే, వాటి సదృశ చాపాలు (అల్ప, అధిక) సర్వ సమానాలు.

9. వృత్తం యొక్క సర్వసమాన చాపాలు కేంద్రం వద్ద సమాన కోణాలను ఏర్పరుస్తాయి.

10. ఒక చాపం వృత్త కేంద్రం వద్ద ఏర్పరచు కోణం,ఆ చాపం మిగిలిన వృత్తంపై ఏదేని బిందువు వద్ద ఏర్పరచే కోణానికి రెట్టింపు ఉంటుంది.

11. ఒకే వృత్తఖండంలోని కోణాలు సమానం

12. Angle in a semicircle is a right angle.

13. If a line segment joining two points subtends equal angles at two other points lying on the same side of the line containing the line segment, the four points lie on a circle.

14. The sum of either pair of opposite angles of a cyclic quadrilateral is 180^0.

15. If sum of a pair of opposite angles of a quadrilateral is 180^0, the quadrilateral is cyclic.

12. అర్ధవృత్తంలోని కోణం లంబకోణం.

13. రెండు బిందువులను కలిపే రేఖాఖండం ఆ రేఖాఖండాన్ని కలిగియున్న సరళరేఖకు ఒకే వైపున గల రెండు వేర్వేరు బిందువుల వద్ద ఏర్పరచు కోణాలు సమానం అయితే, ఆ నాలుగు బిందువులు ఒకే వృత్తంపై ఉంటాయి.

14. ఒక చక్రీయ చతుర్భుజంలోని ఏ రెండు అభిముఖ కోణాల మొత్తం అయిన 180^0.

15. ఒక చతుర్భుజంలో అభిముఖ కోణాల మొత్తం అయిన 180^0 అయితే, అది ఒక చక్రీయ చతుర్భుజం.

0962CH12

CHAPTER 10

HERON'S FORMULA

10.1 Area of a Triangle — by Heron's Formula

We know that the area of triangle when its height is given, is $\frac{1}{2}$ × base × height. Now suppose that we know the lengths of the sides of a scalene triangle and not the height. Can you still find its area? For instance, you have a triangular park whose sides are 40 m, 32 m, and 24 m. How will you calculate its area? Definitely if you want to apply the formula, you will have to calculate its height. But we do not have a clue to calculate the height. Try doing so. If you are not able to get it, then go to the next section.

8. If the triangle ABC in the Question 7 above is revolved about the side 5 cm, then find the volume of the solid so obtained. Find also the ratio of the volumes of the two solids obtained in Questions 7 and 8.

9. A heap of wheat is in the form of a cone whose diameter is 10.5 m and height is 3 m. Find its volume. The heap is to be covered by canvas to protect it from rain. Find the area of the canvas required.

అందువల్ల, గుడారం యొక్క వక్రతల వైశాల్యం = 550 చ.మీ.

కావున ఇది, $\pi r l = 550$

లేదా, $\frac{22}{7} \times 7 \times l = 550$

లేదా, $l = 3\frac{550}{22}$ మీ. $= 25$ మీ.

ఇప్పుడు, $l^2 = r^2 + h^2$

అందువల్ల $h = \sqrt{l^2 - r^2} = \sqrt{25^2 - 7^2}$ మీ. $= \sqrt{625 - 49}$ మీ. $= \sqrt{576}$ మీ.

$= 24$ మీ.

కావున, శంఖాకారపు గుడారం యొక్క ఘనపరిమాణం $= \frac{1}{3}\pi r^2 h = \frac{1}{3} \times \frac{22}{7} \times 7 \times 7 \times 24$ మీ^{3}. $= 1232$ మీ^{3}.

అభ్యాసం 11.3

మరోవిధంగా పేర్కొనబడనంతవరకు, $\pi = \frac{22}{7}$గా భావించండి.

1. క్రమ వృత్తాకార శంఖువు యొక్క ఘనపరిమాణమును కనుక్కోండి.
(i) వ్యాసార్థం 6 సెం.మీ., ఎత్తు 7సెం.మీ. (ii) వ్యాసార్థం 3.5 సెం.మీ., ఎత్తు 12 సెం.మీ.

2. శంఖాకార పాత్ర యొక్క సామర్థ్యాన్ని లీటర్లలో కనుక్కోండి.
(i) వ్యాసార్థం 7సెం.మీ., ఏటవాలు ఎత్తు 25సెం.మీ. (ii) ఎత్తు 12సెం.మీ., ఏటవాలు ఎత్తు 13సెం.మీ.

3. ఒక శంఖువు యొక్క ఎత్తు 15 సెం.మీ.దాని ఘనపరిమాణం 1570 ఘ.సెం.మీ. అయితే భూవ్యాసార్థం కనుక్కోండి. (π =3.14 ఉపయోగించండి).

4. ఎత్తు 9 సెం.మీ. గల క్రమ వృత్తాకార శంఖువు యొక్క ఘనపరిమాణం 48 π ఘ.సెం.మీ. అయితే దాని భూవ్యాసం కనుక్కోండి.

5. పై వ్యాసం 3.5 మీ. గల శంఖాకారపు గుంట యొక్క లోతు 12 మీ. దాని సామర్థ్యం కిలోలీటర్లలో ఎంత?

6. క్రమ వృత్తాకార శంఖువు యొక్క ఘనపరిమాణం 9856 ఘ.సెం.మీ. దాని భూవ్యాసం 28 సెం.మీ. అయితే క్రింది వాటిని కనుగొనండి.
(i) శంఖువు యొక్క ఎత్తు (ii) శంఖువు యొక్క ఏటవాలు ఎత్తు
(iii) శంఖువు యొక్క వక్రతల వైశాల్యం

7. 5సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాలు గల లంబకోణ త్రిభుజం ABC, 12 సెం.మీ. గల భుజం వెంబడి భ్రమణం చేయగా ఏర్పడే ఘనవస్తువు యొక్క ఘనపరిమాణం కనుక్కోండి.

8. ఒకవేళ పై ప్రశ్న 7లోని త్రిభుజం ABC, 5 సెం.మీ. గల భుజం వెంబడి భ్రమణం చేయగా ఏర్పడే ఘనవస్తువు యొక్క ఘనపరిమాణం కనుక్కోండి. ప్రశ్నలు 7 మరియు 8 లలో పొందిన ఘనవస్తువుల యొక్క ఘనపరిమాణాల నిష్పత్తులను కనుక్కోండి.

9. గోధుమల కుప్ప 10.5 మీ. వ్యాసం, 3 మీ. ఎత్తు గల శంఖువు ఆకారంలో ఉంది. దాని ఘనపరిమాణం కనుక్కోండి. వర్షం నుండి రక్షించడానికి కుప్పను కాన్వాస్‌తో కప్పాలి. కాబట్టి అవసరమైన కాన్వాస్ వైశాల్యం కనుక్కోండి.

11.4 Volume of a Sphere

Now, let us see how to go about measuring the volume of a sphere. First, take two or three spheres of different radii, and a container big enough to be able to put each of the spheres into it, one at a time. Also, take a large trough in which you can place the container. Then, fill the container up to the brim with water [see Fig. 11.13(a)].

Now, carefully place one of the spheres in the container. Some of the water from the container will over flow into the trough in which it is kept [see Fig. 11.13(b)]. Carefully pour out the water from the trough into a measuring cylinder (i.e., a graduated cylindrical jar) and measure the water over flowed [see Fig. 11.13(c)]. Suppose the radius of the immersed sphere is r (you can find the radius by measuring the diameter of the sphere). Then evaluate $\frac{4}{3}\pi r^3$. Do you find this value almost equal to the measure of the volume over flowed?



Fig. 11.13

Once again repeat the procedure done just now, with a different size of sphere. Find the radius R of this sphere and then calculate the value of $\frac{4}{3}\pi R^3$. Once again this value is nearly equal to the measure of the volume of the water displaced (over flowed) by the sphere. What does this tell us? We know that the volume of the sphere is the same as the measure of the volume of the water displaced by it. By doing this experiment repeatedly with spheres of varying radii, we are getting the same result, namely, the volume of a sphere is equal to $\frac{4}{3}\pi$ times the cube of its radius. This gives us the idea that

$$\boxed{\textbf{Volume of a Sphere} = \frac{4}{3}\pi r^3}$$

where r is the radius of the sphere.

Later, in higher classes it can be proved also. But at this stage, we will just take it as true.

11.4 గోళం ఘనపరిమాణం

ఇప్పుడు, గోళం ఘనపరిమాణాన్ని ఎలా కొలవాలో చూద్దాం. ముందుగా, వేర్వేరు వ్యాసార్థాల రెండు లేదా మూడు గోళాలను తీసుకోండి, మరియు గోళాలను ఒక్కొక్కటిగా ఉంచగలిగేంత పెద్ద పాత్రను తీసుకోండి. అలాగే, మీరు పాత్రను ఉంచగల పెద్ద తొట్టిని తీసుకోండి. తర్వాత పాత్ర అంచు వరకు నీటితో నింపండి. (పటం 11.13 (a) చూడండి).

ఇప్పుడు, గోళాలలో ఒకదాన్ని పాత్రలో జాగ్రత్తగా ఉంచండి. పాత్ర నుండి కొంత నీరు అది ఉంచబడిన తొట్టిలోకి పొర్లుతుంది.(పటం 11.13(b) చూడండి). తొట్టి నుండి నీటిని, కొలజాడి (కొలతలు గల స్థూపాకార కూజా) లోకి జాగ్రత్తగా పొయ్యండి. మరియు పొర్లిన నీటిని కొలవండి (పటం 11.13(c) చూడండి). మునిగిపోయిన గోళం యొక్క వ్యాసార్థం r అనుకుందాం. (మీరు గోళం వ్యాసం కొలవడం ద్వారా వ్యాసార్థం కనుగొనవచ్చు). అప్పుడు $\frac{4}{3}\pi r^3$ ను లెక్కించండి. పొర్లిన నీటి ఘనపరిమాణం దాదాపుగా ఈ విలువకు సమానమని మీరు కనుగొన్నారా?



పటం. 11.13

వేర్వేరు పరిమాణాలు గల గోళాలతో, ఇప్పుడు చేయబడ్డ ప్రక్రియను మరోసారి పునరావృతం చేయండి. ఈ గోళం యొక్క వ్యాసార్థం R కనుక్కోండి మరియు $\frac{4}{3}\pi R^3$ యొక్క విలువను గణించండి. మరోసారి ఈ విలువ స్థానభ్రంశం చెందిన (పొర్లి పోయిన) నీటి ఘనపరిమాణం యొక్క కొలతకు సుమారుగా సమానం. ఇది మనకు ఏమి చెబుతుంది? గోళం ఘన పరిమాణం దాని ద్వారా స్థానభ్రంశం చేయబడిన నీటి ఘనపరిమాణం కొలతకు సమానమని మనకు తెలుసు. వేర్వేరు వ్యాసార్థాలు గల గోళాలతో ఈ ప్రయోగాన్ని పదేపదే చేయడం ద్వారా, మనం అదే ఫలితాన్ని పొందుతున్నాము, అవి గోళం యొక్క ఘనపరిమాణం దాని వ్యాసార్థం యొక్క ఘనానికి $\frac{4}{3}\pi$ రెట్లు సమానం. ఇది క్రింది ఆలోచనను కలిగిస్తుంది.

$$\boxed{\textbf{గోళం ఘనపరిమాణం} = \frac{4}{3}\pi r^3}$$

ఇందులో, r అనేది గోళం వ్యాసార్థం.

తరువాత ఉన్నత తరగతులలో కూడా దీనిని నిరూపించవచ్చు. కానీ ఈ దశలో నిజం అని తీసుకుంటాం.

Since a hemisphere is half of a sphere, can you guess what the volume of a hemisphere will be? Yes, it is $\frac{1}{2}$ of $\frac{4}{3}\pi r^3 = \frac{2}{3}\pi r^3$.

So, $\boxed{\textbf{Volume of a Hemisphere} = \frac{2}{3}\pi r^3}$

where r is the radius of the hemisphere.

Let us take some examples to illustrate the use of these formulae.

Example 10 : Find the volume of a sphere of radius 11.2 cm.

Solution : Required volume = $\frac{4}{3}\pi r^3$

$$= \frac{4}{3} \times \frac{22}{7} \times 11.2 \times 11.2 \times 11.2 \text{ cm}^3 = 5887.32 \text{ cm}^3$$

Example 11 : A shot-putt is a metallic sphere of radius 4.9 cm. If the density of the metal is 7.8 g per cm^3, find the mass of the shot-putt.

Solution : Since the shot-putt is a solid sphere made of metal and its mass is equal to the product of its volume and density, we need to find the volume of the sphere.

Now, volume of the sphere = $\frac{4}{3}\pi r^3$

$$= \frac{4}{3} \times \frac{22}{7} \times 4.9 \times 4.9 \times 4.9 \text{ cm}^3$$

$$= 493 \text{ cm}^3 \text{ (nearly)}$$

Further, mass of 1 cm^3 of metal is 7.8 g.

Therefore, mass of the shot-putt = 7.8×493 g

$$= 3845.44 \text{ g} = 3.85 \text{ kg (nearly)}$$

Example 12 : A hemispherical bowl has a radius of 3.5 cm. What would be the volume of water it would contain?

Solution : The volume of water the bowl can contain

$$= \frac{2}{3}\pi r^3$$

$$= \frac{2}{3} \times \frac{22}{7} \times 3.5 \times 3.5 \times 3.5 \text{ cm}^3 = 89.8 \text{ cm}^3$$

ఒక అర్ధగోళం, గోళంలో సగభాగం కనుక, దాని ఘనపరిమాణం ఎంత ఉంటుందో మీరు ఊహించగలరా? అవును, ఇది $\frac{4}{3}\pi r^3$ లో $\frac{1}{2} = \frac{2}{3}\pi r^3$.

కాబట్టి, $\boxed{\textbf{అర్ధ గోళం ఘనపరిమాణం} = \frac{2}{3}\pi r^3}$

ఇందులో r అనేది అర్ధగోళం వ్యాసార్థం.

ఈ సూత్రాల ఉపయోగాన్ని వివరించడానికి కొన్ని ఉదాహరణలు తీసుకుందాం.

ఉదాహరణ 10 : వ్యాసార్థం 11.2 సెం.మీ. గల గోళం యొక్క ఘనపరిమాణం కనుక్కోండి.

సాధన : అవసరమైన ఘనపరిమాణం $= \frac{4}{3}\pi r^3$

$$= \frac{4}{3} \times \frac{22}{7} \times 11.2 \times 11.2 \times 11.2 \text{ ఘ.సెం.మీ.} = 5887.32 \text{ ఘ.సెం.మీ.}$$

ఉదాహరణ 11: షాట్‌పుట్ అనేది 4.9 సెం.మీ. వ్యాసార్థం కలిగిన లోహపు గోళం. లోహం సాంద్రత 7.8 గ్రా./ఘ.సెం.మీ. అయితే షాట్‌పుట్ ద్రవ్యరాశి కనుక్కోండి.

సాధన : షాట్‌పుట్ అనేది లోహంతో తయారు చేయబడిన ఒక ఘన గోళం కావున దాని ద్రవ్యరాశి, దాని ఘనపరిమాణం మరియు సాంద్రత యొక్క లబ్ధమునకు సమానం. కాబట్టి మనం గోళం ఘనపరిమాణాన్ని కనుక్కోవలసి ఉంటుంది.

ఇప్పుడు, గోళం ఘనపరిమాణం $= \frac{4}{3}\pi r^3$

$$= \frac{4}{3} \times \frac{22}{7} \times 4.9 \times 4.9 \times 4.9 \text{ ఘ.సెం.మీ.}$$

$$= 493 \text{ ఘ.సెం.మీ. (సుమారుగా)}$$

ఇంకా, లోహం 1 ఘ.సెం.మీ. ద్రవ్యరాశి 7.8 గ్రా.

కాబట్టి, షాట్‌పుట్ ద్రవ్యరాశి $= 7.8 \times 493$ గ్రా.

$$= 3845.44 \text{ గ్రా.} = 3.85 \text{ కి.గ్రా. (సుమారుగా)}$$

ఉదాహరణ 12 : ఒక అర్ధగోళాకార గిన్నె 3.5 సెం.మీ. వ్యాసార్థం కలిగివుంది. దానిలో ఉండే నీటి ఘనపరిమాణం ఎంత?

సాధన : గిన్నెలో ఉండే నీటి ఘనపరిమాణం

$$= \frac{2}{3}\pi r^3$$

$$= \frac{2}{3} \times \frac{22}{7} \times 3.5 \times 3.5 \times 3.5 \text{ ఘ.సెం.మీ.} = 89.8 \text{ ఘ.సెం.మీ.}$$

EXERCISE 11.4

Assume $\pi = \frac{22}{7}$, unless stated otherwise.

1. Find the volume of a sphere whose radius is
   (i) 7 cm (ii) 0.63 m
2. Find the amount of water displaced by a solid spherical ball of diameter
   (i) 28 cm (ii) 0.21 m
3. The diameter of a metallic ball is 4.2 cm. What is the mass of the ball, if the density of the metal is 8.9 g per cm^3?
4. The diameter of the moon is approximately one-fourth of the diameter of the earth. What fraction of the volume of the earth is the volume of the moon?
5. How many litres of milk can a hemispherical bowl of diameter 10.5 cm hold?
6. A hemispherical tank is made up of an iron sheet 1 cm thick. If the inner radius is 1 m, then find the volume of the iron used to make the tank.
7. Find the volume of a sphere whose surface area is 154 cm^2.
8. A dome of a building is in the form of a hemisphere. From inside, it was white-washed at the cost of ₹ 4989.60. If the cost of white-washing is ₹ 20 per square metre, find the
   (i) inside surface area of the dome, (ii) volume of the air inside the dome.
9. Twenty seven solid iron spheres, each of radius r and surface area S are melted to form a sphere with surface area S′. Find the
   (i) radius r' of the new sphere, (ii) ratio of S and S′.
10. A capsule of medicine is in the shape of a sphere of diameter 3.5 mm. How much medicine (in mm^3) is needed to fill this capsule?

11.5 Summary

In this chapter, you have studied the following points:

1. **Curved surface area of a cone = πrl**
2. **Total surface area of a right circular cone = $\pi rl + \pi r^2$, i.e., $\pi r(l + r)$**
3. **Surface area of a sphere of radius $r = 4\pi r^2$**
4. **Curved surface area of a hemisphere = $2\pi r^2$**
5. **Total surface area of a hemisphere = $3\pi r^2$**
6. **Volume of a cone = $\frac{1}{3}\pi r^2 h$**
7. **Volume of a sphere of radius $r = \frac{4}{3}\pi r^3$**
8. **Volume of a hemisphere = $\frac{2}{3}\pi r^3$**

[Here, letters l, b, h, a, r, etc. have been used in their usual meaning, depending on the context.]

అభ్యాసం 11.4

మరోవిధంగా పేర్కొనబడనంతవరకు, $\pi = \frac{22}{7}$ గా భావించండి.

1. క్రింది వ్యాసార్ధం కలిగిన గోళం ఘనపరిమాణం కనుక్కోండి.
   (i) 7 సెం.మీ. (ii) 0.63 మీ.
2. క్రింది వ్యాసం కలిగిన ఒక ఘన గోళాకార బంతి ద్వారా స్థానభ్రంశం చెందిన నీటి పరిమాణాన్ని కనుక్కోండి.
   (i) 28 సెం.మీ. (ii) 0.21 మీ.
3. ఒక లోహపు బంతి వ్యాసం 4.2 సెం.మీ. లోహం సాంద్రత 8.9 గ్రా./ఘ.సెం.మీ. అయితే బంతి ద్రవ్యరాశి ఎంత?
4. చంద్రుని వ్యాసం భూమి వ్యాసంలో సుమారు నాలుగవ వంతు ఉంటుంది. భూమి ఘనపరిమాణంలో చంద్రుని ఘనపరిమాణం ఎంత భాగం?
5. 10.5 సెం.మీ. వ్యాసం కలిగిన ఒక అర్ధగోళాకార గిన్నెలో ఎన్ని లీటర్ల పాలను నింపగలరు?
6. ఒక అర్ధగోళాకార ట్యాంకును 1 సెం.మీ. మందం గల ఇనుప రేకుతో తయారుచేసారు. లోపలి వ్యాసార్ధం 1 మీ. అయితే ట్యాంకును తయారుచేయడానికి ఉపయోగించే ఇనుము ఘనపరిమాణం కనుక్కోండి.
7. ఉపరితల వైశాల్యం 154 చ.సెం.మీ. గల గోళం ఘనపరిమాణం కనుక్కోండి.
8. భవనం గోపురం అర్ధగోళం రూపంలో ఉంది. లోపలి నుండి తెల్ల సున్నం వేయడానికి ₹4989.60 ఖర్చు అయ్యింది. తెల్ల సున్నం వేయడానికి ఒక చ.మీ. కు ₹20 చొప్పున ఖర్చు అయితే
   (i) గోపురం లోపలి ఉపరితల వైశాల్యం (ii) గోపురం లోపలి గాలి ఘనపరిమాణాలను కనుక్కోండి.
9. r వ్యాసార్ధం , S ఉపరితల వైశాల్యం కలిగిన ఇరవై ఏడు ఘన లోహపు గోళాలను కరిగించి S′ ఉపరితల వైశాల్యం కలిగిన గోళంగా ఏర్పరిచారు. వీటిని కనుక్కోండి.
   (i) కొత్త గోళం యొక్క వ్యాసార్ధం r' (ii) S మరియు S′ యొక్క నిష్పత్తి
10. ఔషధం యొక్క ఒక క్యాప్సూల్ 3.5 మి.మీ. వ్యాసం కలిగిన గోళాకారంలో ఉంది. క్యాప్సూల్‌లో నింపడానికి ఎంత ఔషదం (ఘ.మి.మీ.లలో) అవసరం అవుతుంది.

11.5 సారాంశం

ఈ అధ్యాయంలో, మీరు ఈ క్రింది అంశాలను అధ్యయనం చేశారు:

1. **శంఖువు వక్రతల వైశాల్యం $= \pi r l$**
2. **ఒక క్రమ వృత్తాకార శంఖువు సంపూర్ణతల వైశాల్యం $= \pi r l + \pi r^2$, అంటే, $\pi r (l + r)$**
3. **r వ్యాసార్ధం కలిగిన గోళం ఉపరితల వైశాల్యం $= 4\pi r^2$**
4. **ఒక అర్ధగోళం వక్రతల వైశాల్యం $= 2\pi r^2$**
5. **ఒక అర్ధగోళం సంపూర్ణతల వైశాల్యం $= 3\pi r^2$**
6. **శంఖువు ఘనపరిమాణం $= \frac{1}{3}\pi r^2 h$**
7. **r వ్యాసార్ధం కలిగిన గోళం ఘనపరిమాణం $= \frac{4}{3}\pi r^3$**
8. **అర్ధగోళం ఘనపరిమాణం $= \frac{2}{3}\pi r^3$**

[ఇక్కడ, అక్షరాలు l, b, h, a, r మొదలైనవి సందర్భాన్ని బట్టి వాటి యొక్క సాధారణ అర్ధంలో ఉపయోగించబడ్డాయి.]

0962CH14

CHAPTER 12

STATISTICS

12.1 Graphical Representation of Data

The representation of data by tables has already been discussed. Now let us turn our attention to another representation of data, i.e., the graphical representation. It is well said that one picture is better than a thousand words. Usually comparisons among the individual items are best shown by means of graphs. The representation then becomes easier to understand than the actual data. We shall study the following graphical representations in this section.

(A) Bar graphs

(B) Histograms of uniform width, and of varying widths

(C) Frequency polygons

(A) Bar Graphs

In earlier classes, you have already studied and constructed bar graphs. Here we shall discuss them through a more formal approach. Recall that a bar graph is a pictorial representation of data in which usually bars of uniform width are drawn with equal spacing between them on one axis (say, the x-axis), depicting the variable. The values of the variable are shown on the other axis (say, the y-axis) and the heights of the bars depend on the values of the variable.

Example 1 : In a particular section of Class IX, 40 students were asked about the months of their birth and the following graph was prepared for the data so obtained:

Q4B5T8

అధ్యాయం 12

సాంఖ్యక శాస్త్రం

12.1 దత్తాంశం యొక్క రేఖా చిత్ర ప్రదర్శన

దత్తాంశంను పౌనఃపున్య విభాజన పట్టికల ద్వారా వ్యక్తపరచుట గురించి ఇదివరకే చర్చించాం. ఇప్పుడు మన ఆలోచనలను దత్తాంశాన్ని మరొక పద్ధతిలో ప్రదర్శించడం వైపుకు మరలిద్దాం. అదే రేఖాచిత్రాలలో దత్తాంశాన్ని ప్రదర్శించడం. వేల పదాల కన్నా ఒక చిత్రం గొప్పది అనేది నానుడి. సాధారణంగా వ్యక్తిగత రాశుల మధ్య ఉన్న పోలికలను అర్థం చేసుకోవడానికి ఈ రేఖా చిత్రాలు బాగా ఉపయోగపడతాయి. అసలు దత్తాంశం కంటే ఈ చిత్ర ప్రదర్శన ద్వారా సులభంగా అర్థం చేసుకుంటారు. ఈ క్రింది రేఖా చిత్ర ప్రదర్శనల గురించి ఇప్పుడు చర్చిద్దాం.

(A) కమ్మీ రేఖా చిత్రాలు

(B) సమాన వెడల్పు, వేర్వేరు వెడల్పులు గల సోపాన చిత్రాలు

(C) పౌనఃపున్య బహుభుజి

(A) కమ్మీ రేఖా చిత్రాలు

క్రింది తరగతులలో, మీరు కమ్మీ చిత్రాలను అధ్యయనం చేశారు మరియు నిర్మించారు. ఈ తరగతిలో మరింత క్షుణ్ణంగా కమ్మీ రేఖా చిత్రం సాధారణంగా సమాన వెడల్పుగల కమ్మీలను, వాటి మధ్య సమాన అంతరం ఉండునట్లు ఒక అక్షం (x - అక్షం అనుకోండి) పై చరరాశిని సూచించే రేఖాచిత్ర ప్రదర్శన అని గుర్తుచేసుకుందాం. మరొక అక్షం (y – అక్షం అనుకోండి)పై సూచించు చరరాశి విలువలు మరియు కమ్మీల పొడవులు చరరాశి విలువలపై ఆధారపడి ఉండును.

ఉదాహరణ 1 : 9వ తరగతిలోని ఒక సెక్షన్ నందు 40 మంది విద్యార్థుల యొక్క పుట్టిన నెలలను అడిగి, వచ్చిన దత్తాంశంతో క్రింది రేఖా చిత్రం తయారు చేయడం జరిగింది.



Fig. 12.1

Observe the bar graph given above and answer the following questions:

(i) How many students were born in the month of November?

(ii) In which month were the maximum number of students born?

Solution : Note that the variable here is the 'month of birth', and the value of the variable is the 'Number of students born'.

(i) 4 students were born in the month of November.

(ii) The Maximum number of students were born in the month of August.

Let us now recall how a bar graph is constructed by considering the following example.

Example 2 : A family with a monthly income of ₹ 20,000 had planned the following expenditures per month under various heads:

Table 12.1

Heads	Expenditure (in thousand rupees)
Grocery	4
Rent	5
Education of children	5
Medicine	2
Fuel	2
Entertainment	1
Miscellaneous	1

Draw a bar graph for the data above.



పటం. 12.1

పై రేఖాచిత్రాన్ని పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(i) నవంబర్ నెలలో ఎంత మంది విద్యార్థులు జన్మించారు?

(ii) ఏ నెలలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో జన్మించారు.

సాధన : పుట్టిన నెలను చరరాశిగా, గుర్తించి 'పుట్టిన విద్యార్థుల సంఖ్య'ను ఆ చరరాశి యొక్క విలువ అని గమనించండి.

(i) నవంబర్ నెలలో నలుగురు విద్యార్థులు జన్మించారు.

(ii) ఆగస్టు నెలలో విద్యార్థులు గరిష్ఠంగా జన్మించారు.

ఈ క్రింది ఉదాహరణ ద్వారా కమ్మీ రేఖా చిత్ర నిర్మాణాన్ని గుర్తుకు తెచ్చుకుందాం.

ఉదాహరణ 2 : నెలసరి ఆదాయం ₹ 20,000 గా గల ఒక కుటుంబం వివిధ అంశాల క్రింద చేయు ఖర్చులకు క్రింది విధంగా ప్రణాళికను రూపొందించుకుంది.

పట్టిక 12.1

అంశాలు	ఖర్చు (వేల రూపాయలలో)
కిరాణా సరుకులు	4
ఇంటి అద్దె	5
పిల్లల విద్య	5
మందులు	2
ఇంధనం	2
వినోదం	1
ఇతరములు	1

పై దత్తాంశానికి కమ్మీరేఖా చిత్రం గీయండి.

Solution : We draw the bar graph of this data in the following steps. Note that the unit in the second column is thousand rupees. So, '4' against 'grocery' means ₹ 4000.

1. We represent the Heads (variable) on the horizontal axis choosing any scale, since the width of the bar is not important. But for clarity, we take equal widths for all bars and maintain equal gaps in between. Let one Head be represented by one unit.
2. We represent the expenditure (value) on the vertical axis. Since the maximum expenditure is ₹ 5000, we can choose the scale as 1 unit = ₹ 1000.
3. To represent our first Head, i.e., grocery, we draw a rectangular bar with width 1 unit and height 4 units.
4. Similarly, other Heads are represented leaving a gap of 1 unit in between two consecutive bars.

The bar graph is drawn in Fig. 12.2.



Fig. 12.2

Here, you can easily visualise the relative characteristics of the data at a glance, e.g., the expenditure on education is more than double that of medical expenses. Therefore, in some ways it serves as a better representation of data than the tabular form.

Activity 1 : Continuing with the same four groups of Activity 1, represent the data by suitable bar graphs.

Let us now see how a frequency distribution table for *continuous* class intervals can be represented graphically.

సాధన : పై దత్తాంశానికి కమ్మీ రేఖా చిత్రాలను ఈ క్రింది సోపానాల ద్వారా నిర్మిద్దాం. పై పట్టికలో రెండవ గడిలో ఖర్చు వేల రూ॥లలో ఇవ్వడం జరిగినది. అనగా సరుకుల ఎదురుగా '4' అంటే కిరాణా ₹ 4000 అని అర్థం.

1. కమ్మీ వెడల్పుకు ప్రాముఖ్యత లేనందున మనం అంశాలను (చరరాశులను) క్షితిజ సమాంతర రేఖపై ఏదేని స్కేలుతో సూచిస్తాం. కానీ అన్ని కమ్మీలు ఒకే వెడల్పులో ఉండే విధంగా మరియు కమ్మీల మధ్య ఉన్న ఖాళీలు సమానంగా ఉండే విధంగా చూడాలి. ఒక అంశం ఒక యూనిట్ సూచించునని అనుకుందాం.
2. ఖర్చు వివరాలను లంబరేఖపై (y - అక్షం) తీసుకోవాలి. గరిష్ఠ ఖర్చు ₹ 5000, అయినందున స్కేలు 1 యూనిట్‌కి $=$ ₹ 1000 గా తీసుకోవాలి.
3. మొదటి అంశం కిరాణాను కమ్మీచిత్రంలో చూపుటకు వెడల్పు 1యూనిట్ మరియు ఎత్తు 4 యూనిట్‌లు ఉండే విధంగా దీర్ఘచతురస్రాకార కమ్మీలను గీయాలి.
4. అదే విధంగా, ఇతర అంశాలను కూడ కమ్మీల మధ్య ఖాళీ 1 యూనిట్ ఉండే విధంగా వరుసగా దీర్ఘచతురస్రాకార కమ్మీలను గీయాలి.

కమ్మీ రేఖా చిత్రం పటం 12.2లో గీయబడింది.



పటం. 12.2

ఇక్కడ మీరు దత్తాంశాల సాపేక్ష ధర్మాలను చూడగానే దృశీకరణ చేసుకోగలరు. పై కమ్మీ చిత్రం ద్వారా ఏఏ అంశాలకు ఎంత ఖర్చు చేసారో అనే విషయాలను చూడగానే గుర్తించగలుగుతారు. ఉదా॥ విద్యపై ఖర్చు వైద్యం ఖర్చు కన్నా రెండింతల ఎక్కువగా ఉంది. కాబట్టి కొన్ని సందర్భాలలో దత్తాంశం విభజన పట్టిక రూపంలో కంటే కమ్మీరేఖా చిత్రంలో చూపడం మంచి దత్తాంశ ప్రదర్శనా పద్ధతి అవుతుంది.

కృత్యం 1 : కృత్యం 1 లో ఉన్న నాలుగు సమూహాలతో ఇచ్చిన దత్తాంశానికి అనువైన కమ్మీ చిత్రంలో చూపించండి?

పౌనఃపున్య విభాజన పట్టికలో మినహాయింపు తరగతి అంతరాలను రేఖాచిత్రంలో చూపుటను ఇప్పుడు మనం తెలుసుకుందాం.

(B) Histogram

This is a form of representation like the bar graph, but it is used for continuous class intervals. For instance, consider the frequency distribution Table 12.2, representing the weights of 36 students of a class:

Table 12.2

Weights (in kg)	Number of students
30.5 - 35.5	9
35.5 - 40.5	6
40.5 - 45.5	15
45.5 - 50.5	3
50.5 - 55.5	1
55.5 - 60.5	2
Total	36

Let us represent the data given above graphically as follows:

(i) We represent the weights on the horizontal axis on a suitable scale. We can choose the scale as 1 cm = 5 kg. Also, since the first class interval is starting from 30.5 and not zero, we show it on the graph by marking a *kink* or a break on the axis.

(ii) We represent the number of students (frequency) on the vertical axis on a suitable scale. Since the maximum frequency is 15, we need to choose the scale to accomodate this maximum frequency.

(iii) We now draw rectangles (or rectangular bars) of width equal to the class-size and lengths according to the frequencies of the corresponding class intervals. For example, the rectangle for the class interval 30.5 - 35.5 will be of width 1 cm and length 4.5 cm.

(iv) In this way, we obtain the graph as shown in Fig. 12.3:

(B) సోపానచిత్రం (హిస్టోగ్రామ్)

ఇది కూడా కమ్మీ రేఖాచిత్రాల మాదిరిగానే దత్తాంశ ప్రదర్శనా పద్ధతి. కానీ, దీనిలో మినహాయింపు తరగతి అంతరాలను ఉపయోగిస్తారు. ఉదాహరణకు ఈ కిందనీయబడిన పౌనపున్య విభాజన పట్టిక 12.2లో 36 మంది విద్యార్థుల బరువులు ఇవ్వబడ్డాయి.

పట్టిక 12.2

విద్యార్థుల బరువు (కి.గ్రాలలో)	విద్యార్థుల సంఖ్య
30.5 - 35.5	9
35.5 - 40.5	6
40.5 - 45.5	15
45.5 - 50.5	3
50.5 - 55.5	1
55.5 - 60.5	2
మొత్తం	36

పైన ఇచ్చిన దత్తాంశం ఈ క్రింది విధంగా రేఖా చిత్రం ద్వారా చూపుదాం:

(i) బరువులను క్షితిజ సమాంతర అక్షంపై అనువైన స్కేలుతో మనం సూచిస్తాం. మనం స్కేలు 1సెం.మీ. = 5 కి.గ్రా. నిర్ణయిస్తాం. మొదటి తరగతి అంతరం '0' నుండి కాకుండా 30.5 నుండి ప్రారంభం అవుతుంది. కావున దీనిని గ్రాఫ్‌లో అక్షంపై *కింక్* (జిగ్‌జాగ్‌రేఖ) ద్వారా చూపుతాం.

(ii) మనం విద్యార్థుల సంఖ్యను (పౌనఃపున్యంను) నిలువు అక్షంపై అనువైన స్కేలుతో సూచిస్తాం . గరిష్ఠ పౌనఃపున్యం 15 కావున మనం ఈ గరిష్ఠ పౌనఃపున్యాన్ని అనుసరించి స్కేలును నిర్ధారించవలెను.

(iii) ఇపుడు మనం తరగతి పొడవుకు సమానమైన వెడల్పు మరియు అనురూప తరగతుల పౌనఃపున్యాలకు అనుగుణంగా పొడవులు గల దీర్ఘచతురస్రాలు (లేదా దీర్ఘచతురస్రాకార కమ్మీలు) గీయాలు. ఉదాహరణకు తరగతి అంతరం 30.5 – 35.5 అయిన దీర్ఘచతురస్రం వెడల్పు 1 సెం.మీ. మరియు 4.5 సెం.మీ. గా ఉంటుంది.

(iv) పై విధంగా చేయటం వలన పటం 12.3లో నిర్మించిన గ్రాఫ్‌ను పొందగలం:



Fig. 12.3

Observe that since there are no gaps in between consecutive rectangles, the resultant graph appears like a solid figure. This is called a *histogram*, which is a graphical representation of a grouped frequency distribution with continuous classes. Also, unlike a bar graph, the width of the bar plays a significant role in its construction.

Here, in fact, areas of the rectangles erected are proportional to the corresponding frequencies. However, since the widths of the rectangles are all equal, the lengths of the rectangles are proportional to the frequencies. That is why, we draw the lengths according to (iii) above.

Now, consider a situation different from the one above.

Example 3 : A teacher wanted to analyse the performance of two sections of students in a mathematics test of 100 marks. Looking at their performances, she found that a few students got under 20 marks and a few got 70 marks or above. So she decided to group them into intervals of varying sizes as follows: 0 - 20, 20 - 30, . . ., 60 - 70, 70 - 100. Then she formed the following table:



పటం. 12.3

వరుస దీర్ఘ చతురస్రాల మధ్య ఖాళీ లేకుండుట వలన, ఫలితంగా రేఖాచిత్రం ఘనచిత్రంగా కనిపిస్తుంది. దీనినే సోపాన చిత్రం అంటారు. ఇది మినహాయింపు తరగతులతో కూడిన వర్గీకృత పౌనఃపున్య విభాజనాల యొక్క రేఖా చిత్రం ప్రదర్శన. అదేవిధంగా కమ్మీ చిత్రంవలె కాకుండా కమ్మీ యొక్క వెడల్పు దాని నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

దీర్ఘచతురస్రాల వైశాల్యాలు సంబంధిత పౌనఃపున్యాల విలువలకు అనుపాతంలో ఉంటాయి. దీర్ఘచతురస్రాల వెడల్పులు అన్నీ సమానం, కావున దీర్ఘచతురస్రం పొడవులు సంబంధిత పౌనఃపున్యానికి అనుపాతంలో ఉంటాయి. అందుకని "మనం పొడవులను (iii) ప్రకారం గీస్తాము.

ఇప్పుడు పై పరిస్థితికి భిన్నమైన పరిస్థితిని తీసుకుందాం.

ఉదాహరణ 3 : ఒక ఉపాధ్యాయురాలు 100 మార్కుల గణిత పరీక్షలో రెండు విభాగాల విద్యార్థుల పనితీరును విశ్లేషించాలనుకున్నారు. వారి ప్రతిభను పరిశీలిస్తే కొంతమంది విద్యార్థులు 20 మార్కుల లోపు మరియు మరికొంత మందికి 70 లేదా అంతకంటే ఎక్కువ మార్కులు వచ్చినట్లు ఆమె గుర్తించింది. కాబట్టి ఆమె వారిని వివిధ పరిమాణాలు 0 - 20, 20 - 30, . . ., 60 - 70, 70 - 100 తరగతి అంతరాలుగా గల గ్రూపులుగా విభజించాలని నిర్ణయించుకుంది. అప్పుడు ఆమె క్రింది పట్టికను తయారు చేసింది.

Table 12.3

Marks	Number of students
0 - 20	7
20 - 30	10
30 - 40	10
40 - 50	20
50 - 60	20
60 - 70	15
70 - above	8
Total	90

A histogram for this table was prepared by a student as shown in Fig. 12.4.



Fig. 12.4

Carefully examine this graphical representation. Do you think that it correctly represents the data? No, the graph is giving us a misleading picture. As we have mentioned earlier, the areas of the rectangles are proportional to the frequencies in a histogram. Earlier this problem did not arise, because the widths of all the rectangles were equal. But here, since the widths of the rectangles are varying, the histogram above does not

పట్టిక 12.3

మార్కులు	విద్యార్థుల సంఖ్య
0 - 20	7
20 - 30	10
30 - 40	10
40 - 50	20
50 - 60	20
60 - 70	15
70 - 70 కంటే ఎక్కువ	8
మొత్తం	90

పటం 12.4లో చూపిన విధంగా పట్టికకు సంబంధించిన సోపాన చిత్రాన్ని ఒక విద్యార్థి తయారు చేసాడు.



పటం. 12.4

ఈ రేఖాచిత్ర ప్రాతినిధ్యాన్ని జాగ్రత్తగా పరిశీలించండి. ఇది దత్తాంశాన్ని సరిగా ప్రాతినిధ్యపరుస్తుందని మీరు అనుకుంటున్నారా? లేదు, రేఖాచిత్రం మనల్ని తప్పుదోవ పట్టించే చిత్రంగా ఉంది. మనం ఇంతకు ముందు పేర్కొన్నట్లుగా దీర్ఘచతురస్రాల వైశాల్యాలు సోపాన చిత్రంలోని పౌనఃపున్యాలకు అనులోమానుపాతంలో ఉంటాయి. ఇంతకు ముందు ఈ సమస్య రాలేదు. ఎందుకనగా ఈ దీర్ఘచతురస్రాల వెడల్పులు సమానం. కానీ ఇక్కడ దీర్ఘచతురస్రాల వెడల్పులు మారుతూ ఉంటాయి. కాబట్టి పైన ఉన్న సోపానరేఖాచిత్రం సరైనది కాదు.

give a correct picture. For example, it shows a greater frequency in the interval 70 - 100, than in 60 - 70, which is not the case.

So, we need to make certain modifications in the lengths of the rectangles so that the areas are again proportional to the frequencies.

The steps to be followed are as given below:

1. Select a class interval with the minimum class size. In the example above, the minimum class-size is 10.

2. The lengths of the rectangles are then modified to be proportionate to the class-size 10.

For instance, when the class-size is 20, the length of the rectangle is 7. So when the class-size is 10, the length of the rectangle will be $\frac{7}{20} \times 10 = 3.5$.

Similarly, proceeding in this manner, we get the following table:

Table 12.4

Marks	**Frequency**	**Width of the class**	**Length of the rectangle**
0 - 20	7	20	$\frac{7}{20} \times 10 = 3.5$
20 - 30	10	10	$\frac{10}{10} \times 10 = 10$
30 - 40	10	10	$\frac{10}{10} \times 10 = 10$
40 - 50	20	10	$\frac{20}{10} \times 10 = 20$
50 - 60	20	10	$\frac{20}{10} \times 10 = 20$
60 - 70	15	10	$\frac{15}{10} \times 10 = 15$
70 - 100	8	30	$\frac{8}{30} \times 10 = 2.67$

ఉదాహరణకు తరగతి అంతరం 60–70 కంటే, తరగతి అంతరం 70 – 100 ఎక్కువ పౌన:పున్యాన్ని చూపుతుంది. పై చిత్రం అలా చూపడం లేదు.

కాబట్టి మనం దీర్ఘచతురస్రాల పొడవులలో కొన్ని మార్పులు చేయాలి. తద్వారా వైశాల్యాలు. తిరిగి పౌనఃపున్యాలకు అనుపాతంలో ఉంటాయి.

అనుసరించాల్సిన సోపానాలు క్రింద ఇవ్వబడ్డాయి.

1. కనీస తరగతి పొడవుతో తరగతి అంతరం ఎంచుకోండి. పై ఉదాహరణలో కనీస తరగతి పొడవు 10.

2. దీర్ఘ చతురస్రాల పొడవులు తరగతి పొడవు 10కి అనుపాతంలో ఉండే విధంగా సవరించబడతాయి.

ఉదాహరణకు, తరగతి పొడవు 20 అయిన దీర్ఘచతురస్రం పొడవు 7, కాబట్టి తరగతి పొడవు '10' అయినపుడు దీర్ఘచతురస్రం పొడవు $\frac{7}{20} \times 10 = 3.5$

అదే విధంగా, ఈ పద్ధతిలో చేసుకుంటూపోతే క్రింది పట్టికను పొందుతాం.

పట్టిక 12.4

మార్కులు	పౌన:పున్యాలు	తరగతి వెడల్పు	దీర్ఘ చతుస్రం యొక్క పొడవు
0 - 20	7	20	$\frac{7}{20} \times 10 = 3.5$
20 - 30	10	10	$\frac{10}{10} \times 10 = 10$
30 - 40	10	10	$\frac{10}{10} \times 10 = 10$
40 - 50	20	10	$\frac{20}{10} \times 10 = 20$
50 - 60	20	10	$\frac{20}{10} \times 10 = 20$
60 - 70	15	10	$\frac{15}{10} \times 10 = 15$
70 - 100	8	30	$\frac{8}{30} \times 10 = 2.67$

Since we have calculated these lengths for an interval of 10 marks in each case, we may call these lengths as "proportion of students per 10 marks interval".

So, the correct histogram with varying width is given in Fig. 12.5.



Fig. 12.5

(C) Frequency Polygon

There is yet another visual way of representing quantitative data and its frequencies. This is a polygon. To see what we mean, consider the histogram represented by Fig. 12.3. Let us join the mid-points of the upper sides of the adjacent rectangles of this histogram by means of line segments. Let us call these mid-points B, C, D, E, F and G. When joined by line segments, we obtain the figure BCDEFG (see Fig. 12.6).

ఇక్కడ ప్రతి సందర్భములో తరగతి అంతరము 10 మార్కులుగా తీసుకొని ఈ పొడవులను లెక్కించడం వలన మనము ఈ పొడవులను "10 మార్కుల అంతరానికి గల విద్యార్థుల సంఖ్యకు అనుపాతంలో ఉంటాయని" పిలుస్తాం.

పటం 12.5లో వివిధ వెడల్పులలో సోపాన చిత్రం ఇవ్వబడింది.



పటం. 12.5

(C) పౌనపున్య బహుభుజి

పరిమాణాత్మక దత్తాంశం మరియు వాటి పౌనఃపున్యాలను సూచించుటకు మరొక దృశ్యీకరణ పద్ధతి కూడా ఉంది. ఇది ఒక బహుభుజి. దీనిని అర్థం చేసుకొనుటకు పటం 12.5లో సూచించిన సోపాన చిత్రాన్ని గమనించండి. మనం ఈ సోపాన చిత్రంలో ఆసన్న దీర్ఘచతురస్రాల పై భుజాలపై మధ్య బిందువులను రేఖా ఖండాల సహాయంతో కలుపుదాం. ఈ మధ్యబిందువును B, C, D, E, F మరియు G గా తీసుకుందాం. రేఖాఖండాలలో కలిపినపుడు మనం పటం BCDEFG (పటం 12.6 చూడండి) ను పొందుతాం.

To complete the polygon, we assume that there is a class interval with frequency zero before 30.5 - 35.5, and one after 55.5 - 60.5, and their mid-points are A and H, respectively. ABCDEFGH is the frequency polygon corresponding to the data shown in Fig. 12.3. We have shown this in Fig. 12.6.



Fig. 12.6

Although, there exists no class preceding the lowest class and no class succeeding the highest class, addition of the two class intervals with zero frequency enables us to make the area of the frequency polygon the same as the area of the histogram. Why is this so? (**Hint :** Use the properties of congruent triangles.)

Now, the question arises: how do we complete the polygon when there is no class preceding the first class? Let us consider such a situation.

బహుభుజిని పూర్తి చేయడానికి, మనం 30.5 – 35.5 కి ముందు మరియు 55.5 – 60.5 కి తర్వాత ఒక తరగతి అంతరం పౌనఃపున్యం '0'గా మరియు వాటి మధ్య బిందువులు వరుసగా A మరియు H లుగా ఊహించుకొందాం. ABCDEFGH అనేది పటం12.5లో చూపిన దత్తాంశానికి సంబంధించిన పౌనఃపున్య బహుభుజి. దీనిని పటం 12.6లో చూపబడినది.



పటం. 12.6

మొదటి తరగతికి ముందు మరియు చివరి తరగతి తర్వాత ఏ తరగతీ లేకున్నప్పటికీ సున్నా పౌనఃపున్యంతో రెండు తరగతి అంతరాలను కలుపడం వలన పౌనఃపున్య బహుభుజి వైశాల్యాన్ని సోపానచిత్రం (Histogram) వైశాల్యంతో సమానంగా ఉండేలా చేస్తుంది. ఇది ఎందుకు? (**సూచన:** సరూప త్రిభుజాల ధర్మాలను ఉపయోగించండి)

ఇప్పుడు, ఒక ప్రశ్న తలెత్తుతుంది. మొదటి తరగతికి ముందు తరగతి లేనప్పుడు మనం బహుభుజిని ఎలా పూర్తి చేయాలి? అటువంటి సందర్భాన్ని పరిశీలిద్దాం.

Example 4 : Consider the marks, out of 100, obtained by 51 students of a class in a test, given in Table 12.5.

Table 12.5

Marks	Number of students
0 - 10	5
10 - 20	10
20 - 30	4
30 - 40	6
40 - 50	7
50 - 60	3
60 - 70	2
70 - 80	2
80 - 90	3
90 - 100	9
Total	51

Draw a frequency polygon corresponding to this frequency distribution table.

Solution : Let us first draw a histogram for this data and mark the mid-points of the tops of the rectangles as B, C, D, E, F, G, H, I, J, K, respectively. Here, the first class is 0-10. So, to find the class preceeding 0-10, we extend the horizontal axis in the negative direction and find the mid-point of the imaginary class-interval (–10) - 0. The first end point, i.e., B is joined to this mid-point with zero frequency on the negative direction of the horizontal axis. The point where this line segment meets the vertical axis is marked as A. Let L be the mid-point of the class succeeding the last class of the given data. Then OABCDEFGHIJKL is the frequency polygon, which is shown in Fig. 12.7.



Fig. 12.7

ఉదాహరణ 4 : ఒక పరీక్షలో ఒక తరగతిలోని 51 మంది విద్యార్థులు 100 మార్కులకు పొందిన మార్కులను పట్టిక 12.5లో ఇవ్వబడింది.

పట్టిక 12.5

మార్కులు	విద్యార్థుల సంఖ్య
0 - 10	5
10 - 20	10
20 - 30	4
30 - 40	6
40 - 50	7
50 - 60	3
60 - 70	2
70 - 80	2
80 - 90	3
90 - 100	9
మొత్తం	51

వర్గీకృత పౌనఃపున్య విభాజన పట్టికకు అనుగుణంగా పౌనఃపున్య బహుభుజిని గీయండి.

సాధన : ముందుగా ఈ దత్తాంశానికి సోపాన చిత్రం (హిస్టోగ్రాము) గీయండి మరియు దీర్ఘచతురస్రాల యొక్క పై వెడల్పుల యొక్క మధ్య బిందువులను వరుసగా B, C, D, E, F, G, H, I, J, K లుగా గుర్తించండి. ఇక్కడ మొదటి తరగతి 0 – 10. కాబట్టి, 0 – 10 ముందు ఉన్న తరగతిని కనుగొనడానికి, క్షితిజ సమాంతర అక్షాన్ని ఋణాత్మక దిశలో విస్తరింప చేస్తాం మరియు ఊహించిన ముందు తరగతి (–10) - 0 మధ్య బిందువును కనుగొంటాము. మొదట ముగింపు బిందువు అనగా B ని క్షితిజ సమాంతర అక్షం యొక్క ఋణాత్మక దిశలో సున్నా పౌనఃపున్యం గల మధ్య బిందువుతో కలపాలి. ఈ రేఖాఖండం నిలువు అక్షాన్ని కలిపే బిందువు A గా గుర్తించబడింది. L ఇచ్చిన దత్తాంశం యొక్క చివరి తరగతి తర్వాత వచ్చే తరగతి మధ్య బిందువుగా ఉంటుంది. అప్పుడు OABCDEFGHIJKL అనేది పటం 12.7లో ఉన్న పౌనఃపున్య బహుభుజిని సూచిస్తుంది.



పటం. 12.7

Frequency polygons can also be drawn independently without drawing histograms. For this, we require the mid-points of the class-intervals used in the data. These mid-points of the class-intervals are called **class-marks**.

To find the class-mark of a class interval, we find the sum of the upper limit and lower limit of a class and divide it by 2. Thus,

$$\textbf{Class-mark} = \frac{\textbf{Upper limit + Lower limit}}{\textbf{2}}$$

Let us consider an example.

Example 5 : In a city, the weekly observations made in a study on the cost of living index are given in the following table:

Table 12.6

Cost of living index	Number of weeks
140 - 150	5
150 - 160	10
160 - 170	20
170 - 180	9
180 - 190	6
190 - 200	2
Total	52

Draw a frequency polygon for the data above (without constructing a histogram).

Solution : Since we want to draw a frequency polygon without a histogram, let us find the class-marks of the classes given above, that is of 140 - 150, 150 - 160,....

For 140 - 150, the upper limit = 150, and the lower limit = 140

So, the class-mark = $\frac{150 + 140}{2} = \frac{290}{2} = 145$.

Continuing in the same manner, we find the class-marks of the other classes as well. So, the new table obtained is as shown in the following table:

సోపానచిత్రాలను గీయనవసరం లేకుండానే పౌనఃపున్య బహుభుజిని స్వతంత్రంగా గీయగలం. దీని కొరకు దత్తాంశంలో ఉపయోగించిన తరగతి అంతరాల మధ్య బిందువులు అవసరం. ఈ తరగతి అంతర మధ్య బిందువులను **తరగతి మధ్యవిలువలు** అని పిలుస్తాం.

తరగతి అంతరం యొక్క తరగతి మధ్యవిలువను కనుగొనుటకు ఎగువ అవధి, దిగువ అవధుల మొత్తాన్ని మనం 2తో భాగిస్తాం. ఆ విధంగా,

$$\textbf{తరగతి మధ్యవిలువ} = \frac{\text{ఎగువ అవధి} + \text{దిగువ అవధి}}{2}$$

ఒక ఉదాహరణ తీసుకుందాం.

ఉదాహరణ 5 : ఒక నగరంలో జీవన వ్యయ సూచికపై చేసిన అధ్యయనంలో వారాల వారీగా పరిశీలనలు కింద పట్టికలో ఇవ్వబడ్డాయి:

పట్టిక 12.6

జీవన వ్యయ సూచిక	వారాల సంఖ్య
140 - 150	5
150 - 160	10
160 - 170	20
170 - 180	9
180 - 190	6
190 - 200	2
మొత్తం	52

పై దత్తాంశానికి పౌనఃపున్య బహుభుజిని (సోపానచిత్రం గీయకనే) గీయండి.

సాధన : సోపాన చిత్రం గీయకుండా పౌనఃపున్య బహుభుజిని గీయాలి అనుకుంటున్నాం కనుక ఇచ్చిన దత్తాంశంలో తరగతి అంతరాలు అంటే 140 - 150, 150 - 160,.... లకు తరగతి మధ్యవిలువలను కనుగొందాం.

140 - 150 నకు ఎగువ అవధి = 150, మరియు దిగువ అవధి = 140

కనుక ఆ తరగతి మధ్యవిలువ $= \dfrac{150 + 140}{2} = \dfrac{290}{2} = 145.$

ఇదే పద్ధతి కొనసాగిస్తూ, మిగిలిన తరగతుల తరగతి మధ్యవిలువలను మనం కనుగొందాం. కనుక పొందిన నూతన పట్టిక, క్రింద చూపబడింది:

Table 12.7

Classes	Class-marks	Frequency
140 - 150	145	5
150 - 160	155	10
160 - 170	165	20
170 - 180	175	9
180 - 190	185	6
190 - 200	195	2
Total		52

We can now draw a frequency polygon by plotting the class-marks along the horizontal axis, the frequencies along the vertical-axis, and then plotting and joining the points B(145, 5), C(155, 10), D(165, 20), E(175, 9), F(185, 6) and G(195, 2) by line segments. We should not forget to plot the point corresponding to the class-mark of the class 130 - 140 (just before the lowest class 140 - 150) with zero frequency, that is, A(135, 0), and the point H (205, 0) occurs immediately after G(195, 2). So, the resultant frequency polygon will be ABCDEFGH (see Fig. 12.8).



Fig. 12.8

పట్టిక 12.7

తరగతులు	తరగతి మధ్య విలువలు	పౌనఃపున్యం
140 - 150	145	5
150 - 160	155	10
160 - 170	165	20
170 - 180	175	9
180 - 190	185	6
190 - 200	195	2
మొత్తం		52

మనం క్షితిజ సమాంతర అక్షం (x– అక్షం) పై తరగతి అంతరముల తరగతి మధ్య విలువలు నిలువు అక్షం (y – అక్షం) పై పౌన:పున్యాలను గుర్తించి, B(145, 5), C(155, 10), D(165, 20), E(175, 9), F(185, 6), G(195, 2) బిందువులను గ్రాఫ్ కాగితంపై గుర్తించి రేఖా ఖండములచే కలిపి పౌనఃపున్య బహుభుజిని గీయవచ్చును. తరగతి 130–140 (కనిష్ట తరగతి 140–150 కి ముందున్న తరగతి) తరగతి మధ్యవిలువకు సంబంధించిన బిందువును సున్నా పౌనఃపున్యంలో గుర్తించడం మర్చిపోకూడదు. అనగా A(135, 0) మరియు బిందువు H (205, 0), G(195, 2) తర్వాత వెంటనే ఏర్పడుతుంది. కాబట్టి ఫలితంగా పౌన:పున్య బహుభుజి ABCDEFGH ఏర్పడుతుంది. (పటం 12.8 చూపిన విధంగా)



పటం. 12.8

Frequency polygons are used when the data is continuous and very large. It is very useful for comparing two different sets of data of the same nature, for example, comparing the performance of two different sections of the same class.

EXERCISE 12.1

1. A survey conducted by an organisation for the cause of illness and death among the women between the ages 15 - 44 (in years) worldwide, found the following figures (in %):

S.No.	Causes	Female fatality rate (%)
1.	Reproductive health conditions	31.8
2.	Neuropsychiatric conditions	25.4
3.	Injuries	12.4
4.	Cardiovascular conditions	4.3
5.	Respiratory conditions	4.1
6.	Other causes	22.0

(i) Represent the information given above graphically.

(ii) Which condition is the major cause of women's ill health and death worldwide?

(iii) Try to find out, with the help of your teacher, any two factors which play a major role in the cause in (ii) above being the major cause.

2. The following data on the number of girls (to the nearest ten) per thousand boys in different sections of Indian society is given below.

Section	Number of girls per thousand boys
Scheduled Caste (SC)	940
Scheduled Tribe (ST)	970
Non SC/ST	920
Backward districts	950
Non-backward districts	920
Rural	930
Urban	910

పెద్ద విలువలు గల, మరియు మినహాయింపు తరగతి అంతరాల దత్తాంశం ఇచ్చినపుడు పౌన:పున్య బహుభుజులు ఉపయోగించబడతాయి. ఒకే స్వభావంగల రెండు వేర్వేరు దత్తాంశాలను పోల్చడానికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఉదాహరణకు ఒకే తరగతిలో రెండు వేర్వురు విభాగాల పని తీరును పోల్చడం.

అభ్యాసం 12.1

1. ఈ పట్టికనందు ప్రపంచవ్యాప్తంగా 15-44 సంవత్సరాల మధ్య వయస్సుగల మహిళల అనారోగ్యం మరియు మరణాలకు గల కారణాలను అన్వేషిస్తూ ఒక సంస్థ నిర్వహించిన సర్వే వివరాలను శాతాలలో (%) పొందుపరచడమైంది.:

వ. సం	కారణాలు	మహిళల మరణాల రేటు (%)
1.	పునరుత్పత్తికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు	31.8
2.	నరాలు మరియు మానసిక సమస్యలు	25.4
3.	గాయాలు	12.4
4.	గుండె సంబంధిత సమస్యలు	4.3
5.	శ్వాసకోశ సమస్యలు	4.1
6.	ఇతర కారణాలు	22.0

(i) పై దత్తాంశాన్ని గ్రాఫులో చూపండి.

(ii) ప్రపంచ వ్యాప్తంగా ఏకారణం చేత మహిళల మరణాల రేటు ఎక్కువగా ఉంది?

(iii) మీ ఉపాధ్యాయుని సహాయంతో (ii) లో తెలిపిన కారణం, ప్రధాన కారణాంగా ఉండడానికి గల ఏవైనా రెండు ప్రధాన కారణాలను కనుగొనడానికి ప్రయత్నించండి.

2. భారతీయ సమాజంలో వివిధ శాఖలలో ఉన్న ప్రతి 1000 మంది బాలురకు గల బాలికల సంఖ్యను (దగ్గరి పదికి) సమాచారం పట్టిక రూపంలో ఇవ్వబడింది.

శాఖ	ప్రతి వేయి మంది అబ్బాయిలకు గల అమ్మాయిల సంఖ్య
షెడ్యూల్డు కులం (SC)	940
షెడ్యూల్డు తెగ (ST)	970
SC/ST కానివారు	920
వెనుక బడిన జిల్లాలు	950
వెనుక బడని జిల్లాలు	920
గ్రామీణ ప్రాంతాలు	930
పట్టణ ప్రాంతాలు	910

(i) Represent the information above by a bar graph.

(ii) In the classroom discuss what conclusions can be arrived at from the graph.

3. Given below are the seats won by different political parties in the polling outcome of a state assembly elections:

Political Party	A	B	C	D	E	F
Seats Won	75	55	37	29	10	37

(i) Draw a bar graph to represent the polling results.

(ii) Which political party won the maximum number of seats?

4. The length of 40 leaves of a plant are measured correct to one millimetre, and the obtained data is represented in the following table:

Length (in mm)	**Number of leaves**
118 - 126	3
127 - 135	5
136 - 144	9
145 - 153	12
154 - 162	5
163 - 171	4
172 - 180	2

(i) Draw a histogram to represent the given data. [Hint: First make the class intervals continuous]

(ii) Is there any other suitable graphical representation for the same data?

(iii) Is it correct to conclude that the maximum number of leaves are 153 mm long? Why?

5. The following table gives the life times of 400 neon lamps:

Life time (in hours)	**Number of lamps**
300 - 400	14
400 - 500	56
500 - 600	60
600 - 700	86
700 - 800	74
800 - 900	62
900 - 1000	48

(i) పైన తెలిపిన దత్తాంశాన్ని కమ్మీ రేఖా చిత్రంలో చూపండి?

(ii) కమ్మీ రేఖా చిత్రం ద్వారా వచ్చిన ఫలితాలను తరగతిగదిలో చర్చించండి?

3. రాష్ట్ర శాసనసభకు నిర్వహించిన ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు గెలుపొందిన స్థానాల సంఖ్య ఈ క్రింది పట్టికలో ఇవ్వబడింది:

రాజకీయ పార్టీ	A	B	C	D	E	F
గెలుపొందిన స్థానాలు	75	55	37	29	10	37

(i) పై దత్తాంశానికి కమ్మీ రేఖా చిత్రాన్ని గీయండి.

(ii) ఏ రాజకీయపార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంది?

4. 40 ఆకుల పొడవులను కొలిచి 1 మి.మీ. కు సవరించారు మరియు వచ్చిన దత్తాంశం క్రింది పట్టికలో ఇవ్వబడింది

పొడవు (మి.మీ.లలో)	**ఆకుల సంఖ్య**
118 - 126	3
127 - 135	5
136 - 144	9
145 - 153	12
154 - 162	5
163 - 171	4
172 - 180	2

(i) పై దత్తాంశమునకు సోపాన చిత్రం గీయుము. [సూచన: మొదటి తరగతి అంతరాలు మినహాయింపు తరగతి అంతరాలుగా మార్చండి.]

(ii) ఈ దత్తాంశాన్ని ప్రాతినిధ్యపరిచే మరొక సరైన రేఖాచిత్రం ఉందా?

(iii) పై దత్తాంశంలో ఆకుల గరిష్ట పొడవు 153 మి.మీ. అనడం సబబేనా? ఎందుకు?

5. ఈ కింది పట్టికలో 400 నియాన్ దీపాలు యొక్క జీవితకాలాలు ఇవ్వబడ్డాయి:

జీవిత కాలం (గంటలలో)	**దీపాల సంఖ్య**
300 - 400	14
400 - 500	56
500 - 600	60
600 - 700	86
700 - 800	74
800 - 900	62
900 - 1000	48

(i) Represent the given information with the help of a histogram.

(ii) How many lamps have a life time of more than 700 hours?

6. The following table gives the distribution of students of two sections according to the marks obtained by them:

Section A		Section B	
Marks	**Frequency**	**Marks**	**Frequency**
0 - 10	3	0 - 10	5
10 - 20	9	10 - 20	19
20 - 30	17	20 - 30	15
30 - 40	12	30 - 40	10
40 - 50	9	40 - 50	1

Represent the marks of the students of both the sections on the same graph by two frequency polygons. From the two polygons compare the performance of the two sections.

7. The runs scored by two teams A and B on the first 60 balls in a cricket match are given below:

Number of balls	Team A	Team B
1 - 6	2	5
7 - 12	1	6
13 - 18	8	2
19 - 24	9	10
25 - 30	4	5
31 - 36	5	6
37 - 42	6	3
43 - 48	10	4
49 - 54	6	8
55 - 60	2	10

Represent the data of both the teams on the same graph by frequency polygons.

[**Hint :** First make the class intervals continuous.]

(i) ఇచ్చిన దత్తాంశాన్ని సోపాన చిత్రరూపంలో చూపించండి?

(ii) 700 గంటల కన్నా ఎక్కువ జీవితకాలం ఉన్న దీపాల సంఖ్య ఎంత?

6. క్రింది పట్టిక మార్కుల ఆధారంగా విద్యార్థులను రెండు సెక్షన్‌లుగా విభజించిన దత్తాంశాన్ని తెలియచేయును.

తరగతి A		తరగతి B	
మార్కులు	పౌనఃపున్యం	మార్కులు	పౌనఃపున్యం
0 - 10	3	0 - 10	5
10 - 20	9	10 - 20	19
20 - 30	17	20 - 30	15
30 - 40	12	30 - 40	10
40 - 50	9	40 - 50	1

మార్కుల ఆధారంగా విభజించిన రెండు తరగతుల దత్తాంశాలతో ఏర్పడు రెండు పౌనఃపున్య బహుభుజిలను ఒకే గ్రాఫ్‌పై చూపించండి. ఈ రెండు పౌనఃపున్య బహుభుజిల ద్వారా రెండు సెక్షన్‌ల విద్యార్థుల ప్రగతిని పోల్చండి?

7. క్రికెట్ మ్యాచ్ నందు A మరియు B టీమ్‌లు మొదటి 60 బంతులలో సాధించిన పరుగులు ఈ క్రింది పట్టికలో ఇవ్వబడింది:

బంతుల సంఖ్య	జట్టు A	జట్టు B
1 - 6	2	5
7 - 12	1	6
13 - 18	8	2
19 - 24	9	10
25 - 30	4	5
31 - 36	5	6
37 - 42	6	3
43 - 48	10	4
49 - 54	6	8
55 - 60	2	10

ఒకే గ్రాఫ్ పై రెండు జట్ల దత్తాంశాన్ని పౌనఃపున్యాలు బహుభుజులతో చూపించండి.

[**సూచన :** మొదటి తరగతి అంతరాలను మినహాయింపు తరగతులుగా మార్చండి.]

8. A random survey of the number of children of various age groups playing in a park was found as follows:

Age (in years)	Number of children
1 - 2	5
2 - 3	3
3 - 5	6
5 - 7	12
7 - 10	9
10 - 15	10
15 - 17	4

Draw a histogram to represent the data above.

9. 100 surnames were randomly picked up from a local telephone directory and a frequency distribution of the number of letters in the English alphabet in the surnames was found as follows:

Number of letters	Number of surnames
1 - 4	6
4 - 6	30
6 - 8	44
8 -12	16
12 -20	4

(i) Draw a histogram to depict the given information.

(ii) Write the class interval in which the maximum number of surnames lie.

12.2 Summary

In this chapter, you have studied the following points:

1. How data can be presented graphically in the form of bar graphs, histograms and frequency polygons.

8. ఒక యాదృచ్ఛిక సర్వేలో పార్కునందు ఆడుకుంటున్న వివిధ వయస్సు గల పిల్లల సంఖ్యను వారి వివరాలు ఈ కింది పట్టికలో ఇవ్వబడ్డాయి.

వయస్సు (సం॥లలో)	పిల్లల సంఖ్య
1 - 2	5
2 - 3	3
3 - 5	6
5 - 7	12
7 - 10	9
10 - 15	10
15 - 17	4

పై దత్తాంశానికి సోపాన చిత్రాన్ని గీయండి.

9. స్థానిక టెలిఫోన్ డైరెక్టరీ నుండి యాదృచ్ఛికంగా సేకరించిన 100 ఇంటి పేర్లలో గల ఆంగ్ల అక్షరాల సంఖ్య ఆధారంగా పౌనఃపున్య విభాజన పట్టిక ఇవ్వబడింది:

అక్షరాల సంఖ్య	ఇంటిపేర్ల సంఖ్య
1 - 4	6
4 - 6	30
6 - 8	44
8 -12	16
12 -20	4

(i) దత్తాంశంలో ఇవ్వబడిన సమాచారానికి సోపాన పట్టికను గీయండి?

(ii) ఎక్కువ ఇంటి పేర్లు గల తరగతి అంతరంను రాయండి.

12.2 సారాంశం

ఈ అధ్యాయంలో, మీరు ఈ క్రింది అంశాలను అధ్యయనం చేసారు:

1. కమ్మీరేఖా చిత్రాలు, సోపాన చిత్రాలు మరియు పౌనఃపున్య బహుభుజిలలో ఇచ్చిన దత్తాంశమును రేఖాచిత్రంలో ఏ విధంగా సూచిస్తామో నేర్చుకున్నాం.

APPENDIX 2

INTRODUCTION TO MATHEMATICAL MODELLING

A2.1 Introduction

Right from your earlier classes, you have been solving problems related to the real-world around you. For example, you have solved problems in simple interest using the formula for finding it. The formula (or equation) is a relation between the interest and the other three quantities that are related to it, the principal, the rate of interest and the period. This formula is an example of a **mathematical model**. A **mathematical model** is a mathematical relation that describes some real-life situation.

Mathematical models are used to solve many real-life situations like:

- launching a satellite.
- predicting the arrival of the monsoon.
- controlling pollution due to vehicles.
- reducing traffic jams in big cities.

In this chapter, we will introduce you to the process of constructing mathematical models, which is called **mathematical modelling**. In mathematical modelling, we take a real-world problem and write it as an equivalent mathematical problem. We then solve the mathematical problem, and interpret its solution in terms of the real-world problem. After this we see to what extent the solution is valid in the context of the real-world problem. So, the *stages* involved in mathematical modelling are formulation, solution, interpretation and validation.

